నమస్తే తెలంగాణ

మహబూబ్‌నగర్

వాతావరణం
గరిష్ఠం 31.2°
కనిష్ఠం 15.6°

శనివారం 6, జనవరి 2018 ntnews.com ntmbnr.com పేజీలు : 20

పునరావాస సమస్యలు పరిష్కరిస్తాం

- ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటాం
- సంగంబండ పనులకు సహకరించాలి
- పునరావాస కమిటీ సభ్యులతో కలెక్టర్ రొనాల్డ్ రోస్
- ప్రతి ఒక్కరికీ పరిహారం అందేలా చూస్తాం..
- మక్తల్ ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి



20

పునరావాస కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్ రోస్, చిత్రంలో ఎమ్మెల్యే చిట్టెం

ఎగతాళి

"కార్యేషు దాసీ.. కరణేషు మంత్రి.. భోజ్యేషు మాత.. శయనేషు రంభ.. అపురూప మైనదమ్మ ఆడ జన్మ.. ఆ జన్మకు ప్రతిరూపం ఇల్లాలమ్మా.. మగవాడి బతుకులో.. సగపాలు తనదిగా.. జీవితం అంకితం చేయగా..." ఆడతనం.. అమ్మతనం.. జీవితాంతం తోడుంటే భార్య గురించి అద్భుతంగా కీర్తించాడో కవి. కానీ.. కొందరు మహిళల తీరు మహిళా లోకానికే మచ్చ తెస్తున్నది. పవిత్రమైన తాళి బంధం ఎగతాళి చేస్తోంది. పండంటి కాపురాన్ని అక్రమ సంబంధం అనే కారణంతో కూల్చి వేసుకుంటున్నారు. కట్టుకున్న భర్తను నిర్ధాక్షిణ్యంగా కడతేరుస్తున్నారు. రక్తం పంచుకుని పుట్టిన పిల్లలను అనాథలుగా మారుస్తున్నారు. తెలిసీ.. తెలియని వయస్సులో అమ్మానాన్నకు దూరమై చిన్నారులు ఏం తెలియని పసితనంలో ఆగమాగం అవుతున్నారు. మాయమైపోతున్నడమ్మా.. మనిషన్న వాడు.. అన్నట్లు క్రూరంగా మారుతున్నాడు.

- మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి

- తాళి బంధం తెంపుకుంటున్నారు
- కుటుంబాల్లో చిచ్చు పెడుతున్న అక్రమ సంబంధాలు
- కట్టుకున్నోన్ని.. కన్నోళ్లను వదిలి అఘాయిత్యాలు..
- చిరు ప్రాయంలోనే చిన్నారులపై ప్రభావం
- మొన్న స్వాతి.. నిన్న జ్యోతి..
- హత్యల్లో సినిమాల ప్రభావం



వివరాలు 11లో..



18

అభివృద్ధి నిరోధకులు కాంగ్రెసోళ్లు

- బంగారు తెలంగాణ సాధనకు పార్టీలకతీతంగా కలిసి రావాలి..
- రాష్ట్రానికి పట్టిన శని కాంగ్రెస్
- సంఘటితమై తుద ముట్టించాలి
- వచ్చే పదేళ్లు రాష్ట్రానికి సీఎం కేసీఆరే..
- బంగారు తెలంగాణకు బాటలు..
- పల్లెల అభివృద్ధికి సమష్టి కృషి చేద్దాం
- సాగు, తాగునీటి కోసం కార్యాచరణ..
- త్వరలో ఇంటింటికీ ప్రత్యేక ఫలాలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి
- భారీగా మోటర్ సైకిళ్ల ర్యాలీ..
- మంత్రి సమక్షంలో గులాబీ గూటికి 1000 మంది టీడీపీ, కాంగ్రెస్ నేతలు



జిల్లా కేంద్రంలోని మార్కెట్‌కు వచ్చిన కందులు

భారీగా కంది కొనుగోలు

- జిల్లా కేంద్రంలోని యార్డులో కందుల కళకళ
- గరిష్ఠంగా క్వింటాలు ధర రూ.5420
- ఉమ్మడి జిల్లాలోని మార్కెట్‌లో ఒక్కరోజే 41 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు
- ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర భేష్
- ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం
- మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్

10

- సమాజ స్థితిగతులపై కేజీబీవీ విద్యార్థినులకు శిక్షణ
- దాడుల నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన
- బాల్యవివాహాల నిర్మూలనలో విద్యార్థినుల భాగస్వామ్యం

బాలికలకు.. బంగారు భవిత!

బాలికల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. విద్యార్థి దశలోనే బాలికలకు సమాజ స్థితిగతులపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణా తరగతులకు శ్రీకారం చుట్టింది. పోటీ ప్రపంచంలో విద్యార్థినులు రాణించేందుకు అవలంభించాల్సిన అంశాలతోపాటు, దాడుల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నారు. కేజీబీవీ విద్యార్థినులకు సమాజ స్థితిగతులపై శిక్షణా తరగతులు నిర్వహించడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

– హన్వాడ



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం (ఫైల్)

ప్రస్తుత పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలల్లో రాణిస్తున్నారు. దీంతోపాటు రోజురోజుకు మహిళలపై లైంగికదాడులు, హత్యలు పెరిగిపోతున్నాయి. మహిళలు స్వయంగా బతకాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేకంగా సఖీ లీడర్‌షిప్ (వార్&గాల్స్) అనే అంశంపై స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నారు. మొదటివిడతగా జిల్లాలోని హన్వాడ, కోయిల్‌కొండ, కోస్గి, గండీడ్ మండలాల్లో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థినులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో మొత్తం 297మంది విద్యార్థినులు, 9మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సమాజంలో మహిళలు, విద్యార్థినులపై జరిగే దాడుల నివారణ, నాయకత్వ లక్షణాలు తదితరవాటిపై అవగాహన కల్పించారు. సమాజంలో ఏ విధంగా రాణించాలనే అంశంపై శిక్షణలో విద్యార్థినులను తీర్చిదిద్దారు. బాల్యవివాహాల నివారణలో విద్యార్థినులు భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థినులు సమాజంలో ఉన్నతంగా రాణించేందుకు ప్రత్యేక శిక్షణ ఎంతో ఉపయోగపడనున్నది. ఈ శిక్షణతో ఎన్నో విషయాలు తెలుసుకున్నామని ఆయా పాఠశాలల విద్యార్థినులు తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడంపై సంతోషం వెలిబుచ్చారు. కాగా, కేజీబీవీ విద్యార్థినులకు లీడర్‌షిప్, దాడుల నివారణపై శిక్షణా తరగతులు నిర్వహించడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మనోధైర్యం పెరిగింది



ప్రత్యేక శిక్షణతో మనోధైర్యం పెరిగింది. శిక్షణాలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. ముందుగా కొంత ఇబ్బందిగా ఉండేది. ప్రభుత్వం బాలికలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉంది.

– స్వాతి, కేజీబీవీ విద్యార్థిని, గండీడ్

శిక్షణతో ఎంతో ఉపయోగం



మహిళలపై జరుగుతున్న దాడుల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సమాజంలో రాణించేందుకు తీసుకోవాల్సిన నిర్ణయాలను తెలుసుకున్నాం. సమాజంలో ఉన్నతంగా రాణిస్తాం.

– శిరీష, కేజీబీవీ విద్యార్థిని, హన్వాడ

10 రోజులపాటు శిక్షణ



కేజీబీవీ పాఠశాలల్లో చదువుకుంటున్న 9,10వ తరగతుల విద్యార్థినులకు 10 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇక్కడ నేర్చుకున్న వాటిని ఆయా గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాలని విద్యార్థినులకు సూచించాం. జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోవడం, మనస్కు మాట వినేలా లేదా సమాజం మాట వినేలా తదితర విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.

– నందకుమారి, ఫీల్డ్ కోఆర్డినేటర్

10న మండల సమావేశం

హన్వాడ : ఈనెల 10న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నటరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన మధ్యాహ్నం సమావేశం ప్రారంభమవుతుందని, మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సహలంలో హాజరు కావాలని కోరారు. మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారంపై సమావేశంలో చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు అండగా ఉండాలి

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : ఆర్టీసీ ప్రయాణికుల ప్రయాణాన్ని తమ ప్రయాణంగా భావిస్తూ పని చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంస్థ అండగా ఉండాల్సిన అవసరం ఉందని టీఎంయూ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జీఎల్.గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ డీపో ఎదుట టీఎంయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గేటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంవీ యాక్టును పూర్తిగా వ్యతిరేకించడంతోపాటు కార్మికులకు అందజేయాల్సిన పేస్కేల్ త్వరితగతిన అమలు చేయాలని కోరారు. 2017 ఏప్రిల్ ఒకటి నుంచి అందజేయాల్సిన పే స్కేల్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. పే స్కేల్ ఇవ్వకపోతే ఆందోళన కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టేందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బస్సప్ప, భాస్కరాచారి, శ్రీనివాసులు, వెంకటయ్యయాదవ్, అరవింద్, భానుప్రకాష్‌రెడ్డి, రవిబాబు తదితరులు ఉన్నారు.



గేటు ధర్నాలో మాట్లాడుతున్న జీఎల్. గౌడ్

బాధ్యతాయుతంగా పని చేయాలి

- పురపాలిక సిబ్బంది సమావేశంలో కమిషనర్ రాంచందర్ నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ : పురపాలికలో పని చేస్తున్న సిబ్బంది ప్రతి ఒక్కరూ ప్రజలకు జవాబుదారీగా ఉండడంతోపాటు, బాధ్యతాయుతంగా పని చేయాలని ఇన్‌చార్జి కమిషనర్ రాంచందర్ నాయక్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. కొన్ని రికార్డుల నిర్వహణపై ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్ని రికార్డులను డీఆర్ చేయాలన్నారు. దీనివల్ల అధికారులు బదిలీ అయినా సంబంధిత రికార్డులు పురపాలికలో భద్రంగా ఉంటాయన్నారు. ప్రజలు సమాచార హక్కుచట్టం ద్వారా అడిగిన అన్ని రకాల సమాచారం ఇవ్వాల్సిందేనని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపాల్సిందేనని తెలిపారు. గతం గురించి మరిచి ఇప్పుడు చేయాల్సిన అభివృద్ధి పనులపై దృష్టి సారించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠినంగా వ్యవహరిస్తానని తెలిపారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

హన్వాడ : గ్రామంలోని ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని హన్వాడ సర్పంచ్ వెంకటమ్మ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వార్డు సభ్యులు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను గ్రామసభలో వివరించారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇంటి యజమానులు సకాలంలో ఇంటి ట్యాక్స్ చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి, ఇంకుడుగుంతను ఏర్పాటు చేసుకోవాలని, దీనిపై గ్రామంలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో చేపట్టే పలు అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఆంజనేయులు, రాధమ్మ, ఉపసర్పంచ్ అంజద్, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

మహబూబ్‌నగర్ రూరల్ : వివిధ రంగాలలో పని చేస్తున్న కార్మికుల పిల్లలు ఉపకార వేతనాలు పొందడానికి ఫిబ్రవరి 15వ తేదీ లో గా దరఖాస్తు చేసుకోవాలని కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎస్.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఐటీఐ చదివే విద్యార్థులకు రూ.వెయ్యి, పాల్‌టెక్నిక్ చదివే విద్యార్థులకు రూ.1500, బీఎస్సీ, ఫార్మసీ, బీఏ, ఎంబీఏ, ఇంజినీరింగ్, మెడిసిన్ విద్యార్థులకు రూ.2వేలు అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు ఫారాలు జిల్లా కేంద్రంలోని కార్మిక శాఖ కార్యాలయంలో పొందవచ్చని పేర్కొన్నారు.

రేపు విశ్వ బ్రాహ్మణుల జిల్లాస్థాయి సమావేశం

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ : ఈనెల 7న జిల్లాకేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలోగల వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వ బ్రాహ్మణుల జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కన్వీనర్ వడ్ల శేఖర్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమావేశానికి ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ హాజరవుతున్నారని, ఈ సమావేశంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం విశ్వ బ్రాహ్మణులకు రూ.250 కోట్లు కేటాయించడంపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని కులాలు అభివృద్ధి చెందడానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అయితే, విశ్వ బ్రాహ్మణులకు జోవనోపాధి కోల్పోవడానికి కారణమవుతున్న జీవో 31ను ఉపసంహరించుకోవాలని కోరారు. దీనిపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. 7న జరిగే సమావేశంలో విశ్వ బ్రాహ్మణులు అధిక సం ఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో భాస్కరాచారి, మోహనాచారి, భిక్షపతి, రామాంజనేయులు, రాఘవులు, వర్నె యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బ్రహ్మ య్య, మాజీ సర్పంచ్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలి

స్టేషన్ మహబూబ్‌నగర్ : ముస్లింల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని ఆల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లోగల ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లిం పర్సనల్ లాపై కేంద్ర వైఖరి సరికాదన్నారు. ఎవరి అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దేశ అభివృద్ధి కోసం ముస్లింలు ఎంతోమంది త్యాగాలు చేశారని గుర్తుచేశారు. ట్రిపుల్ తలాక్‌పై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఒక్కరే మాట్లాడుతున్నారని, ఇతర ముస్లిం ఎంపీలు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ముస్లిం మహిళల ఉద్ధరణ కోసం ట్రిపుల్ తలాక్ బిల్లును ప్రవేశపెడుతున్నామని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఇస్లాం షరియత్ చట్టాల ప్రకారం ట్రిపుల్ తలాక్ చెల్లదని తెలిపారు. ఒకవేళ భర్త ట్రిపుల్ తలాక్ ఇచ్చినప్పటికీ దంపతుల వివాహం రద్దు కాదని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. చెల్లని బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం సమంజసం కాదని అన్నారు. పార్టీలకు అతీతంగా ముస్లింలు కలిసి ప్రధానితో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ముస్లిం పర్సనల్ లా బోర్డు ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ముస్లింల సంక్షేమానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా విద్యాభివృద్ధికి తగిన కృషి చేయాలని కోరారు. సమావేశంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ యాకూబ్, సభ్యులు మథీన్, మోసీన్‌ఖాన్, బషీర్, అస్మ, షహెనాజ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జహంగీర్‌బాబా

రైతులు పండించిన..

ప్రతి గింజనూ కొంటాం

- కంది కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు రానివ్వం
- శుభ్రపర్చిన ధాన్యాన్ని తేస్తేనే.. త్వరితగతిన కొనుగోలు
- కలెక్టర్ రొనాల్డ్‌రోస్



కందుల నాణ్యతను పరిశీలిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మక్తల్, నమస్తే తెలంగాణ : రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్ అన్నారు. మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన కందుల తేమ శాతాన్ని చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు పూర్తి స్థాయిలో శుభ్రపర్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే త్వరితగతిన తుకాలు అవుతాయని సూచించారు. కొనుగోలు కేంద్రంలో విధులు నిర్వహించే హమాలీలు క్వింటాల్ చొప్పున ఇచ్చే హమాలీ కూలి గిట్టుబాటు కావడంలేదని, ప్రతి బస్తాకు రూ.14 చెల్లించాలని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రైతుల వద్ద ఎలాంటి హమాలీ తీసుకోకుండా హమాలీలు ఖాతా బుక్కులను హాకా సభ్యులకు అందించాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో గన్నీ బ్యాగుల కొరత రానివ్వకుండా అందుబాటులో ఉంచాలని హాకా సభ్యులకు సూచించారు. రోజూవారిగా కొనుగోలు చేసిన రైతుల వివరాలను వెంటనే అప్‌లోడ్ చేయాలన్నారు. దీనివల్ల ప్రభుత్వం నుంచి డబ్బులు సకాలంలో రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్య, మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ రవిశంకర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు గవినోళ్ల గోపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.



పనుల వివరాలను తెలుసుకుంటున్న అధికారులు

మిషన్ భగీరథ పనులను.. వేగవంతంగా పూర్తి చేయాలి

నారాయణపేట రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా మండలంలోని శాసన్‌పల్లి, పేరపళ్ళమీది తండాలలో చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సీఈ కృపాకర్‌రెడ్డి, ఎస్ఈ చెన్నారెడ్డిలు తెలిపారు. 19లక్షల లీటర్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న సంపు నిర్మాణాన్ని శుక్రవారం వారు పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల వివరాలను ఏజీఎం వెంకటేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఈఈలు వెంకట్‌రెడ్డి, డీఈ రాఘవేంద్ర ప్రసాద్, ఏఈలు రాము, అభిలాష్, ప్రాజెక్టు మేనేజర్‌లు భాష, నాగార్జున రెడ్డి , సంపత్, నవీన్‌లు ఉన్నారు.

- పీఆర్ మినిస్టీరియల్ క్యాలెండర్ ఆవిష్కరణలో జడ్పీ చైర్మన్

నూతనోత్తేజంతో పని చేయాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్

మహబూబ్‌నగర్ రూరల్ : నూతన సంవత్సరంలో పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగులు నూతనోత్తేజంతో పని చేయాలని జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు అధ్యక్షతన జడ్పీ చైర్మన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఉద్యోగులు తమ హక్కుల కోసం సంఘాలు ఏర్పాటు చేసుకున్నట్లే ప్రజా సమస్యల పరిష్కారానికి కూడ అదేవిధంగా పని చేయాలన్నారు. సంఘాల పేరుతో ఉద్యోగులు విధులకు హాజరు కాకుండా ఉండవద్దని తెలిపారు. సీఈవో కొమురయ్య మాట్లాడుతూ ఉద్యోగులకు క్యాలెండర్ ఎంతో ముఖ్యమన్నారు. క్యాలెండర్‌లో సంఘం విషయాలతోపాటు ప్రభుత్వ జీవోలు, పని దినాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో అడ్డాకుల జడ్పీటీసీ రామన్‌గౌడ్, నాయకులు రామకృష్ణారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, మహ్మద్ షబ్బీర్, శ్రీహరి, దస్తగిరి, జిలానీ, సూపరింటెండెట్లు కరుణశ్రీ, కె. కరుణశ్రీ, వేదవతి, విజయ్ కుమార్, అనిల్‌కుమార్‌రెడ్డి, ఉద్యోగులు ఎం.యాదయ్య గౌడ్, సత్తయ్య, సతీష్, నాల్గవ తరగతి ఉద్యోగులు శేఖర్, రాములు, గోపాల్, భూపాలా చారి, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే పీయూను ఆదర్శంగా నిలుపుతాం

- 2018 సంవత్సరానికి రూ.150 కోట్ల బడ్జెట్ అవసరం
- పాలమూరు యూనివర్సిటీని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నాం : వీసీ డాక్టర్ రాజారత్నం



సమావేశంలో మాట్లాడుతున్న పీయూ వీసీ రాజారత్నం

పాలమూరు యూనివర్సిటీ : రాష్ట్రంలోనే అన్ని యూనివర్సిటీలకు ఆదర్శంగా నిలిచేలా పాలమూరు విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని పీయూ వీసి డాక్టర్ బీ.రాజారత్నం అన్నారు. శుక్రవారం పీయూలోని పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. 2018 సంవత్సరానికిగాను రూ.150 కోట్లు అవసరమవుతాయని ప్రభుత్వానికి నివేదికలు పంపుతామన్నారు. ఇప్పటికే కేటాయించిన రూ.40 కోట్లు, ఇంటర్నల్ బడ్జెట్ నుంచి కేటాయించిన రూ.10 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఒక బాలికల హాస్టల్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామని, రిజిస్ట్రార్ విశ్రాంతి భవనం, స్టాఫ్ విశ్రాంతి భవనాలను కూడా నిర్మిస్తామన్నారు. యూనివర్సిటీలో ఓ మినీ స్టేడియాన్ని రూ.5.6 కోట్లతో నిర్మించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసి కాంపిటేటీవ్ ఎగ్జామ్స్‌కు విద్యార్థులు శిక్షణ పొందేలా ఏర్పాటు చేస్తామన్నారు. యూనివర్సిటీలో తాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు రూ.2కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు ఖర్చుచేసి ట్యాంకును ఏర్పాటు చేయడంతోపాటు ఇంటర్నల్ వాటర్ సప్లయ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. విశ్వ విద్యాలయంలో అన్ని భవనాలను అనుసంధానం చేస్తూ ఇంటర్నల్ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని, ప్రస్తుతం ఫార్మసీ కళాశాల నుంచి ఫార్మసీ హాస్టల్, స్పోర్ట్స్ బిల్డింగ్ వరకు బీటీ రోడ్లను నిర్మించడం జరిగిందన్నారు. వనపర్తి, కొల్లాపూర్‌లలో నూతన భవనాలను నిర్మిస్తున్నామని వివరించారు. వనపర్తిలో మరో బాలికల, బాలుర హాస్టల్‌ను త్వరలోనే నిర్మిస్తామని తెలిపారు. యూనివర్సిటీలో అధ్యాపకుల నియామకాన్ని కూడా త్వరలోనే చేపడుతామన్నారు. యూనివర్సిటీ స్థలం 156.38 ఎకరాలతో కలుపుకొని మొత్తం 171 ఎకరాల స్థలం ప్రభుత్వం యూనివర్సిటీకి కేటాయించిందని, దీనికి జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ చొరవ తీసుకొని స్థలం మొత్తాన్ని యూనివర్సిటీకి కేటాయించారని గుర్తు చేశారు. యూనివర్సిటీలో అన్నిరకాల సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని, రాబోయే సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి భవనాలను ఏర్పాటుచేసి కొత్త కోర్సులను కూడా ప్రవేశపెట్టే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పాలమూరు యూనివర్సిటీ అంటే మంచి గుర్తింపు పొందేలా అధ్యాపకుల సహకారంతో మెరుగైన విద్యను అందిస్తున్నామని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగంతోనే బయటికి వెళ్లేలా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. అనంతరం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పాండురంగారెడ్డి, ఓఎస్‌డీ మధుసూధన్‌రెడ్డి, పిండి పవన్‌కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, అధ్యాపకులు వనజ, గిరిజ పాల్గొన్నారు.

మక్తల్
ntnews.com ntmbnr.com


ఊపందుకున్న కొనుగోళ్లు



- భారీగా మార్కెట్‌కు ధాన్యం తెస్తున్న రైతులు..
- మద్దతు ధరపై హర్షం
- ఇబ్బందులు రాకుండా రైతులకు ముందస్తు టోకెన్ల పంపిణీ

ఊట్కూర్ : రైతులు పండించిన కంది ధాన్యానికి మద్దతు ధరను చెల్లించి కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పెద్ద ఎత్తున కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పది రోజుల క్రితం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు మధ్య దళారులను ఆశ్రయించి మోస పోవద్దని ఎమ్మెల్యే చిట్టెం రైతాంగానికి భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో దూర గ్రామాల నుండి అమ్మకానికి వచ్చే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తేదీల వారీగా అధికారులు ముందస్తుగా టోకెన్లను పంపిణీ చేస్తున్నారు. దీంతో ధాన్యం అమ్మేందుకు వచ్చే రైతులు కొనుగోలు కేంద్రాల దగ్గర వేచి చూడాల్సిన పని లేకుండా పోయింది. వారం రోజుల నుంచి శుక్రవారం సాయంత్రం వరకు 1500 క్వింటాళ్ల కందిని కొనుగోలు చేశారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు 10 వేల గోనె సంచులను అధికారులు అందుబాటులో ఉంచారు. ఈ క్రమంలో అవసరాన్ని బట్టి తగినన్ని బస్తాలను తెప్పిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. కందికి మద్దతు ధర రూ. 5450 చెల్లించి హాకా ఆధ్వర్యంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. రైతులకు చెల్లించాల్సిన డబ్బులను వారం, పది రోజుల్లో నేరుగా రైతుల ఖాతాలలో జమచేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





చాలా ఆనందంగా ఉంది

రెండెకరాల్లో కంది పంటను సాగు చేశా. అకాల వర్షాలతో దిగుబడి తగ్గినప్పటికీ ప్రభుత్వం మద్దతు ధర రూ. 5450 చెల్లించి కొనుగోలు చేయడం ఆనందంగా ఉంది. టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సహకార సంఘాల వద్ద కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో రవాణా ఖర్చు భారం తగ్గింది. ప్రభుత్వ మేలును మరిచి పోలేను.

-సుతారి శ్రీనివాస్‌రెడ్డి రైతు, ఊట్కూర్



ఆందోళన చెందాల్సిన పని లేదు

రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుంది. దూర గ్రామాల నుంచి అమ్మేందుకు వచ్చే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు తేదీని ప్రకటిస్తూ టోకెన్లు ఇస్తున్నాం. రైతులకు వారం రోజుల్లో డబ్బులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

-ఎల్కోటి నారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్

ఆర్.ఆర్ సెంటర్‌కు అనుమతి ఇవ్వండి

మక్తల్, నమస్తే తెలంగాణ : మక్తల్ మండలంలోని అనుగొండ నూతన ఆర్.ఆర్ సెంటర్ కోసం అనుమతి ఇవ్వాలని శుక్రవారం ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డితో కలిసి కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు వినతిని అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెలే చిట్టెం రాంమోహన్‌రెడ్డి, సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ నర్సింహ గౌడ్, ఎంపీటీసీ రవిశంకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

రాయితీపై టార్పాలిన్‌లు పంపిణీ

నర్వ: మండలంలోని అన్ని గ్రామాల రైతులకు రాయితీపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో టార్పాలిన్‌లను పంపిణీ చేస్తున్నట్లు ఏఈవోలు వెంకట్ రాములుగౌడ్, మహేష్, రాజేష్, కథలప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం రైతులకు టార్పాలిన్‌లను అందించారు. 300 టార్పాలిన్‌లు మంజూరైనట్లు వారు తెలిపారు. అన్ని గ్రామాలకు సంబంధించి గ్రామానికి 15 చొప్పున రాయితీపై రూ.1250 చొప్పున విక్రయిస్తున్నట్లు వారు తెలిపారు. అన్ని గ్రామాల నుంచి రైతులు ఆయా గ్రామ పంచాయతీలు తీర్మానం చేసిన వారికే వీటిని అందజేయడం జరుగుతుందన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మక్తల్ టౌన్ : పట్టణంలోని 13వ వార్డు సోనూభాయ్ స్ట్రీట్ లో 14వ ఆర్థికసంఘం నిధులతో సీసీరోడ్లు, డ్రైనేజీ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ.3 లక్షల వ్యయంతో వార్డు పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు స్థానిక కౌన్సిలర్ బాల్చేడ్ మల్లికార్జున్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులు ఊపందుకున్నాయని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బి.కొండయ్య, డీసీఎంఎస్ చైర్మన్ నిజాంపాషా, చంద్రకాంత్ గౌడ్, కావలి తాయప్ప పాల్గొన్నారు.

వివేకానంద అవార్డులకు ఎంపిక

మక్తల్ టౌన్ : హైదరాబాద్ కు చెందిన కీర్తి అకాడమీ వారు అందించే వివేకానంద ఎక్సలెన్సీ అవార్డుకు మక్తల్ పట్టణం నుంచి ఇద్దరు ఎంపికైనట్లు నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో మక్తల్ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన రవి కుమార్ కు సామాజిక సేవ విభాగంలో, సామన్ పల్లి గ్రామానికి చెందిన రాధిక మెట్లకు అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయి అవార్డుకు మక్తల్ వాసులు ఎంపిక కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలు సంతోషం వ్యక్తం చేశారు.

జడ్పీహెచ్ఎస్ విద్యార్థికి ప్రతిభా పురస్కారం



ప్రతిభా పురస్కారం అందుకుంటున్న పి. శివకుమార్

ఊట్కూర్ : జిల్లా స్థాయి గణిత శాస్త్ర పోటీల్లో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి పి. శివకుమార్ ప్రథమ బహుమతిని సాధించాడు. శుక్రవారం జిల్లా కేంద్రంలో గణిత ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మానోత్సవ సభకు డీఈవో సోమిరెడ్డి, డీఆర్వో భాస్కర్, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ హాజరై విద్యార్థికి ప్రతిభా పురస్కారం అందజేసి సత్కరించారు. గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించిన గణిత పోటీలో తమ పాఠశాల విద్యార్థికి ప్రథమ బహుమతి లభించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్నాథ్‌రావు, గణిత బోధకుడు సురేష్‌రావు, విశ్వనాథ్ తెలిపారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఊట్కూర్ : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని తాలుకా లీగల్ హెడ్ కౌన్సిల్ రఘువీర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు తాలుకా న్యాయ సేవాసమితి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి చట్టాల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ చట్టాన్ని తెలుసుకుని దాన్ని నివారించేందుకు కృషిచేయాలని రఘువీర్‌యాదవ్ సూచించారు. ప్రధానంగా పాఠశాల, కళాశాల విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏజీపీ సతీష్‌కుమార్‌గౌడ్, కాళేశ్వర్‌లు మానవ అక్రమ రవాణా, వినియోగదారుల హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం అమలు గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో అడ్వకేట్లు ప్రేమ్‌రెడ్డి, సోహైల్ అహ్మద్, జేవీవీపీఎస్ జిల్లా కన్వీనర్ హాజమ్మ ప్రిన్స్‌పాల్ కృష్ణయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లీగల్ హెడ్ కౌన్సిల్ రఘువీర్‌యాదవ్

గాలికుంటు వ్యాధి టీకాలు పంపిణీ

నర్వ: పశుపోషకులు, రైతులు తమ పశువులకు విధిగా గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలని పశువైద్యాధికారి అశోక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని జక్కన్నపల్లి, పెద్దకడ్మూర్ గ్రామాల్లో పశువులకు నర్వ పశువైద్యా శాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచులు శ్యామల నాగిరెడ్డి, లక్ష్మణ్‌ల సహకారంతో పశువులకు గాలికుంటు వ్యాధి నిర్మూలనకు టీకాలు వేశారు. రైతులు తమ పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యా సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి వీఆర్‌ఏల నిరసన

ఊట్కూర్ : కామారెడ్డి జిల్లాలో ఇసుక రవాణాను అడ్డుకున్న వీఆర్ఏను ఇసుక మాఫియా ట్రాక్టర్‌తో తొక్కించి దారుణ హత్యకు పాల్పడిన సంఘటనకు నిరసనగా శుక్రవారం వీఆర్‌ఏలు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం మెట్లపై కూర్చుని నిరసన చేపట్టారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజప్ప, భీంరావు మాట్లాడుతూ రేయింబవళ్లు నిద్రాహారాలు మాని పనిచేస్తున్న వీఆర్‌ఏలపై సంఘ విద్రోహక శక్తులు తరచూ దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం రూ. 25 లక్షలు ఎక్స్ గ్రేషియా అందజేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తిరుపతయ్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు సురేష్, వెంకటప్ప, అరుంధతి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు దేశ భక్తిని కలిగి ఉండాలి


మాట్లాడుతున్న విద్యార్థిని

ఊట్కూర్ : విద్యార్థులు దేశభక్తి, సేవా స్ఫూర్తిని కలిగి ఉండాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గజలపోళ్ల రమేష్ అన్నారు. స్వామి వివేకానంద జయంతుత్సవాల్లో భాగంగా శుక్రవారం జడ్పీహెచ్ఎస్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు భరత్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సబ్సిడీ ట్రాక్టర్లకు దరఖాస్తు చేసుకోండి

నర్వ: వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 219 ట్రాక్టర్ యూనిట్లు మంజూరయ్యాయని అందులో భాగంగా మక్తల్ నియోజకవర్గం నుంచి రైతుల ద్వారా యాంత్రీకరణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏడీఏ దైవగ్లోరి తెలిపారు. శుక్రవారం తెలిపారు. మండలంలోని వ్యవసాయ శాఖ అధికారి, విస్తరణ అధికారులను సంప్రదించి ఈ నెల 10 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. 2017-18 ఏడాది ఆర్థిక సంవత్సరానికి గాను ఎన్ఎస్‌పీ-149, ఆర్‌కేవీవై-70 యూనిట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. సన్న, చిన్న, మహిళ రైతులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఆవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈమెతో పాటు ఏఈవోలు వెంకట్‌రాములుగౌడ్, రాజేష్, కథలప్ప, మహేష్ ఉన్నారు.

కొనసాగుతున్న ఎంపీటీసీ ఎన్నిక ప్రక్రియ

నర్వ: మండలంలోని కన్మనూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంపీటీసీ స్థానానికి నర్వ మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు, ఎంపీడీవో రాఘవ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కన్మనూర్ గ్రామ పంచాయతీ ఎంపీటీసీ స్థానానికి సంబంధించిన నోటిఫికేషన్‌లో భాగంగా నామినేషన్ల స్వీకరణ పూర్తి చేసి, దాఖలైన నామినేషన్లను కూడా పరిశీలన చేయడం జరిగిందన్నారు. 5 గురు నామినేషన్లు వేశారని, వచ్చిన నామినేషన్లు ఐదు కూడా పరిశీలించామన్నారు. ఇందులో ఎవరివి కూడా తిరస్కరణకు గురి కాలేదని 5 గురి నామినేషన్లు కూడా అర్హత కలిగి ఉన్నట్లు వారు తెలిపారు. వీరిపై ఏలాంటి ఫిర్యాదులు కూడా అందలేదని వారు తెలిపారు. నేడు ఉప సంహరణ, అభ్యర్థుల ప్రకటన ఉంటుందని వారు తెలిపారు. 11న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్, 12న రీపోలింగ్, 13న, ఓట్ల లెక్కింపు ప్రకటన ఉంటుందని వారు తెలిపారు.

మంత్రి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ


పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల రూరల్ : పట్టణ పద్మశాలి సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. శుక్రవారం ఉదయం హైదరబాద్‌లోని ఆయన స్వగృహంలో కలిసిన ఆ సంఘం నాయకులు మంత్రి చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరింప జేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాద్మి శివకుమార్, పద్మశాలి సంఘం నాయకులు శ్రీరాం శ్రీనివాసులు, పులిపాటి శ్రీనివాసులు, యాదగిరి, ఆంజనేయులు, సురేందర్, రఘురాములు, తదితరులు పాల్గొన్నారు.

నవాబ్‌పేట: తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం 2018 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఎంపీడీవో సాయిలక్ష్మీ శుక్రవారం ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీడీవో ముఖ్యఅతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.

మిడ్జిల్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో టీపీయూఎస్ 2018 నూతన క్యాలెండర్‌ను తహసీల్దార్ పాండు నాయక్ ఉపాధ్యాయ సంఘం నాయకులతో కలసి ఆవిష్కరించారు. మండల కేంద్రంలో శుక్రవారం తహసీల్దార్ కార్యలయంలో విద్యార్థుల సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యలను వివరించారు.


నవాబ్‌పేటలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో

ఆలయంలో తహసీల్దార్ ప్రత్యేక పూజలు

జడ్చర్ల రూరల్ : పట్టణంలోని మార్కండేయ ఆలయంలో స్థానిక తహసీల్దార్ లక్ష్మీనారాయణ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దైవభక్తి కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో నడిస్తే అందరూ సంతోషంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో భక్తులు, పద్మశాలి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ ట్రాక్టర్లకు దరఖాస్తు చేసుకోండి

నవాబ్‌పేట: మండలంలోని రైతులు సబ్సిడీ ట్రాక్టర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి గోపీనాథ్ తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రతి ఏడాది ట్రాక్టర్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత ఆసక్తి గల రైతులు పట్టాదారు పాసుపుస్తకాలతో ఈ నెల 9వ తేదీలోపు మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రాజాపూర్: మండల రైతులు 2017–18కు సంబంధించి ట్రాక్టర్లకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నరేందర్ తెలిపారు.

అనిరుధ్‌రెడ్డి యువసేనలో చేరిక

రాజాపూర్: మిడ్జిల్ మండల పరిధిలోని మసిగండ్లపల్లి, బోయిన్‌పల్లికి చెందిన 12 మంది యువకులు శుక్రవారం రంగారెడ్డిగూడలో కలిసి ఆయన సమక్షంలో యువసేనలో చేరారు. ఈ సందర్భంగా అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేసేందుకే అనిరుధ్ యువసేన ఉందని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు ప్రేమ్, రమణ, ప్రశాంత్ పాల్గొన్నారు.


యువసేనలో చేరిన యువకులు

ప్రభుత్వ స్థలాల్లో ..
ప్రైవేటు దందా

- యథేచ్ఛగా అద్దెలకు ప్రభుత్వ బిల్డింగులు
- నోటీసులతో సరి పెడుతున్న అధికారులు
- వత్తాసు పలుకుతున్న నాయకులు


ప్రభుత్వ స్థలంలో అక్రమంగా అద్దెకు నడుస్తున్న వైన్స్ షాప్

జడ్చర్ల రూరల్ : కుల సంఘాలు.. యువజన సంఘాలు.. ప్రజా సంఘాలు.. ఇలా అన్ని సంఘాల ప్రజలు సమావేశాలు నిర్వహించుకునేందుకు, వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వ స్థలాల్లో కమ్యూనిటీ భవనాలను నిర్మిస్తే వాటిని మద్యం దుకాణాలకు వేల రూపాయలకు అద్దెలకిచ్చిన సంఘటనలు జడ్చర్ల పట్టణంలో చోటు చేసుకుంటున్నాయి. వివరాల్లోకి వెళ్తే మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన కావేరమ్మపేట పంచాయతీ పరిధిలోని విలువైన స్థలాన్ని స్థానిక అంబేద్కర్ యువజన, గౌడ సంఘాలకు గతంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థలాలను కేటాయించింది. ఆ స్థలాలు జడ్చర్ల, బాదేపల్లి ప్రధాన రహదారికి కూత వేటు దూరంలో ఉండడంతో సంఘాల అభివృద్ధికి వాడుకోవలసిన వాటిని వారి సొంతాలకు వాడుకునే ఆలోచనతో ఏకంగా ప్రభుత్వ స్థలంతో పాటు సంఘం కోసం ప్రజల ధనంతో కట్టిన బిల్డింగులని వేల రూపాయలకు అద్దెలకు ఇచ్చారు. అందులో ఒకరు కారు మెకానిక్‌కు అద్దెకిస్తే, మరొకరు లక్షల రూపాయల అడ్వాన్సులు తీసుకుని నెలకు ఏకంగా రూ.25వేల అద్దె కింద మద్యం దుకాణానికిచ్చారు. గ్రామంలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరిగిన, అన్యాక్రాంతాలు జరిగిన స్పందించాల్సిన పాలక వర్గం, ఉద్యోగులు మాత్రం చోద్యం చూస్తున్నారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

నోటీసులతో సరి

కావేరమ్మపేటలో పలు అక్రమాలకు సంబంధించి ఇప్పటి వరకు సాక్ష్యాత్తు వార్డు సభ్యులే గ్రామ సర్పంచ్ పై పలు ఆరోపణలు చేస్తూ చెక్‌పవర్ రద్దు చేయాలని జిల్లా అధికారులను కలిసిన సంఘటనలు ఉన్నాయి. కాగా ప్రభుత్వ స్థలాలను, బిల్డింగులను ఇలా అక్రమంగా చట్ట వ్యతిరేకంగా అద్దెలకు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, వార్డు సభ్యులు పలు సందర్భాలలో అధికారులకు పిర్యాదులు చేయగా గత నెలలో అక్రమార్కులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ప్రజల ఆస్తులపై పోరాడాల్సిన నాయకులే తమకేమి పట్టనట్లుగా అక్రమార్కులకు వత్తాసు పలకడాన్ని కొందరు విమర్శిస్తున్నారు.

వారం రోజులు గడువు అడిగారు




ప్రభుత్వ స్థలాలను అక్రమంగా లీజులకు ఇచ్చిన వారికి నోటీసులు ఇచ్చాం. అందులో అంబేద్కర్ సంఘం వారు వచ్చి యువకులకు మెకానిజంలో శిక్షణ ఇస్తున్నామని త్వరలోనే తొలగించడం జరుగుతుందన్నారు. అలాగే గౌడ సంఘం వారిని కూడా పిలిచి వారంలోపు స్థలాన్ని ఖాళీ చేయాలని లేదంటే తిరిగి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపాం. రెండు రోజుల్లో ఖాళీ చేయిస్తాం లేదంటే ప్రభుత్వ స్థలాన్ని తిరిగి తీసుకుంటాం.

-సురేందర్, పంచాయతీ కార్యదర్శి

కాకర్లపహాడ్‌లో వైద్య బృందం పర్యటన

నవాబ్‌పేట: మండలంలోని కాకర్లపహాడ్ గ్రామంలో శుక్రవారం వైద్యసిబ్బంది పర్యటించి పారిశుద్ధ్యంపై ఆరా తీశారు. మూడు రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన ముస్తఫా అనే విద్యార్థి డెంగ్యూ సోకి మృతి చెందడంతో స్పందించిన ఉన్నతాధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే సిబ్బంది గ్రామంలో పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇల్లిల్లు తిరిగి అవసరమైన వారికి రక్తపరీక్షలు చేయించారు. అలాగే గ్రామంలోని వీధుల్లో స్ప్రే, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సుధాకర్, శ్రీనివాస్, రమణ, నిర్మల ఉన్నారు.


గ్రామంలో వివరాలు సేకరిస్తున్న వైద్యసిబ్బంది

విద్యార్థులు క్రమశిక్షణతో రాణించాలి


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్ఐ ప్రవీణ్‌కుమార్

నవాబ్‌పేట: విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉన్నప్పుడే అన్ని రంగాల్లో రాణించగలుగుతారని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని యన్మన్‌గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. పోటీలకు ఎస్ఐ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో గెలుపోటములను సమానంగా భావించాలని తెలిపారు. క్రమశిక్షణతో సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక లక్ష్యంతో సాధన చేయాలని పేర్కొన్నారు. వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని తెలిపారు. బాలబాలికలకు వేర్వేరుగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన జట్లకు సాయంత్రం కళాశాల ఆవరణలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, ఏబీవీపీ మండల కన్వీనర్ శ్రీరాంనరేష్, మండల నాయకులు నరేష్, ధవళేష్, సందీప్‌గౌడ్, ఉదయ్, రాజు, కళ్యాణ్, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


మహాగర్జనకు తరలుతున్న నాయకులు

మహాగర్జనకు తరలిన మత్స్యకారులు

జడ్చర్ల రూరల్ : మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన మత్స్యకార మహాగర్జనకు శుక్రవారం ఉదయం జడ్చర్ల మత్స్యకారులు బయలు దేరారు. మహాగర్జనకు బయలు దేరుతున్న నాయకులకు స్థానిక అక్షర కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ పడాల జగదీశ్ జెండా ఊపి యాత్ర ప్రారంభించారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం నాయకులు తెలుగు సత్తయ్య, పండ్ల కృష్ణయ్య, వెంకటయ్య, రాములు, అనంతయ్య, ఎల్లయ్య, భీంరాజ్, చెన్నయ్య, శేఖర్ ఉన్నారు.

తెలంగాణ ప్రేయర్‌కు వెళ్లిన క్రిష్టియన్లు

జడ్చర్ల రూరల్ : రాష్ట్ర రాజదాని హైదరబాద్‌లో నేడు జరగనున్న జాతీయ, రాష్ట్ర ప్రేయర్‌డే కార్యక్రమానికి జడ్చర్ల యం.బీ చర్చి నుంచి క్రైస్తవులు తరలి వెళ్లారు. శుక్రవారం యంబీ చర్చిలో పాల్గొన్న పలువురు ఫాస్టర్లు మాట్లాడుతూ రాష్ట్రం, దేశం కోసం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ప్రేయర్‌కు వెళ్లడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కూడా హాజరవుతున్నట్లు వారు తెలిపారు. వెళ్లిన వారిలో క్రిష్టియన్ నాయకులు ప్రీతం, రత్నం, స్టీవెన్‌రాజ్, భాస్కర్, ఫీలోమాన్, క్రాంతి, రాజేందర్, బాలస్వామి, ప్రభుదాస్ పాల్గొన్నారు.

రేపు సంక్రాంతి ముగ్గుల పోటీ

జడ్చర్ల రూరల్ : పట్టణంలోని సాయినగర్‌లో వెలసిన సకల దేవతాయలం ఆధ్వర్యంలో శనివారం ఉదయం సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పాలాది లక్ష్మీనారయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక డా.బీ.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పోటీలలో పాల్గొనే మహిళలకు మొదటి, రెండో, మూడవ బహుమతితో పాటు కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణంలోని మహిళలు అధిక సంఖ్యలో పోటీలలో పాల్గొని తెలుగు సాంప్రదాయాలను అందరికి తెలియజేయాలని కోరారు.

ఆరెకటిక గ్రామ కమిటీ ఎన్నిక

రాజాపూర్: మండలంలో రాఘవపూర్ గ్రామ ఆరెకటిక నూతన కమిటీని ఎన్నుకున్నట్లు మండల ఆరెకటిక సంఘం అధ్యక్షుడు కర్నెకోట కిషన్‌జీ తెలిపారు. అధ్యక్షుడిగా ఎం.రవి, ప్రధాన కార్యదర్శిగా మహేష్, కోశాధికారిగా కృష్ణాజీ, మహిళ సభ్యులను ఎన్నుకున్నారు.

బీటీలుగా మారనున్న..

గ్రామీణ రోడ్లు



బీటీ రోడ్డుగా మారనున్న తిమ్మాయిపల్లి రహదారి

◆ రెండు రోడ్లకు రూ.45 లక్షలు మంజూరు



బీటీ అవుతుందని ఊహించలేదు

మా గ్రామానికి బీటీ రోడ్డు మంజూరవుతుందని కలలో కూడా మా గ్రామ ప్రజలు ఊహించలేదు. గత ప్రభుత్వాల హయాంలో ఎన్నో సార్లు ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఇంత వరకు మా గ్రామానికి బీటీ రోడ్లు మంజూరు కాలేదు. ప్రస్తుతం మా గ్రామానికి తారు రోడ్డు వేసినందుకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మా ధన్యవాదాలు తెలుపుతున్నాము.

-అంజమ్మ, తిమ్మాయి పల్లి

రవాణ వ్యవస్థ మెరుగుపడుతుంది..



మా గ్రామానికి తారు రోడ్డు మంజూరు కావటంతో రవాణ వ్యవస్థ మెరుగుపడుతుంది. ఇప్పటి వరకు గుంతలతో ఉన్న రోడ్డులో అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే చాలా సమయం పట్టేది. గ్రామానికి 108 అంబులెన్స్, రేషన్ సరుకుల వాహనాలు రావాలంటే రోడ్డు బాగా లేనందుకు భయపడేవారు. గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాము.

-కృష్ణయ్య. మాజీ ఉప సర్పంచ్ తిమ్మాయిపల్లి

అడ్డాకుల: టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ రోడ్లకు మహర్ధశ ఏర్పడింది. మండలంలోని తిమ్మాయి పల్లి, రాంచంద్రాపురం గ్రామాలకు రూ.45లక్షలతో తారు రోడ్లు మంజూరు కావటంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంత వరకు ఎన్నో ప్రభుత్వాలు మారినా గ్రామీణ ప్రాంతాలకు పూర్తి స్థాయిలో తారు రోడ్లు మంజూరు కాలేదు. టీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనలో గత మూడున్నర సంవత్సరాల పాలనలో ఎవరూ ఊహించని విధంగా గ్రామీణ రోడ్లకు పెద్దపీట వేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇందులో భాగంగానే మండలలోని తిమ్మాయిపల్లి, రాంచంద్రాపురం గ్రామాలకు బీటీ రోడ్డు మంజూరు కావటంతో ప్రజల ఆనందాలకు అవదులు లేకుండా పోయింది. రవాణా వ్యవస్థ మెరుగుపడాలంటే గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం చాలా అవసరం. తారు రోడ్లను మంజూరు చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ప్రజల అవసరాలు తీర్చే ప్రభుత్వం కావాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: మండలంలోని ఇస్రంపల్లి గ్రామానికి చెందిన నాగరాజు గుండె సంబంధిత వ్యాధితో హైదరాబాద్‌లోని కిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతుండడంతో శుక్రవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దవాఖానకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట టీఆర్ఎస్ నాయకుడు శివరాజు తదితరులు ఉన్నారు.



బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

నేడు చెక్కుల పంపిణీ

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేతుల మీద జరుగుతుందని కార్యక్రమానికి మండలంలోని నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నేడు సర్వసభ్య సమావేశం

అడ్డాకుల: మండల సర్వసభ్య సమావేశం శనివారం 11గంటలకు జరుగుతుందని ఎంపీడీవో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేధికలతో ఈ సమావేశానికి రావాలని ఆయన కోరారు.

మూసాపేటలో..

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నర్సింగరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖల అధికారులు పూర్తి నివేదికలతో సమావేశానికి హజరు కావాలని సూచించారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, ఆయా గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ

అడ్డాకుల: మండలంలోని శాఖాపూర్, గుడిబండ గ్రామాలలోని పశువులకు శుక్రవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేసినట్లు అడ్డాకుల సహాయ పశువైద్యాధికారి రాజు తెలిపారు. గాలి కుంటు వ్యాధితో పశువులకు గిట్టలు మెత్తపడటం, నోటిలో పుండ్లు ఏర్పడటం, జ్వరం వంటివి సంభవిస్తాయని, వ్యాధి నిరోదక టీకాలు వేయించకపోతే వశువులు మృత్యువాత పడతాయని ఆయన రైతులకు వివరించారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రతి రైతు వినియోగించుకోవాలని ఆయన కోరారు. రెండు గ్రామాలలోని 28మంది రైతులకు చెందిన 128ఆవులు, ఎద్దులు, 156 గేదెలకు వ్యాధి నిరోదక టీకాలు వేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది జంగయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

సబ్సిడీ ట్రాక్టర్లకు దరఖాస్తు చేసుకోండి

అడ్డాకుల/చిన్నచింతకుంట/భూత్పూర్: ఆయా మండలాల్లోని రైతులు సబ్సిడీ ట్రాక్టర్‌ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని అడ్డాకుల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, చిన్నచింతకుంట వ్యవసాయాధికారి బీ రామకృష్ణ, భూత్పూర్ వ్యవసాయాధికారి అశ్వనిపంకజ్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ వ్యక్తిగతం గా రెండున్నర ఎకరాల భూమి ఉన్న అన్ని కులాల 50శాతం ఉంటుందని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీల గ్రూపులకు 95శాతం సబ్సిడీ, వోసి, బీసీ గ్రూపులకు 75శాతం సబ్సిడీ ఉంటుందని వివరించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు 219 ట్రాక్టర్‌లు మంజూరయ్యాయని మండలానికి 7, 8 ట్రాక్టర్‌లను కేటాయించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవాలంటే ఫారంతో పాటు భూమి పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు గ్యారంటీ, మండల లెవల్ కమిటీ ఫారం, ట్రాక్టర్, రోటివేటర్‌కు సంబందించిన కొటేషన్, రెండు ఫొటోలతో ఈ నె ల 10వ తేదీ లోపు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని కోరారు. దరఖాస్తు ఫారం, మండల లెవల్ కమిటీ ఫారం వ్యవసాయ కార్యాలయంలో లభ్యమవుతాయని వివరించారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి..

పాలాభిషేకం

● బీటీ రోడ్డుకు రూ.2కోట్లు మంజూరు



శేరిపల్లిలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

భూత్పూర్: మండలంలోని శేరిపల్లి, హస్నాపూర్ గ్రామాలలో టీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రాచారిచంద్రమౌళి మాట్లాడుతూ శేరిపల్లి, హస్నాపూర్ గ్రామాలకు బీటీ రోడ్డు ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి కృషితో బీటీ రోడ్డును మంజూరు చేయించడం తెలంగాణ రాష్ట్రం ఏర్పడినందు వల్లనే సాధ్యమైందని ఆయన తెలిపారు. మండలంలో కప్పెట గ్రామానికి రూ.1కోటీ రూపాయలతో బీటీ రోడ్డు, రావులపల్లికి రూ.50లక్షలతో, ఇప్పలపల్లికి రూ.80లక్షలతో, అమిస్తాపూర్ నుంచి సిద్దాయపల్లికి రూ.1కోటి, 75లక్షలతో బీటీ రోడ్డుపనులను చేసుకున్నామని ఆయన తెలిపారు. ఇప్పుడు జాతీయ రహదారి నుంచి హస్నాపూర్ వరకు రూ. 2కోట్ల40లక్షలతో బీటీ రోడ్డు మంజూరవడం ఎంతో గొప్ప కార్యక్రమమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, ఎంపీటీసీ రమేష్‌చందర్‌నాయక్, మండల రైతు సమన్వయ కమిటీ కో ఆర్డినేటర్ నర్సింహ్మాగౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, నాయకులు సత్తూర్‌నారాయణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్, సత్యనారాయణ, వెంకట్రాములు, ఆంజనేయరెడ్డి, నర్సిరెడ్డి, నర్సింహయాదవ్, అనంతరెడ్డి, ఓంకార్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రాంరెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హస్నాపూర్‌లో పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

విద్యార్థులు జాతీయ క్రీడల్లో రాణించాలి

ఎంపీపీ ఈవీ గోపాల్

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ క్రీడల్లో రాణించాలని ఎంపీపీ ఈవీ గోపాల్ సూచించారు. శుక్రవారం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ స్మారకార్థం జిల్లా స్థాయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు ఆటలో నైపుణ్యం ప్రదర్శించి జాతీయ క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మినీ స్టేడియంలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. ప్రతి విద్యార్థికి చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని క్రీడల ద్వార మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వం పెరుగుతుందన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ జెట్టినరసింహారెడ్డి మాట్లాడుతూ క్రీడలతో స్నేహబంధం బలపడుతుందని ఓటమిని విజయజంగా భావించి క్రీడాలో ముందుకు వెళ్లేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ చెన్నకిష్టన్న క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్యగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, కొండ శ్రీనివాస్‌రెడ్డి, సాక్కరి ఆంజనేయులు, కేవీ రాజు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

భూ సమస్యలు తొలగుతున్నాయి..

మూసాపేట: భూ సమస్యలు రెవెన్యూ భూ రికార్డుల ప్రక్షాళనతో తుది దశకు చేరుతాయని తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రెవెన్యూ భూ రికార్డుల ప్రక్షాళన రెండవ విడత గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బగ్గి కమలమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామసభలో తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సర్వే నంబర్లు, వాటి విస్తీర్ణం, రైతుల పేర్లు వివరాలను తెలియజేసేందుకు పూర్తి రికార్డులను ప్రజల ముందు ఉంచుతున్నట్లు తెలిపారు. వాటిలో రైతులు పేర్లతో పాటు భూ వివరాలను సరిచూసుకొని ఎలాంటి అభ్యంతరా లు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం కోసం పరిశీలిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బగ్గి కృ ష్ణయ్య, గిర్ధావర్ అహ్మద్, వీఆర్వో బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీపీ బగ్గి కమలమ్మ

స్వచ్ఛభారత్‌పై కళాజాత

చిన్నచింతకుంట: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జనరంజని కళా బృందంచే స్వచ్ఛభారత్ మిషన్‌పై కళాకారులు ఆటపాటలతో పరిశుభ్రత , మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మానసదశరథ మాట్లాడుతూ గ్రామంలోని యువకులు, మహిళలు ముందుకు వస్తే వ్యక్తిగత మరుగుదొడ్లు వందశాతం నిర్మించుకోవచ్చునని అన్నారు. మరుగుదొడ్ల కోసం ప్రభుత్వం రూ.12వేలు ఇస్తుందన్నారు. ఆరు బయటకు వెళ్లకుండా మరుగుదొడ్లను వాడుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరం మరుగుదొడ్లు నిర్మించుకుని స్వచ్ఛభారత్‌కు సహకరిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు నంబిరాజు, సంధ్యారాణి, మహిళసంఘం సభ్యులు, గ్రామప్రజలతోపాటు, కళాకారులు కే కురుమూర్తి, మద్దిలేటి, కే చంద్రశేఖర్, కుర్మయ్య, రాజులతోపాటు తదితరులు పాల్గొన్నారు.



ఆటపాటలతో స్వచ్ఛభారత్ గురించి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నారాయణపేట

ntnews.com ntmbnr.com

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

నారాయణపేట, నమస్తే తెలంగాణ : పేట పట్టణంలోని కోర్టు సముదాయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను న్యాయవాదులు ఆవిష్కరించారు. ఈ నెల 20వ తేదీన జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్స్‌లో జరిగే సమైక్య పోరాటం సభకు పేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు న్యాయవాదులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపాల్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, న్యాయవాదులు వెంకట్రాములుగౌడ్, మల్లికార్జున్, సీతారామారావు, నింగిరెడ్డి, రఘువీర్‌యాదవ్, రాజేశ్వర్ గౌడ్, రాజవర్ధన్‌రెడ్డి, నారాయణ, భీంరెడ్డిలు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



యోగా శిక్షణ ఇస్తున్న నిర్వాహకుడు

కోస్గి : బాల్య దశ నుంచే యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవ్చని ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బిజ్జారం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హార్ట్ ఆఫ్ లివింగ్ మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంస్థ సమన్వయకర్త మైపాల్‌రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు యోగాను తప్పనిసరిగా చేస్తే చక్కటి ఆరోగ్యంతో పాటు మానసిక స్థితిగతులను మెరుగుపర్చుకుంటూ తమలో దాగి ఉన్న ప్రతిభను కనపరుస్తూ ప్రతిభావంతులుగా సమాజంలో చక్కటి గుర్తింపును పొందేందుకు దోహదపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఈ దశ నుంచే క్రమశిక్షణ, చదువు, యోగాలను తమ జీవితాలలో తప్పనిసరి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్జుణ్, సంధ్యారాణి, రామకృష్ణ, యువజన సంఘం సభ్యులు సతీష్, వెంకటేష్, హన్మంతు చెన్నకేశవులు, మురారి, శ్రీహరిలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ధన్వాడ తహసీల్దార్‌గా రవీంద్రనాథ్

ధన్వాడ : ధన్వాడ మండల తహసీల్దార్‌గా రవీంద్రనాథ్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు నారాయణపేట తహసీల్దార్ పార్థసారథి ధన్వాడ ఇన్‌చార్జీ తహసీల్దార్ విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవీంద్రనాథ్‌కు టీఆర్‌ఎస్ నాయకులు చంద్రయ్య, రెవెన్యూ సిబ్బంది మధుసూదన్‌తో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

ఘనంగా శివపార్వతులు కల్యాణం

ధన్వాడ : ధన్వాడ సూరన్‌పల్లి శివాలయంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణంను ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ప్రత్యేకంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. శివపార్వతులను పురవీధుల గుండా భజనలు, కీర్తనలతో ఊరేగించారు. దేవాలయం ప్రాంతం అంతా ఓం నమం శివాయ నామస్మరణతో మార్మోగింది. అనంతరం అన్నదానం నిర్వహించారు.



ధన్వాడలో శివపార్వతులను ఊరేగిస్తున్న శివస్వాములు

అధికారులపై.. అసహనం

• ఎంపీపీ మణెమ్మ • ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ పార్థసారథి

నారాయణపేట రూరల్ : విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ఎంపీపీ మణెమ్మ అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశపు మందిరంలో ఎంపీపీ మణెమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎంపీపీ మాట్లాడుతూ ఆయా గ్రామాలలో పర్యటిస్తున్న అధికారులు ఆయా గ్రామాలలోని ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడం లేదని అన్నారు. అలాగే ప్రజాప్రతినిధులు, అధికారులు సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రతి సమావేశానికి కొన్ని శాఖలకు సంబంధించి అధికారులు హాజరు కాకుండా కింది స్థాయి సిబ్బంది హాజరు కావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. అనంతరం సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కొల్లంపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ వారు గాలికుంటు వ్యాధికి టీకాలు వేశామని ఆ శాఖ అధికారి సభలో తెలపగా తమకు తెలియనే తెలియదని ఎంపీటీసీ బస్వరాజ్ ఆరోపించారు. కోటకొండలో పీహెచ్‌సీని 24గంటల పాటు కొనసాగేవిధంగా చర్యలు చేపట్టాలని ఎంపీటీసీ సరళ కోరారు. కొన్ని గ్రామాలలో వేలి ముద్రలు వేసి నప్పటికి బియ్యం రావడం లేదని ప్రజాప్రతినిధులు తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాలలో డంపింగ్ యార్డు లు లేకపోవడంతో చెత్తను తరలించేందకు వచ్చిన సైకిళ్లు వృథాగా పడిఉన్నాయని సర్పంచ్ నాగిరెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాలలో ప్రభుత్వ భూమి ఎంత ఉందో ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని ఎంపీటీసీ బస్వరాజ్, సర్పంచ్ నాగిరెడ్డి, ఎంపీటీసీ నర్సిములు తహసీల్దార్ పార్థసారథిను కోరారు. పేరపళ్లలో రూ.1 లక్ష 75 వేల కూలీ డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని వెంటనే చెల్లించాలని ఎంపీటీసీ నర్సిములు గౌడ్ అన్నారు. దీన్‌దయాల్ యువజన క్రింద ప్రభుత్వం పేద వారికి రూ.125కే విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నప్పటికి వాటికి సంబంధించిన ప్రచారం ఆ శాఖ అధికారులు చేపట్టడం లేదని ప్రజాప్రతినిధులు ఆరోపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామకృష్ణ గౌడ్, ఎంపీడీవో వెంకటయ్య, ఎంఈవో రాములు, భాస్కర్, వేణుగోపాల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, నమస్తేతెలంగాణ : నారాయణపేట నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి గురువారం రాత్రి క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబసభ్యులకు అందించారు. ధన్వాడ మండలం హన్మాన్‌పల్లికి చెందిన సయ్యద్ ఉస్మాన్‌కు రూ.12వేలు నారాయణపేట మండలం కొల్లంపల్లికి చెందిన నన్నెసాబ్‌కు రూ.56వేలు, ధన్వాడ మండలం కిష్టాపూర్‌కు చెందిన వైష్ణవికి రూ.36 వేల చొప్పున మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకట్రామారెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు నాగిరెడ్డి, పేట మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు వేపూరిరాములు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై వ్యవసాయ పంపుసెట్లు



రైతులకు పంపుసెట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

కోసి : వర్షాధార అభివృద్ధి పథకంలో భాగంగా 2016-17 సంవత్సరానికి సంబంధించిన 50 శాతం రాయితీపై వ్యవసాయ పంపుసెట్లు ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి పంపిణీ చేశారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన వ్యవసాయదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పంపుసెట్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయ అధికారులను సంప్రదించి వివరాలను తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్యామెల్ జాన్, వ్యవసాయ విస్తరణ అధికారులు తిరుపతి, భావన, రైతులు పాల్గొన్నారు.

ట్రాక్టర్లకు దరఖాస్తులు చేసుకోండి

ధన్వాడ : వ్యవసాయ యాంత్రీకరణ 2017-18 సంవత్సరానికి ట్రాక్టర్ల పథకం కోసం అర్హులైన రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ధన్వాడ వ్యవసాయాధికారి ప్రదీప్‌కుమార్ తెలిపారు. దరఖాస్తులు ఈనెల 10వ తేదీ వరకు గడువు ఉందని పేర్కొన్నారు. రైతులు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, రెండు ఫొటోలతో జత చేసి వ్యవసాయ కార్యాలయంలో అందించాలని కోరారు. పూర్తి వివరాలకు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఘనంగా కర్కులమ్మ జాతర

నారాయణపేట రూరల్ : మండల పరిధిలోని బోమ్మన్‌పాడ్ గ్రామంలో శుక్రవారం కర్కులమ్మ జాతర కన్నులపండువగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపు చేపట్టి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు.

ప్రారంభమైన ఈజీఎస్ క్షేత్రస్థాయి పరిశీలన

నారాయణపేట రూరల్ : మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించి ఆడిట్ బృందం క్షేత్రస్థాయి పర్యటనలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగిన పనులను డీఆర్‌పీలు జరిగిన పనులను గుర్తించి నివేదికలను తయారు చేయనున్నారు.

ఏబీవీపీ ఉద్యమాల ఫలితమే ఎస్‌ఎల్‌డీసీ ప్రభుత్వపరం

నారాయణపేట టౌన్ : ఏబీవీపీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాల ఫలితమే ప్రస్తుతం ఎస్‌ఎల్‌డీసీ ప్రభుత్వపరం కావడానికి కారణమని ఏబీవీపీ నాయకులు అంజి పేర్కొన్నారు. ఎస్‌ఎల్‌డీసీ ప్రభుత్వపరం అంశంపై 30 ఏళ్లకు పైగా ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థుల సమస్యల పట్ల ఏబీవీపీ నిరంతరం పోరాడి విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

ధన్వాడ : ధన్వాడ మండలం హన్‌మన్‌పల్లి గ్రామానికి పలువురి రైతులను వ్యవసాయాధికారులు శుక్రవారం తాండూర్‌లోని జినుగుర్తి గ్రామానికి విజిటింగ్‌కు తీసుకెళ్లారు. పరంపరాగత్ కృషి వికాస్ యోజనలో భాగంగా సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కోసం క్షేత్రస్థాయికి తీసుకెళ్లారు. దాదపుగా 30 పైగా రైతులను వ్యవసాయాధికారులు అక్కడ జరుగుతున్న పంటల సాగుబడి గురించి వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఏ సక్రియా నాయక్, మండల వ్యవసాయాధికారి ప్రదీప్‌కుమార్, టీఆర్‌ఎస్ నాయకులు ఎంపీటీసీ నాగిరెడ్డి, కాళప్ప, సయ్యద్, మల్లప్ప, ఆంజనేయులు, గన్యానాయక్, రైతులు ఉన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

చిట్టెం నర్సిరెడ్డి విగ్రహం వద్ద నివాళి

నారాయణపేట టౌన్ : చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన ఫిజికల్ టేక్ ఓవర్ జీవో వచ్చిన సందర్భంగా శుక్రవారం ఎస్‌ఎల్‌డీసీ అధ్యాపక బృందం, విద్యార్థులు కళాశాల నుంచి సత్యనారాయణ చౌరస్తా వరకు ర్యాలీని చేపట్టారు. అనంతరం సత్యనారాయణ చౌరస్తాలో గల దివంగత నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని దివంగత చిట్టెం నర్సిరెడ్డి సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి ఉన్నత విద్యను అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాల ప్రభుత్వపరం కావడం ఎంతో సంతోషకరమని వారు పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పీజీ కోర్సులు కూడా విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎల్‌డీసీ ప్రిన్సిపాల్ డా.కె సత్యభాస్కర్‌రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కె.సుదర్శన్‌రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎంపీ కవితను కలిసిన ఎమ్మెల్యే ఆల

మూసాపేట : దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంపీ కల్వకుంట్ల కవితను శుక్రవారం కలిశారు. ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించినట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.



ఎంపీ కవితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

ఐఈసీ ద్వారా..

సామర్థ్యం పెంపు

● కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మరికల్ : ఐఈసీ ఏర్పాటు ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం, సామర్థ్యం పెరుగుతాయని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. శుక్రవారం మరికల్ మండలంలోని హరిజనవాడ పాఠశాలను ఆయన తనిఖీ చేసి ఐఈసీ పద్ధతిని పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు గ్రూపులుగా కూర్చొని పదాలను, గుర్తించడం, చదవడం, రాయడం వంటివి విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి యొక్క సామర్థ్యాన్ని గుర్తించి వారికి బేస్‌లైన్ పరీక్షలు నిర్వహించి గ్రూపులను ఏర్పాటు చేశామని ఉపాధ్యాయురాలు రమాదేవి కలెక్టర్‌కు తెలిపారు. విద్యార్థులకు సులభ పద్ధతిలో అర్థం చేసుకోవడం కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక సామగ్రిని తయారు చేసి విద్యార్థులకు ఇవ్వడం సంతోషకరమన్నారు. ఐఈసీ ఏర్పాటు కంటే ముందు విద్యార్థుల సామర్థ్యం ఎలా ఉంది. ప్రస్తుతం ఎలా ఉందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి యొక్క ప్రత్యేక ప్రగతి ఫైల్ కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ కృష్ణాదిత్య, డీఈవో సోమిరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంఈవో మధుసూదన్‌రెడ్డి, హెచ్‌ఎం తిమ్మారెడ్డి సీఆర్పీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినితో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్ రోస్

ఆనందం.. ఆగ్రహం

జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్ శుక్రవారం మరికల్ ఉన్నత పాఠశాలను, మాడ్రన్ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయడంతో చిన్నారులతో ఇంగ్లీష్ పదాలను, పద్యాలను పాడించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నారులు చెప్పిన పదాలకు కలెక్టర్ చిన్నారులను ప్రత్యేక అభినందించి కరచాలనం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు వల్ల చిన్నారులకు చిన్న చిన్న పదాలు త్వరగా అర్థమవుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో మురుగు నీరు నిల్వ ఉండి పందులు సంచారం చేస్తుండటంతో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రాంగణంలో వారం రోజుల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల గదులను కూల్చివేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ కృష్ణాదిత్య, డీఈవో సోమిరెడ్డి, ఎంఈవో మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం సురేందర్, అంగన్‌వాడీ టీచర్ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.



శిథిలావస్థలో ఉన్న తరగతి భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

సమష్టి కృషితో ముందుకు సాగాలి

● డీఆర్‌వో వెంకటేశ్వర్లు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : బాలలకు కార్మికులకు మార్చకుండా వారికి బంగారు భవిష్యత్తును అందించేందుకుగాను అధికారులు సమష్టిగా కృషి చేయాలని డీఆర్‌వో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం డీఆర్‌వో చాంబర్‌లో ఆపరేషన్ స్మైల్ 4 విడత సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌వో మాట్లాడుతూ బాల కార్మికులకు పూర్తిస్థాయిలో పనిలో పెట్టుకోకూడదని..అందరికీ తెలిసిన బాలబాలికలను కార్మికులుగా మార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. బాలలు పనిచేస్తున్న ప్రాంతాలను పక్కగా పర్యావేక్షణ చేయాలని..ఎక్కడ పనిచేసిన వారికి సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలలను తీసుకువచ్చి వచ్చి రక్షణ కల్పించు ప్రాంతం కూడ ఇంటి వాతావారణం కల్గి ఉండాలన్నారు. డీఈవో కార్యాలయం నుంచి స్పోర్ట్స్‌కు సంబంధించిన సామాగ్రిని అందజేస్తారన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయం డెమో అధికారి వేణుగోపాల్‌రెడ్డి మూడు టీవీలను అందుబాటులో ఉంచుతారని చెప్పారు. తీసుకువచ్చిన బాలలకు సెల్టర్లలో సంరక్షణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరించుకుంటు ముందుకు సాగుదామని చెప్పారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో శంకరాచారి, డీసీపీవో నర్మద, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌వో వెంకటేశ్వర్లు

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

భూత్పూర్ : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సుభాషిణీ కోరారు. శుక్రవారం మండలంలోని హస్నాపూర్ గ్రామంలో జరుగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని, వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు పరిసరాల నుంచే సోకుతాయని ఆమె తెలిపారు. గ్రామంలోని గుట్టపై ఉన్న శివాలయ ఆవరణలో ఎన్‌ఎస్‌ఎస్ 4 యూనిట్ విద్యార్థులు శుభ్రం చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ మహేష్‌కుమార్, వలంటీర్లు జగపతిబాబు, నటరాజ్, అమృత్‌వర్ధన్, సాయికిరణ్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా చదివితే ఉన్నత స్థానం

మరికల్ : పదో తరగతి పరీక్షలకు కేవలం అరవై రోజుల సమయం మాత్రమే ఉందని అందుకోసం విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే ఉన్నత స్థానంలో నిలుస్తారని జిల్లా సంయుక్త కలెక్టర్ కృష్ణాదిత్య పదో తరగతి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా సూచనలు చేశారు.

అరవై రోజుల్లో ఏ విధంగా చదువుకోవుంటే ఉత్తమ ఫలితం వస్తుందనే విషయంపై విద్యార్థులకు తెలిపారు. రోజు మూడు గంటల పాటు ఒక్కొక్క సబ్జెక్టును చదవడం ద్వారా అన్ని పాఠ్యాంశాలను పూర్తి చెయ్యవచ్చని తెలిపారు. చదువుకు వయస్సుతో సంబంధం లేదని చిన్న వయస్సులో కూడా మంచి స్థానంలో నిలువవచ్చని తెలిపారు.

కష్టపడి చదవడం కంటే ఇష్టపడి చదివితే మంచి స్థానంలో నిలుస్తారని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సోమిరెడ్డి, ఎంఈవో మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహా పడిపూజ

● మార్మోగిన అయ్యప్ప నామస్మరణ
● హాజరైన ఎమ్మెల్యే చిట్టెం దంపతులు, పీఠాధిపతులు

మక్తల్ టౌన్ : అయ్యప్పనామ స్మరణతో మక్తల్ పట్టణం పులకించిపోయింది. గురువారం అయ్యప్ప స్వామి 35వ మహాపడిపూజ సందర్భంగా ఆబాలగోపాలం అయ్యప్పస్వామి దేవాలయానికి తరలింది. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు జరిగిన మహాపడిపూజలో పాల్గొన్ని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అశోక్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన మహాపడిపూజలో భాగంగా ఉదయం 5 గంటలకు గోపూజ నిర్వహించారు. అనంతరం గణపతి హోమం, కలశ స్థాపన నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఆజాద్ నగర్ లోని ఈశ్వరాలయంలో స్వామి వారి ప్రతిమలకు పూజలు చేసి ఊరేగింపు ప్రారంభించి, పాతకాలేజీ మీదుగా పురవీధుల్లో ర్యాలీగా అయ్యప్పపాటలతో భజనలు చేసుకుంటూరాగా, 18వ పాదం స్వామి జగదీశ్ రెడ్డి హారతి చేతబూనగా, భక్తులు ముందుకు కదిలారు. ఆ తరవాత స్వాములందరూ మరోసారి స్నానాలు చేసుకుని, మహాపడిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామివారిని కీర్తిస్తూ, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం హాజరైన మహిళలకు కుంకుమార్చన చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన హంపీ పీఠాధిపతి విద్యారణ్యస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, ప్రతిరోజూ ధ్యానం చేయాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, చిట్టెం సుచరితారెడ్డిలు స్వామివారిని దర్శించుకుని పీఠాధిపతుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. స్వామివారికి చేపట్టిన కనకవేలంలో మక్తల్ మార్కెట్ చైర్మన్ పి.నర్సింహాగౌడ్ రూ.లక్షకు దక్కించుకోవడంతో, ఎమ్మెల్యే దంపతులు ఆయనను శాలువాకప్పి సత్కరించారు. అనంతరం మహాపడిపూజకు హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో నీలగిరిసాలిమఠం సూగరయ్యస్వామి, నేరడ్‌గోమ్ పశ్చిమాద్రి పీఠాధిపతి పంచమ సిద్ధలింగస్వామి తదితరులున్నారు.

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత



Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad

Continue From Jan 5th

53) (A): Ovulation takes place When the blood level of luteinizing hormone is high
(R): Luteinizing hormone is responsible for ovulation
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

54) Correct sequence of hormone secretion from the beginning of menstruation is
1) FSH, progesterone, estrogen
2) Estrogen, FSH, Progesterone
3) FSH, estrogen, progesterone
4) Estrogen, progesterone, FSH

55) Which of the following chemicals can be used under chemical methods for contraception ?
1) Lactic acid 2) Boric acid
3) Citric acid 4) All of these

56) Find the correct match

Column I	Column II
a) Phenotype	i) G. Shull
b) Heterosis	ii) Johansson
c) Heterozygous	iii) Correns
d) Incomplete dominance	iv) Bateson

1) a-ii,b-I,c-iv,d-iii 2) a-ii,b-I,c-iii,d-iv
3) a-iv,b-I,c-iii,d-ii 4) a-I,b-ii,c-iii,d-iv

57) When red and white flowered Mirabilis plants are crossed all pink flower are produced in F1 generation . When F_1 progeny is selfed, the expected phenotypic and genotypic ratios are, respectively
1) 1:2:1 & 3:1 2) 3:1 & 1:2:1
3) 1:2:1 & 1:2:1 4) 1:1 & 1:1:1

58) In a cross in Drosophila, the heterozygous member with gray body (b+) and long wings (vg+) was crossed with the one with black body and vestigial wings. The progeny had the following ratio: grey vestigial-24; grey long- 126; black long -26; black vestigial-124;. What is the frequency of recombinants in the population ?
1) 15.8% 2) 16.7 %
3) 17.5 % 4) 14.5 %

59) According to Mendelism, which character is showing dominance ?
1) Terminal position of flower
2) Green color in seed coat
3) Wrinkled seeds
4) Green pod color

60) Hemophilia is more commonly seen in human males than in human females because
1) This disease is due to a Y-linked recessive mutation
2) This disease is due to a x-linked recessive mutation
3) This disease is due to a x-linked dominant mutation
4) A greater proportion of girls die in infancy

61) ABO blood group in humans are controlled by gene I. It has three alleles- IA, IB and I. Since there are three different alleles ,six different genotypes are possible . How many phenotypes can occur ?
1) Three 2) One 3) Four 4) Two

62) In Which one of the following combinations , 1-4, of the number of chromosomes is the present day hexaploid wheat correctly represented ?

Combination	1	2	3	4
Monosomic	21	7	21	41
Haploid	28	28	7	21
Nullisomic	42	40	42	40
Trisomic	43	42	43	43

63) Which one of the following triplet codes is correctly matched with its specificity for an amino acid in protein synthesis or as a start or stop codon ?
1) UCG-Start 2) UUU-Stop
3) UGU-Leusine 4) UAC-Tyrosine

64) The production of a human protein in bacteria by genetic engineering is possible because
1) Bacterial cell can carry out the RNA splicing reactions
2) The mechanism of gene regulation is identical in humans and bacteria
3) The human chromosome can replicate in bacterial cell
4) The genetic code is universal

65) During transcription , holoenzyme RNA polymerase binds to a DNA sequence and the DNA assumes a saddle-like structure at that point. What is that sequence called ?
1) CAAT box 2) GGTT box
3) AAAT box 4) TATA box

66) Which one of the following statement is true for protein synthesis (translation) ?
1) Amino acids are directly recognized by mRNA
2) The third base of the codon is less specific
3) Only one codon codes for an amino acid
4) Every tRNA molecule has more than one amino acid attachment site

67) Which one correctly describes homologous structures ?
1) Organs with anatomical similarities but performing different functions
2) Organs with anatomical similarities but performing same functions
3) Organs that have no function now but had an important function in ancestors
4) Organs appearing only in embryonic stage and disappearing later in the adult

68) Potato and sweet potato have edible parts that are
1) Homologous 2) Analogous
3) Recent introductions
4) Two species of the same genus

69) Which of the following is the correct sequence of events in the origin of new species according to Darwinism ?
1) Natural selection, variation & their inheritance , survival of fittest, struggle for existence , high rate of reproduction
2) High rate of reproduction ,constancy in number, struggle for existence, inheritable variations, survival of fittest natural selection
3) High rate of reproduction, variations, constancy in number, struggle for existence, survival of fittest
4) Variation, high rate of reproduction , constancy in number, struggle for existence, survival of fittest, natural selection

70) A prescription letter reads the following treatment advise – Metronidazole, Tinidazole, Emetine. Which amongst the following diseases is it dealing with ?
1) Dengue 2) Malaria
3) Amoebiasis 4) Pneumonia

71) Which of the following immunity is conferred by the transfer of immune products such as antibodies from an individual into a non-immune individual ?
1) Adaptive immunity
2) Specific immunity
3) Active immunity
4) Passive immunity

72) The use of cannabis products(bhang, charas,ganja,marijuana, and hashish)
1) Causes depression of brain activity and feeling of calmness
2) Alters thought , perception, and feelings
3) Suppresses brain function and relieves pain
4) Stimulates the nervous system and increases alertness and activity

73) Cybrid is a result of
1) Fusion of cytoplasm and nuclei of the two somatic cells
2) Fusion of cytoplasm of two somatic cells but the nuclei remain unfused
3) Fusion of cytoplasm of two somatic cells, but the nucleus of one cell persists and the nucleus of the second cell degenerates
4) Fusion of cytoplasm of two somatic cells, but one part of the nucleus of one cell fuses with the entire nucleus of the second cell

74) Which one of the following is an example of carrying out biological control of pests/diseases using microbes ?
1) Nucleo polyhedral virus against white rust in Brassica
2) Bt-cotton to increase cotton yield
3) Lady bird beetle against aphids in mustard
4) Trichoderma sp. against certain plant pathogens

75) The conventional method for naming restriction enzymes is followed. In case of Eco RI, the "R" indicates
1) Genus 2) Species
3) Name of the scientist 4) Strain

76) Restriction endonucleases are most widely used in recombinant DNA technology . They are obtained from
1) Bacteriophage 2) Bacterial cells
3) Plasmids 4) All prokaryotic cells

77) DNA fingerprinting refers to
1) Techniques used for the identification of fingerprints of individuals
2) Molecular analysis of profiles of DNA samples
3) Analysis of DNA samples using imprinting devices
4) Techniques used for molecular analysis of different specimens of DNA

78) Which of the following cry gene codes for the protein which can control the corn borer effectively ?
1) cry I Ac 2) cry II Ab
3) cry I A b 4) cry II Ac

79) Which of the following techniques is based upon the principle of antigen-antibody interaction ?
1) PCR 2) ELISA
3) Recombinant DNA technology
4) RNA interference

80) The capacity to blend with surroundings is called
1) Hibernation 2) Mimicry
3) Camouflage 4) Aestivation

81) The increased number & density of species in the region of ecotone is called
1) Edge effect
2) Sympatric speciation
3) Dominance 4) Abundance

82) The interaction between two living organisms of different species which is beneficial to both but is not obligatory because they can live without each other is known as
1) Proto-cooperation
2) Mutualism or symbiosis
3) Commensalism 4) Amensalism

83) Sacred groves are especially useful in
1) Generating environmental awareness
2) Preventing soil erosion
3) Year-round flow of water in rivers
4) Conserving rare and threatened species

84) The amount of living material & nutrients present in different trophic levels & soil at any given time are called, respectively
1) Standing state & standing crop
2) Standing crop & standing state
3) Standing state & standing quality
4) Biomass & standing crop

85) Which one of the following is not a functional unit of an ecosystem ?
1) Decomposition 2) Productivity
3) Stratification 4) Energy flow

86) Threats to biodiversity come from
1) Habitat loss
2) Over exploitation
3) Intensive agriculture
4) All of the above

87) Establishment of national parks and sanctuaries is a strategy for
1) Conservation of wildlife
2) Studying wildlife biology
3) Creating awareness about wildlife
4) Preventing wild animals entering villages

88) Greenhouse gases are
1) Absorbers of long-wave radiations from the earth
2) Transparent to both solar radiations and long-wave radiation from the earth
3) Absorbers of solar radiations for warming the atmosphere
4) Transparent to emissions from the earth for passage into outer space

Key

53) 1	54) 3	55) 4	56) 1	57) 3	58) 2
59) 4	60) 2	61) 3	62) 4	63) 4	64) 4
65) 4	66) 2	67) 1	68) 2	69) 2	70) 3
71) 4	72) 2	73) 3	74) 4	75) 4	76) 2
77) 2	78) 3	79) 2	80) 3	81) 1	82) 1
83) 4	84) 2	85) 3	86) 4	87) 1	88) 1


మార్కెట్ భారీగా వచ్చిన కందులు

భారీగా కంది కొనుగోలు

- ప్రభుత్వ నిర్ణయం భేష్
- ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో 34 మార్కెట్లలో 41వేల క్వింటాళ్ల కంది..
- మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్
- జిల్లా కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం
- నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తే చర్యలు తప్పవు
- పీఏసీఎస్ కోరమోని వెంకటయ్య

మహబూబ్‌నగర్ వ్యవసాయం :కంది కొనుగోలు పట్ల రైతులు ఎలాంటి దిగులు చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం కనీస మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ కోరమోని వెంకటయ్య రైతులకు భరోసానిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కంది కొనుగోలు కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఇతర మార్కెట్ల కన్నా జిల్లా కేంద్రంలో త్వరగా కొనుగోలు చేయడం మద్దతు ధర రూ.5420 ఉండడం వల్ల ఇతర ప్రాంతాల నుంచి సైతం పెద్ద ఎత్తున కంది ధాన్యం రైతులు తీసుకువచ్చారు. 10 గంటలలోపే మార్కెట్ అంతా కంది ధాన్యంతో నిండిపోవడంతో తక్కువగా ఉన్న అధికారులు నివ్వెర పోయారు. విషయం తెలుసుకున్న చైర్మన్లు అక్కడికి వచ్చి అందరి ధాన్యం సకాలంలో కొనుగోలు చేస్తామని రైతులు దిగాలు చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కేవలం నలుగురు అధికారులు మాత్రమే ఉండడంతో మరో నలుగురిని ఏర్పాటుచేసి ధాన్యం కొనుగోలును ప్రారంభించారు. ఒకేరోజు 3182 బస్తాలు వచ్చాయి. మార్కెట్ ఆవరణలో ఎప్పటికప్పుడు రైతులను చైతన్యం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తే తూకాలు, ధర తదితర విషయాల్లో మోసాలు జరిగే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంస్థలకే విక్రయించాలని సూచించారు. కొందరు రైతులు దేవరకద్ర, నారాయణపేట మార్కెట్ యార్డులను ఇటీవల ఆశ్రయించినా ఫలితం లేకపోవడంతో జిల్లా కేంద్రానికి వచ్చినట్లు పలువురు రైతులు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ కోరమోని వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ పర్యవేక్షించారు. రైతులకు బరోసా ఇచ్చారు. కొంతమంది సిబ్బందిని అధికంగా ఏర్పాటు చేసి కంది ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేగవంతం చేశారు. కొందరు రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించేందుకు ప్రయత్నించగా, ప్రభుత్వ రంగ సంస్థలు కంది కొనుగోలు చేయడంతో ప్రతి ఒక్కరూ నాఫెడ్‌లో విక్రయించడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని సూచించారు.

ఇప్పటి వరకు జిల్లా కేంద్రంలో 13,687 బస్తాలు, గార్లపహాడ్ (కోయిలకొండ)లో 11వేల బస్తాలు, గండీడ్ మార్కెట్ యార్డులో 4500 బస్తాలు వచ్చాయని మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ తెలిపారు.

దళారీలతో మోసపోవద్దు ..

రైతులు కందులను నాణ్యతా ప్రమాణాలకు లోబడి తీసుకురావాలి. ఎండబెట్టి మట్టి పెద్దలు లేకుండా చూడాలి. పొట్టు, మట్టి పెడ్డలు లేకుండా శుభ్రంచేయాలి. రైతులు పట్టాదారు పాసుబుక్కు, ఆధార్ జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్‌తోపాటు వీఆర్‌ఓ, వీఆర్‌ఎలతో ధృవీకరణ పత్రం తీసుకురావాలని చైర్మన్ కోరమోని వెంకటయ్య సూచించారు. దళారులకు విక్రయిస్తే తూకం, వంటి అనేక విధాలుగా మోసాలకు గురిచేస్తారు. ఎక్కడైనా ఇబ్బంది లెదురైతే తమ దృష్టికి తీసుకురావాలి. రైతుకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కోయిల్‌కొండ పీఎసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి నవీన్, శ్రీనివాస్‌రెడ్డి, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


కంది ధాన్యాన్ని పరిశీలిస్తున్న చైర్మన్లు వెంకటయ్య, రాజేశ్వర్


చిన్నపాటి లోపాలను సరిచేస్తున్న కూలీలు

బుక్.. క్లిక్..!

నెట్టింట్లో గ్రంథాలయాలు



- ఒకే క్లిక్‌తో కోటి పుస్తకాలు కళ్ల ముందు..
- అన్ని రంగాల పుస్తకాలు పూర్తి ఉచితం..
- పాఠకులకు లాభదాయకం..
- ఒక్కసారి డౌన్‌లోడ్ చేస్తే.. ఎప్పుడైనా చదువుకోవచ్చు..
- రూ.వేల ఖరీదు చేసే పుస్తకాలు ఇంటర్నెట్‌లో ప్రత్యక్ష్యం..
- విద్యార్థులకు అందివచ్చిన వరం నేషనల్ డిజిటల్ లైబ్రరీ
- కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఐఐటీ ఖరగ్‌పూర్ సంయుక్త కృషితో..

ధన్వాడ : ఒక పుస్తకం కావాలంటే ఎక్కడో ఉన్న గ్రంథలయానికి పరుగులు పెట్టాల్సిన పని ఇప్పుడు ఇక లేదు. ఇంట్లోను ఫోన్‌లోనో ఇంటర్నెట్ డేటా ఉంటే చాలు ఒక్క క్లిక్‌తో కావాల్సిన పుస్తకాలు కళ్లెదుటే ప్రత్యక్షమవుతున్నాయి. నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఇప్పుడు మన నెట్టింట్లో కోటి పుస్తకాలు కొలువై ఉన్నాయి. ఐఐటీ ఖరగ్‌పూర్ రుపొందించిన డిజిటల్ లైబ్రరీలో ఒకటో తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు అవసరమైన అన్ని పుస్తకాలు రిఫరెన్స్‌తో సహ అందుబాటులో ఉన్నాయి. ఎన్‌డీఎల్ఐఐకేజీపీ ఏసీఐఎన్ అని దానిపై క్లిక్ చేస్తే చాలు కోటి పుస్తకాలతో సిద్ధంగా ఉన్న నేషనల్ డిజిటల్ లైబ్రరీ మన కళ్ల ముందు ప్రత్యక్ష్యం అవుతుంది.

ఇప్పుడంతా ఆన్‌లైన్ మహిమ ఇంట్లో కూర్చోని ఎన్నో పనులు చక్క పెట్టుకోగల్గుతున్నారు. ఈ రోజుల్లో చదువంటే కళాశాలలో, పాఠశాలల ఫీజులే కాదు పుస్తకాల ఖర్చు కూడా వాటి ధరలు చూస్తే గుండె గుబేలు మనాల్సిందే. ప్రధానంగా ఇంజినీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్, ఐఐటీ జేఈఈ, క్యాట్, నీట్, గేట్ ప్రిపరేషన్‌కు వాడే పుస్తకాల ధరలు రూ.వేలల్లో ఉంటున్నాయి. అంతా వ్యయం చేయడానికి రెడీ అయినా ఒక్కోసారి అందుబాటులో ఉండవు. ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపేందుకు కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ ఐఐటీ ఖరగ్‌పూర్‌తో కలిసి నేషనల్ డిజిటల్ లైబ్రరీని 2016 మే నెలలో తెరమీదకు తీసుకొచ్చింది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ అందుబాటులోకి రావడం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాల, మేనేజ్‌మెంట్, న్యాయ శాస్త్ర విద్యార్థులతో పాటు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యో విద్యార్థులకు అంది వచ్చిన వరమైంది. మారిన కాలమాన పరిస్థితుల్లో అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం ప్రస్తుతం పుస్తకాలు అందుబాటులోకి వచ్చిన ఎన్నో పరిష్కారాలు చూపుతుంది. ఈ–బుక్స్, విద్యార్థులకు, ఉద్యోగార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయి. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత తరగతుల వరకు అన్ని రకాలు పుస్తకాలు నేషనల్ డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయి.

డిజిటల్ రూపు సంతరించుకున్న పుస్తకం..

సమాచారమే సంపాదనగా మారిన తరుణంలో అది ఏ రూపంలో దొరికినా దాన్ని విలువ అనంతం.. అంతటి విలువైన సమాచారం దొరికేది పుస్తకాల్లోనే.. ఒకప్పుడు ఊరూరా వెలిసిన గ్రంథాలయాలు, విద్యాలయాల్లోని గ్రంథాలయాల్లోను ఇవి దొరికేవి. ప్రస్తుతం లైబ్రరీల మనుగడే ప్రశ్నార్థకమైపోయింది. అక్కడక్కడ అందుబాటులో ఉన్న వాటిలో పుస్తకాలు అరకొరే. ఒక్కరు తీసుకెళ్లిన పుస్తకం మన చేతికి రావాలంటే అది మళ్లీ గ్రంథాలయానికి చేరే వరకు వేచి చూడాల్సిందే. ఇలాంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతుంది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ, కాలనుగుణంగా పుస్తకాలు కూడా డిజిటల్ రూపు సంతరించుకుంటున్నాయి. ఐఐటీ ఖరంగ్‌పూర్ ఈ డిజిటల్ గ్రంథాలయంను రూపొందించింది. ఒకటో తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు అవసరమైన పుస్తకాలన్ని ప్రిపరెన్స్ పుస్తకాలతో ఈ డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయి. అయితే వాటిని చదువుకోవడానికి ఇంటర్నెట్ కనెక్షన్ ఉండాలి. వాటిలో ఏ పుస్తకం కావాలన్న డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లోను చదువుకోవచ్చు. వాటికి సంబంధించిన వీడియోలు, ఆడియోలు పొందే అవకాశం ఉంది. పీడీఎఫ్ కాఫీల రూపంలోను బద్రపరుచుకోవచ్చు. ఎన్‌డీఎల్ఐఐటీకేజీపీ ఏసీ, ఐఎన్ అనే లింక్‌పై క్లిక్ చేస్తే చాలు కోటి పుస్తకాలే సిద్ధంగా ఉన్నా నేషనల్ డిజిటల్ లైబ్రరీ మన ముందు ప్రత్యక్ష్యం అవుతుంది.

ప్రపంచంలోని సహిత్యం ఒక్కచోటే...

నేషనల్ డిజిటల్ లైబ్రరీలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన సాహిత్య గ్రంథాలు సైతం అందుబాటులో ఉంచారు. కిడ్స్ రైమ్స్ మొదలు బిగ్ బ్యాగ్ థియరీ వరకు సమస్తం అందులో దొరుకుతాయి. అకాడమిక్ పుస్తకాలు, పోటీ పరీక్షలకు రాసే వారికి ఉపయోగపడే పుస్తకాలు ఉన్నాయి. వివిధ అంశాలపై ప్రముఖ వ్యాసాల నుంచి విద్యార్థుల థీసిస్ వరకు సాధారణ విద్యనుంచి సాంకేతిక చదువుల వరకు చరిత్ర నుంచి తాజా పరిణామాల వరకు ప్రచారణ సాహిత్యం, ఆధునిక సాహిత్యం వరకు ఇలా ప్రతి అంశానికి సంబంధించిన పుస్తకాలను డిజిటలైజ్ చేసి ఈ గ్రంథలయంలో అందుబాటులో ఉంచారు. దేశంలోని పలు విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలు, ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన పుస్తకాలు ఇక్కడ చదువుకోవచ్చు. నేషనల్ రీసెర్చ్ వర్క్, దేశంలోని విద్యామండలి అనుసరిస్తున్న వివిధ నమూనాలకు సంబంధించిన పుస్తకాలను ఇందు లో పొందుపర్చారు. 70 పైగా భాషల్లోని పుస్తకాలను డిజిటలైజ్ చేశారు. లక్షల మంది ప్రముఖులు రాసిన సుమారు 3లక్షల వ్యాసాలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పలు భాషలకు సంబంధించిన ఆడియో లెక్చర్‌లు, వేలా సంఖ్యలో ఉపన్యాసాలు, వెబ్ కోర్సులకు సంబంధించిన మెటీరియల్, పలు రకాలు నివేదికలు, కోర్టులు వెలువర్చిన ముఖ్యమైన తీర్పులు ఇలా వివిధ స్థాయిల వారికి అవసరమైన ప్రతి అంశా న్ని ఈ లైబ్రరీలో భద్రపరిచారు.

స్మార్ట్ ఫోన్ల కోసం నేషనల్ డిజిటల్ యాఫ్

స్మార్ట్ ఫోన్ అందుబాటులోకి వచ్చాక ప్రపంచమంతా అరచేతికి వచ్చేసింది. స్మార్ట్‌ఫోనే యూజర్‌ల కోసం నేషనల్ డిజిటల్ యాప్ రూపొందించారు. దీంతో చేతిలో ఒక్క స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు ఏకంగా గ్రంథాలయంను మన వెంట తీసుకెళ్లినట్టే. పుస్తకాలు చదివినా, డౌన్‌లోడ్ చేసుకున్నా ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. సాధారణ గ్రంథాలయం తరహాలో ఎలాంటి డిపా జిట్లు కట్టాల్సిన పనిలేదు. అంతేకాదు మనకు కావల్సిన పుస్తకాన్ని వెతుకునేందుకు గంటలకు గంటలు సమయాన్ని వృథా చేయాల్సిన పని లేదు. యాప్ ఓపెన్ చేస్తేచాలు కోరిన సమాచారాన్ని క్షణాల్లో చదువుకోవచ్చు.



పాలమూరువాసికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం

- ధ్రువీకరణ పత్రం అందజేసిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం: వివిధ దేశాల కరెన్సీలు, నాణాల సేకరణలో తన ప్రత్యేకతను చాటుకున్న పాలమూరు వాసి కరెంటు ప్రసాద్‌కు తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం లభించింది. 193 దేశాలకు చెందిన కరెన్సీలు, నాణాలతోపాటు, రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన తేదీలను తెలియజేసీ ఇండియన్ కరెన్సీని సైతం సేకరించి తన ప్రత్యేకతను చాటుకొని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ కోసం ప్రతిపాదనలు పంపారు. దీంతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు కరెంటు ప్రసాద్‌కు రికార్డు బుక్‌లో స్థానం కల్పించారు. ఈ మేరకు గురువారం రాత్రి హైదరాబాదులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి తదితరులు తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి అభినందించారు. పాలమూరు వాసికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ స్థానం లభించడం పట్ల విద్యుత్ కార్మికులు, జిల్లా విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు.


మంత్రి జగదీశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న కరెంట్ ప్రసాద్

ఎగ తాళి

- తాళి బంధం తెంపుకుంటున్నారు..
- కుటుంబాల్లో చిచ్చు పెడుతున్న అక్రమ సంబంధాలు
- కట్టుకున్నోన్ని.. కన్నోళ్లను వదిలి అఘాయిత్యాలు..
- చిరు ప్రాయంలోనే చిన్నారులపై ప్రభావం
- మొన్న స్వాతి.. నిన్న జ్యోతి
- హత్యల్లో సినిమాల ప్రభావం

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : ఇటీవల అక్రమ సంబంధాలతో భర్తలను కడతేరుస్తున్న సంఘటనలు పాలమూరు జిల్లాలో ఎక్కువయ్యాయి. ఇలాంటి సంఘటనలతో మహిళా లోకం ఓవైపు తల దించుకుంటూనే ఉంది. అక్కడక్కడ ఇలాంటి సంఘటనలతో ఇబ్బందుల పాలవుతున్నారు.

కట్టుకుని.. కాపురం చేసి..!

జీవితాంతం తోడు.. నీడగా బతుకతామని అగ్నిసాక్షిగా ప్రమాణాలు చేసి ఒక్కటవుతున్న జంటలు మధ్యలోనే తనువు చాలించుకుంటున్నారు. మధ్యలో వచ్చే కొత్త స్నేహితులు.. కట్టుకున్నోన్ని కాటికి పంపేంత లోతుగా అక్రమ సంబంధాలు దారి తీస్తున్నాయి. అక్రమ సంబంధాల నేపంతో భార్యలను హత్య చేసే సంఘటనలు కూడా అనేకం ఉంటున్నాయి. భర్తల చేతిలో హత్యలకు గురవుతున్న మహిళల్లో దాదాపు కేసులన్నీ ఇవే ఉంటున్నాయి. కానీ ఇటీవల కేసులు తారుమారవుతున్నాయి. భార్యభర్తల మధ్య చిచ్చు పెడుతున్న అక్రమ సంబంధాలు హత్యలకు దారి తీస్తున్నాయి. ప్రియుళ్లతో కలిసి భర్తలను హతమారుస్తున్నారు. కొంతమంది భర్తను, పిల్లలను వదిలేసి మధ్యలో వచ్చిన ప్రియుడితో కలిసి వెళ్లిపోతున్నారు. కానీ.. మరికొందరు ఏకంగా భర్తలను పరలోకానికే పంపిస్తున్నారు.

తల్లడిల్లుతున్న పసిప్రాణాలు

అమ్మానాన్న ఒడిలో అల్లారుముద్దుగా ఆడుకోవాల్సిన పసి హృదయాలు తల్లడిల్లుతున్నాయి. అంతే కాదు.. నిందుతుల తల్లిదండ్రులకు సైతం పుట్టెడు శోకాన్ని మిగుల్చుతున్నాయి. నలుగురిలో తలెత్తుకోలేక బతుకలేక పోతున్నారు. ఆయ్యో.. భర్తను చంపింది మీ బిడ్డేనా.. అనే మాటలతో బతికుండగానే చచ్చిపోతున్నారు. ఇక అగ్నిసాక్షిగా ఒక్కటైన జంటకు పుట్టిన పసి హృదయాలు చిన్నతనంలోనే అతిపెద్ద షాక్ తింటున్నారు. నాన్న ఎక్కడున్నాడో తెలియదు.. అమ్మ పోలీసుల మధ్య.. ఉక్కు సంకెళ్లతో ఎందుకుందో తెలిసీ తెలియక తల్లడిల్లుతున్నారు. చిరుప్రాయంలో వృద్ధుల మధ్య పెరుగుతున్నారు. అమ్మానాన్నతో ఉండాల్సిన వారు.. అమ్మమ్మ, నాన్నమ్మో.. తాతయ్యల సంరక్షణలో ఉండాల్సి వస్తోంది.

మొన్న స్వాతి..

ఇటీవల అక్రమ సంబంధాల నేపంతో జరుగుతున్న హత్యలతో ఉమ్మడి పాలమూరు జిల్లా వణికుతోంది. మొన్నటికి మొన్న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన స్వాతి ఉదాంతం రాష్ట్ర స్థాయిలో చర్చకు దారి తీసింది. చాలా హ్యాపీగా సాగిపోతున్న సుధాకర్‌రెడ్డి, స్వాతి కుటుంబంలో రాజేష్ రూపంలో మృత్యువు చేరింది. ఇద్దరు పిల్లలతో సవ్యంగా సాగుతున్న సుధాకర్‌రెడ్డి కాపురంలో రాజేష్ యముడిలా మారిపోయాడు. స్వాతితో ఏర్పడ్డ అక్రమ సంబంధమే అతని ప్రాణాలు తీసింది. అంతేకాకుండా సినిమా తరహాలో సుధాకర్‌రెడ్డి స్థానంలోకి రాజేష్‌ను తీసుకురావాలనే స్వాతి ప్లాన్ బెడిసికొట్టింది. ప్రియుడితో శారీరక సుఖం కోసం భర్త సుధాకర్‌రెడ్డి ప్రాణాలు తీసిన స్వాతి.. 'ఎవడు' సినిమా తరహాలో భర్త స్థానంలోకి రాజేష్‌ను తీసుకువచ్చేందుకు గొప్ప ప్లాన్ వేసింది. పోలీసుల విచారణలో తేలిన ఈ ప్లాన్‌తో అన్ని వర్గాలు నివ్వెరపోయాయి. భర్తను హత్య చేసిన స్వాతి.. హత్యకు సహకరించిన స్వాతి ప్రియుడు రాజేష్ ప్రస్తుతం జైళ్లో ఊచలు లెక్కిస్తున్నారు. కానీ.. స్వాతి పిల్లలు, తల్లిదండ్రులు మాత్రం ఈ లోకానికి తమ ముఖాలు చూపించలేకపోతున్నారు. అమాయకత్వం నిండిన పిల్లలు ఇప్పుడు తల్లిదండ్రులు లేని అనాథలయ్యారు. కనీ పెంచిన తల్లిదండ్రులు.. తమ బిడ్డ అని చెప్పుకునేందుకు కూడా సిగ్గు పడుతున్నారు. కనీసం బెయిల్ పిటీషన్‌కు కూడా ఎవరూ ముందుకు రావడం లేదంటే స్వాతిని ఎంత మేరకు అసహించుకుంటున్నారో అర్థమవుతోంది.

నేడు జ్యోతి..

ఇక తాజాగా జ్యోతి అంశం మళ్లీ చర్చకెక్కింది. గతేడాది అఖరి రోజున ప్రపంచం మొత్తం నిద్రకు దూరంగా ఉండి కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తుంటే.. జ్యోతి మాత్రం తన భర్తను శాశ్వత నిద్రలోకి పంపించింది. పాలమూరు జిల్లా అడ్డాకుల మండలానికి చెందిన నాగరాజు తన భార్య జ్యోతితో కలిసి కర్మాన్ ఘాట్ ప్రాంతానికి వలస వెళ్లాడు. ఐదేండ్ల కిందట వివాహమైన వీరికి ఇద్దరు పిల్లలు. అయితే జ్యోతికి వివాహానికి ముందే నాచారానికి చెందిన కార్తీక్‌తో ప్రేమ వ్యవహారం సాగుతోందని పోలీసుల విచారణలో వెల్లడైంది. ఓ వైపు కార్తీక్‌తో ప్రేమ సాగిస్తూనే.. తల్లిదండ్రుల మందలింపుతో నాగరాజుతో వివాహనం చేసుకున్నది. అయితే వివాహమైన తర్వాత కూడా వీరి ప్రేమ కొనసాగింది. ఫలితంగా అక్రమ సంబంధానికి దారి తీసింది. పాపం.. ఇవేమీ తెలియని నాగరాజు.. ఎప్పటిలాగే గత నెల 30న ప్రియుడు కార్తీక్ కోసం భర్తకు స్పాట్ పెట్టింది. కట్టుకున్నోన్ని కాటికి పంపి ఇష్టపడ్డోడితో ఉండాలనే దుస్సాహసానికి ఒడిగట్టింది. తినే తిండిలో నిద్రమాత్రలు కలిపింది. ఇవేమీ తెలియక తిన్న నాగరాజు నిద్రమత్తులోకి జారుకోగానే.. ప్రియుడికి సమాచారమిచ్చి భర్తను మట్టుబెట్టింది. ఇది డిసెంబర్ 31న వెలుగులోకి వచ్చింది.

అక్రమ సంబంధం కోసమే..

ఇలాంటి కేసులు ఇటీవల ఎక్కువగా నమోదు అవుతున్నాయి. అక్రమ సంబంధాలతో భర్తను భార్య చంపడం.. భార్యను భర్త చంపడం ఇటీవల పెరుగుతున్నాయి. నిండు నూరేండ్లు కలిసి ఉంటామని బాసలు చేసి కట్టిన తాళి బంధం తెగిపోతోంది. జిల్లాలో ఇటీవల సంచలనం సృష్టించిన ఈ రెండు సంఘటనల్లో అక్రమ సంబంధాలే చిచ్చు పెట్టాయి. అర్థికంగా నిలదొక్కుకుని.. కష్టాలు లేకుండా సాగిపోతున్న జీవనం ఒక్కసారిగా జైలు గోడల మధ్యకు పోతోంది. అక్రమ సంబంధాల వ్యవహారంలో పోలీసులు, కోర్టులు ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా.. క్షణిక సుఖం వాటిని లెక్కచేయడం లేదు. మధ్యలో వచ్చిన వారి కోసం జీవితాంతం ఉండే తోడును తెంపేసుకుంటున్నారు.

ప్రియుడు కూడా చంపేస్తే..!

కట్టుకున్నోన్ని కాటికి పంపి ప్రియుడితో కలిసి బతుకుదామనుకునే వారు కూడా హత్యలతో జీవితాన్ని సాగిస్తున్నారు. గతంలో జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీలో ఇలాంటి కేసు నమోదైంది. ఇలాంటి కేసులు చూసినప్పుడైనా.. అక్రమ సంబంధాలతో ఆగమయ్యే వారు మారాలని సూచిస్తున్నారు. ఓ వ్యక్తి వివాహితతో అక్రమ సంబంధం పెట్టుకుని.. ఆమెను హైదరాబాద్ నుంచి జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీకి తీసుకొచ్చి కాపురం పెట్టాడు. అప్పటికే భార్యాపిల్లలున్న సదరు వ్యక్తి.. విజయలక్ష్మి అనే వివాహితతో సహజీవనం చేస్తూ ఇక్కడ కాపురం పెట్టాడు. ఓ చిన్న గొడవతో విజయలక్ష్మిని అతి కిరాతకంగా నరికి చంపాడు. కట్టుకున్నోన్ని వదిలి ప్రియుడ్ని నమ్ముకుని వచ్చిన సదరు వివాహిత ప్రియుడి చేతిలో హత్యకు గురైంది. ఇలాంటి సంఘటనలతోనైనా అక్రమ సంబంధాలకు వెళ్లే పురుషుడైనా.. మహిళకైనా కనివిప్పు కలగాల్సిందే. అగ్నిసాక్షిగా తోడు, నీడగా ఉంటానని బాసలు చేసిన వారు.. అక్రమ సంబంధాలతో జీవితాలను వెళ్లదీయరనే విషయం గ్రహించాల్సిందే. ఎందుకంటే ఇలాంటి వ్యవహారాల్లో కన్నోళ్లు.. బంధువులు కూడా వారిని కనీసం దగ్గరకు తీయరు. అందరినీ.. అన్ని బంధాలను తెంపుకుని పోయిన వారిని చేరదీయాలంటే ఒకింత కష్టమే. లక్షలు ధారపోసి.. వివాహాలు చేసిన తర్వాత అందరినీ వదిలి క్షణిక సుఖం కోసం ప్రియుడ్ని నమ్మి వెళ్లిపోయిన వారు దాదాపుగా మధ్యలోనే తనువు చాలిస్తున్నారు. ఇలాంటి సంఘటనలతో ఇప్పటికైనా కనివిప్పు కలగాలి.

అనాథలను చూస్తున్నాం

రోడ్డుపై అనాథలను చూస్తూ.. ఆయ్యో అంటూ బాధపడుతున్న సంఘటనలు చాలా చూస్తున్నాం. కానీ.. ఇప్పుడు చేజేతులారా వారి పిల్లలను అనాథలను చేస్తున్నారు. అక్రమ సంబంధాల మోజులో కన్న పిల్లలను అనాథలుగా చేయడమే కాకుండా.. కనీపెంచిన తల్లిదండ్రులకు గర్భశోకం మిగుల్చుతున్నారు. కానీ.. ఇప్పుడు వారు కన్నవారే అనాథలుగా మారుతున్నారు. బంధువర్గం మొత్తం వెలివేస్తున్నారు. ఓ స్వాతి, మరో జ్యోతి విషయంలో ఇది తేటతెల్లమైంది. కనీసం కన్నవారు కూడా వారిని కనికరించడం లేదు. తమ పరువు తీశారంటూ వారు బతుకుండగానే.. వారికి పిండాలు పెడుతున్నారు. కానీ.. వారి పిల్లల భవిష్యత్ మాత్రం ఆగమ్యగోచరమే అవుతోంది. హంతకురాలు.. హంతకుడు అనే ముద్ర పడిన తర్వాత పిల్లలు కూడా వారివద్ద ఉండేందుకు ఇష్టపడరు. ఊహ తెలియని వయస్సులో ఏం జరిగినా.. ఊహ తెలిసే సమయానికి తమ తల్లిదండ్రులు చేసిన ఈ ఘనకార్యాలు చరిత్ర పుస్తకాల్లో ఉంటాయి. అవి వారి పిల్లలను వెంటాడుతూనే ఉంటాయి. దారి తప్పిన సంఘటనలు ఇప్పుడు ఊహ తెలియని పిల్లలకు అప్పుడు గుచ్చుకుంటూనే ఉంటాయి.





మార్కెట్‌కు భారీగా వచ్చిన కందులు

భారీగా కంది కొనుగోలు

- ప్రభుత్వ నిర్ణయం భేష్
- ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో 34 మార్కెట్లలో 41వేల క్వింటాళ్ల కంది..
- మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్
- జిల్లా కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం
- నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తే చర్యలు తప్పవు
- పీఏసీఎస్ కోరమోని వెంకటయ్య

మహబూబ్‌నగర్ వ్యవసాయం :కంది కొనుగోలు పట్ల రైతులు ఎలాంటి దిగులు చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం కనీస మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ కోరమోని వెంకటయ్య రైతులకు భరోసానిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కంది కొనుగోలు కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఇతర మార్కెట్ల కన్నా జిల్లా కేంద్రంలో త్వరగా కొనుగోలు చేయడం మద్దతు ధర రూ. 5420 ఉండడం వల్ల ఇతర ప్రాంతాల నుంచి సైతం పెద్ద ఎత్తున కంది ధాన్యం రైతులు తీసుకువచ్చారు. 10 గంటలలోపే మార్కెట్ అంతా కంది ధాన్యంతో నిండిపోవడంతో తక్కువగా ఉన్న అధికారులు నివ్వెర పోయారు. విషయం తెలుసుకున్న చైర్మన్లు అక్కడికి వచ్చి అందరి ధాన్యం సకాలంలో కొనుగోలు చేస్తామని రైతులు దిగాలు చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కేవలం నలుగురు అధికారులు మాత్రమే ఉండడంతో మరో నలుగురిని ఏర్పాటుచేసి ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. ఒకరోజు 3182 బస్తాలు వచ్చాయి. మార్కెట్ ఆవరణలో ఎప్పటికప్పుడు రైతులను చైతన్యం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తే తూకాలు, ధర తదితర విషయాల్లో మోసాలు జరిగే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంస్థలకే విక్రయించాలని సూచించారు. కొందరు రైతులు దేవరకద్ర, నారాయణపేట మార్కెట్ యార్డులను ఇటీవల ఆశ్రయించినా ఫలితం లేకపోవడంతో జిల్లా కేంద్రానికి వచ్చినట్లు పలువురు రైతులు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ కోరమోని వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ పర్యవేక్షించారు. రైతులకు బరోసా ఇచ్చారు. కొంతమంది సిబ్బందిని అధికంగా ఏర్పాటు చేసి కంది ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేగవంతం చేశారు. కొందరు రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించేందుకు ప్రయత్నించగా, ప్రభుత్వ రంగ సంస్థలు కంది కొనుగోలు చేయడంతో ప్రతి ఒక్కరూ నాఫెడ్‌లో విక్రయించడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని సూచించారు.

ఇప్పటి వరకు జిల్లా కేంద్రంలో 13,687 బస్తాలు, గార్లపహాడ్ (కోయిల్‌కొండ)లో 11వేల బస్తాలు, గండీడ్ మార్కెట్ యార్డులో 4500 బస్తాలు వచ్చాయని మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ తెలిపారు.

దళారీలతో మోసపోవద్దు..

రైతులు కందులను నాణ్యత ప్రమాణాలకు లోబడి తీసుకురావాలి. ఎండబెట్టి మట్టి పెడ్డలు లేకుండా చూడాలి. పొట్టు, మట్టి పెడ్డలు లేకుండా శుభ్రంచేయాలి. రైతులు పట్టాదారు పాసుబుక్కు, ఆధార్ జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్‌తోపాటు వీఈఓ, ఏఈఓలతో ధృవీకరణ పత్రం తీసుకురావాలని చైర్మన్ కోరారు. దళారులను విశ్వసిస్తే తూకం, వంటి అనేక విధాలుగా మోసాలకు గురిచేస్తారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలి. రైతులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కోయిల్‌కొండ పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి నవీన్, శ్రీనివాస్‌రెడ్డి, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కంది ధాన్యాన్ని పరిశీలిస్తున్న చైర్మన్లు వెంకటయ్య, రాజేశ్వర్



చిన్నపాటి లోపాలను సరిచేస్తున్న కూలీలు

బుక్.. క్లిక్..!

నెట్టింట్లో గ్రంథాలయాలు



- ఒకే క్లిక్‌తో కోటి పుస్తకాలు కళ్ల ముందు..
- అన్ని రంగాల పుస్తకాలు పూర్తి ఉచితం..
- పాఠకులకు లాభదాయకం..
- ఒక్కసారి డౌన్‌లోడ్ చేస్తే.. ఎప్పుడైనా చదువుకోవచ్చు..
- రూ.వేల ఖరీదు చేసే పుస్తకాలు ఇంటర్నెట్‌లో ప్రత్యక్షం..
- విద్యార్థులకు అందివచ్చిన వరం నేషనల్ డిజిటల్ లైబ్రరీ
- కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఐఐటీ ఖరగ్‌పూర్ సంయుక్త కృషితో..

ధన్వాడ : ఒక పుస్తకం కావాలంటే ఎక్కడో ఉన్న గ్రంథలయానికి పరుగులు పెట్టాల్సిన పని ఇప్పుడు ఇక లేదు. ఇంట్లోను ఫోన్‌లోనో ఇంటర్నెట్ డేటా ఉంటే చాలు ఒక్క క్లిక్‌తో కావాల్సిన పుస్తకాలు కళ్లెదుటే ప్రత్యక్షమవుతున్నాయి. నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఇప్పుడు మన నెట్టింట్లో కోటి పుస్తకాలు కొలువై ఉన్నాయి. ఐఐటీ ఖరగ్‌పూర్ రుపొందించిన డిజిటల్ లైబ్రరీలో ఒకటో తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు అవసరమైన అన్ని పుస్తకాలు రిఫరెన్స్‌తో సహ అందుబాటులో ఉన్నాయి. ఎన్‌డీఎల్ఐఐకేజీపీ ఏసీఐఎన్ అని దానిపై క్లిక్ చేస్తే చాలు కోటి పుస్తకాలతో సిద్ధంగా ఉన్న నేషనల్ డిజిటల్ లైబ్రరీ మన కళ్ల ముందు ప్రత్యక్ష్యం అవుతుంది.

ఇప్పుడంతా ఆన్‌లైన్ మహిమ ఇంట్లో కూర్చోని ఎన్నో పనులు చక్క పెట్టుకోగల్గుతున్నారు. ఈ రోజుల్లో చదువంటే కళాశాలలో, పాఠశాలల ఫీజులే కాదు పుస్తకాల ఖర్చు కూడా వాటి ధరలు చూస్తే గుండె గుబేలు మనాల్సిందే. ప్రధానంగా ఇంజినీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్, ఐఐటీ జేఈఈ, క్యాట్, నీట్, గేట్ ప్రిపరేషన్‌కు వాడే పుస్తకాల ధరలు రూ.వేలల్లో ఉంటున్నాయి. అంతా వ్యయం చేయడానికి రెడీ అయినా ఒక్కోసారి అందుబాటులో ఉండవు. ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపేందుకు కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ ఐఐటీ ఖరంగ్‌పూర్‌తో కలిసి నేషనల్ డిజిటల్ లైబ్రరీని 2016 మే నెలలో తెరమీదకు తీసుకొచ్చింది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ అందుబాటులోకి రావడం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాల, మేనేజ్‌మెంట్, న్యాయశాస్త్ర విద్యార్థులతో పాటు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు అంది వచ్చిన వరమైంది. మారిన కాలమాన పరిస్థితుల్లో అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం ప్రస్తుతం పుస్తకాలు అందుబాటులోకి వచ్చిన ఎన్నో పరిష్కారాలు చూపుతుంది. ఈ-బుక్స్, విద్యార్థులకు, ఉద్యోగార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయి. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత తరగతుల వరకు అన్ని రకాలు పుస్తకాలు నేషనల్ డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయి.

డిజిటల్ రూపు సంతరించుకున్న పుస్తకం..

సమాచారమే సంపాదనగా మారిన తరుణంలో అది ఏ రూపంలో దొరికినా దాన్ని విలువ అనంతం.. అంతటి విలువైన సమాచారం దొరికేది పుస్తకాల్లోనే.. ఒకప్పుడు ఊరూరా వెలిసిన గ్రంథాలయాలు, విద్యాలయాల్లోని గ్రంథాలయాల్లోను ఇవి దొరికేవి. ప్రస్తుతం లైబ్రరీల మనుగడే ప్రశ్నార్థకమైపోయింది. అక్కడక్కడ అందుబాటులో ఉన్న వాటిలో పుస్తకాలు అరకొరే. ఒక్కరు తీసుకెళ్లిన పుస్తకం మన చేతికి రావాలంటే అది మళ్లీ గ్రంథాలయానికి చేరే వరకు వేచి చూడాల్సిందే. ఇలాంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతుంది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ, కాలనుగుణంగా పుస్తకాలు కూడా డిజిటల్ రూపు సంతరించుకుంటున్నాయి. ఐఐటీ ఖరంగ్‌పూర్ ఈ డిజిటల్ గ్రంథాలయంను రూపొందించింది. ఒకటో తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు అవసరమైన పుస్తకాలన్ని ప్రిపరెన్స్ పుస్తకాలతో ఈ డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయి. అయితే వాటిని చదువుకోవడానికి ఇంటర్నెట్ కనెక్షన్ ఉండాలి. వాటిలో ఏ పుస్తకం కావాలన్న డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లోను చదువుకోవచ్చు. వాటికి సంబంధించిన వీడియోలు, ఆడియోలు పొందే అవకాశం ఉంది. పీడీఎఫ్ కాఫీల రూపంలోను బద్రపరుచుకోవచ్చు. ఎన్‌డీఎల్ఐఐటీకేజీపీ ఏసీ, ఐఎన్ అనే లింక్‌పై క్లిక్ చేస్తే చాలు కోటి పుస్తకాలే సిద్ధంగా ఉన్నా నేషనల్ డిజిటల్ లైబ్రరీ మన ముందు ప్రత్యక్ష్యం అవుతుంది.

ప్రపంచంలోని సహిత్యం ఒక్కచోటే...

నేషనల్ డిజిటల్ లైబ్రరీలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన సాహిత్య గ్రంథాలు సైతం అందుబాటులో ఉంచారు. కిడ్స్ రైమ్స్ మొదలు బిగ్ బ్యాగ్ థియరీ వరకు సమస్తం అందులో దొరుకుతాయి. అకాడమిక్ పుస్తకాలు, పోటీ పరీక్షలకు రాసే వారికి ఉపయోగపడే పుస్తకాలు ఉన్నాయి. వివిధ అంశాలపై ప్రముఖ వ్యాసాల నుంచి విద్యార్థుల థీసిస్ వరకు సాధారణ విద్యనుంచి సాంకేతిక చదువుల వరకు చరిత్ర నుంచి తాజా పరిణామాల వరకు ప్రచురణ సాహిత్యం, ఆధునిక సాహిత్యం వరకు ఇలా ప్రతి అంశానికి సంబంధించిన పుస్తకాలను డిజిటలైజ్ చేసి ఈ గ్రంథలయంలో అందుబాటులో ఉంచారు. దేశంలోని పలు విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలు, ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన పుస్తకాలు ఇక్కడ చదువుకోవచ్చు. నేషనల్ రీసెర్చ్ వర్క్, దేశంలోని విద్యా మండలి అనుసరిస్తున్న వివిధ నమూనాలకు సంబంధించిన పుస్తకాలను ఇందు లో పొందుపర్చారు. 70 పైగా భాషల్లోని పుస్తకాలను డిజిటలైజ్ చేశారు. లక్షల మంది ప్రముఖులు రాసిన సుమారు 3లక్షల వ్యాసాలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పలు భాషలకు సంబంధించిన ఆడియో లెక్చర్‌లు, వేలా సంఖ్యలో ఉపన్యాసాలు, వెబ్ కోర్సులకు సంబంధించిన మెటీరియల్, పలు రకాలు నివేదికలు, కోర్టులు వెలువర్చిన ముఖ్యమైన తీర్పులు ఇలా వివిధ స్థాయిల వారికి అవసరమైన ప్రతి అంశాన్ని ఈ లైబ్రరీలో భద్రపరిచారు.

స్మార్ట్ ఫోన్ల కోసం నేషనల్ డిజిటల్ యాప్

స్మార్ట్ ఫోన్ అందుబాటులోకి వచ్చాక ప్రపంచమంతా అరచేతికి వచ్చేసింది. స్మార్ట్‌ఫోనే యూజర్‌ల కోసం నేషనల్ డిజిటల్ యాప్ రూపొందించారు. దీంతో చేతిలో ఒక్క స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు ఏకంగా గ్రంథాలయంను మన వెంట తీసుకెళ్లినట్టే. పుస్తకాలు చదివినా, డౌన్‌లోడ్ చేసుకున్నా ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. సాధారణ గ్రంథాలయం తరహాలో ఎలాంటి డిపా జిట్లు కట్టాల్సిన పనిలేదు. అంతేకాదు మనకు కావల్సిన పుస్తకాన్ని వెతుకునేందుకు గంటలకు గంటలు సమయాన్ని వృథా చేయాల్సిన పని లేదు. యాప్ ఓపెన్ చేస్తేచాలు కోరిన సమాచారాన్ని క్షణాల్లో చదువుకోవచ్చు.



పాలమూరువాసికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం

- ధ్రువీకరణ పత్రం అందజేసిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం: వివిధ దేశాల కరెన్సీలు, నాణాల సేకరణలో తన ప్రత్యేకతను చాటుకున్న పాలమూరు వాసి కరెంటు ప్రసాద్‌కు తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం లభించింది. 193 దేశాలకు చెందిన కరెన్సీలు, నాణాలతోపాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన తేదీలను తెలియజేసే ఇండియన్ కరెన్సీని సైతం సేకరించి తన ప్రత్యేకతను చాటుకొని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ కోసం ప్రతిపాదనలు పంపారు. దీంతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు కరెంటు ప్రసాద్‌కు రికార్డు బుక్‌లో స్థానం కల్పించారు. ఈ మేరుకు గురువారం రాత్రి హైదరాబాదులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి తదితరులు తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ధృవీకరణ పత్రాన్ని అందజేసి అభినందించారు. పాలమూరు వాసికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ స్థానం లభించడం పట్ల విద్యుత్ కార్మికులు, జిల్లా విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు.



మంత్రి జగదీశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న కరెంట్ ప్రసాద్

ఎగతాళి

- తాళి బంధం తెంపుకుంటున్నారు..
- కుటుంబాల్లో చిచ్చు పెడుతున్న అక్రమ సంబంధాలు
- కట్టుకున్నోన్ని.. కన్నోళ్లను వదిలి అఘాయిత్యాలు..
- చిరు ప్రాయంలోనే చిన్నారులపై ప్రభావం
- మొన్న స్వాతి.. నిన్న జ్యోతి
- హత్యల్లో సినిమాల ప్రభావం

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : ఇటీవల అక్రమ సంబంధాలతో భర్తలను కడతేరుస్తున్న సంఘటనలు పాలమూరు జిల్లాలో ఎక్కువయ్యాయి. ఇలాంటి సంఘటనలతో మహిళా లోకం ఓవైపు తల దించుకుంటూనే ఉంది. అక్కడక్కడ ఇలాంటి సంఘటనలతో ఇబ్బందుల పాలవుతున్నారు.

కట్టుకుని.. కాపురం చేసి..!

జీవితాంతం తోడు.. నీడగా బతుకతామని అగ్నిసాక్షిగా ప్రమాణాలు చేసి ఒక్కటవుతున్న జంటలు మధ్యలోనే తనువు చాలించుకుంటున్నారు. మధ్యలో వచ్చే కొత్త స్నేహితులు.. కట్టుకున్నోన్ని కాటికి పంపేంత లోతుగా అక్రమ సంబంధాలు దారి తీస్తున్నాయి. అక్రమ సంబంధాల నేపంతో భార్యలను హత్య చేసే సంఘటనలు కూడా అనేకం ఉంటున్నాయి. భర్తల చేతిలో హత్యలకు గురవుతున్న మహిళల్లో దాదాపు కేసులన్నీ ఇవే ఉంటున్నాయి. కానీ ఇటీవల కేసులు తారుమారవుతున్నాయి. భార్యభర్తల మధ్య చిచ్చు పెడుతున్న అక్రమ సంబంధాలు హత్యలకు దారి తీస్తున్నాయి. ప్రియుళ్లతో కలిసి భర్తలను హతమారుస్తున్నారు. కొంతమంది భర్తను, పిల్లలను వదిలేసి మధ్యలో వచ్చిన ప్రియుడితో కలిసి వెళ్లిపోతున్నారు. కానీ.. మరికొందరు ఏకంగా భర్తలను పరలోకానికే పంపిస్తున్నారు.

తల్లడిల్లుతున్న పసిప్రాణాలు

అమ్మానాన్న ఒడిలో అల్లారుముద్దుగా ఆడుకోవాల్సిన పసి హృదయాలు తల్లడిల్లుతున్నాయి. అంతే కాదు.. నిందుతుల తల్లిదండ్రులకు సైతం పుట్టెడు శోకాన్ని మిగుల్చుతున్నాయి. నలుగురిలో తలెత్తుకోలేక బతుకలేక పోతున్నారు. ఆయ్యో.. భర్తను చంపింది మీ బిడ్డేనా.. అనే మాటలతో బతికుండగానే చచ్చిపోతున్నారు. ఇక అగ్నిసాక్షిగా ఒక్కటైన జంటకు పుట్టిన పసి హృదయాలు చిన్నతనంలోనే అతిపెద్ద షాక్ తింటున్నారు. నాన్న ఎక్కడున్నాడో తెలియదు.. అమ్మ పోలీసుల మధ్య.. ఉక్కు సంకెళ్లతో ఎందుకుందో తెలిసీ తెలియక తల్లడిల్లుతున్నారు. చిరుప్రాయంలో వృద్ధుల మధ్య పెరుగుతున్నారు. అమ్మానాన్నతో ఉండాల్సిన వారు.. అమ్మమ్మ, నాన్నమ్మో.. తాతయ్యల సంరక్షణలో ఉండాల్సి వస్తోంది.

మొన్న స్వాతి..

ఇటీవల అక్రమ సంబంధాల నేపంతో జరుగుతున్న హత్యలతో ఉమ్మడి పాలమూరు జిల్లా వణికుతోంది. మొన్నటికి మొన్న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన స్వాతి ఉదాంతం రాష్ట్ర స్థాయిలో చర్చకు దారి తీసింది. చాలా హ్యాపీగా సాగిపోతున్న సుధాకర్‌రెడ్డి, స్వాతి కుటుంబంలో రాజేష్ రూపంలో మృత్యువు చేరింది. ఇద్దరు పిల్లలతో సవ్యంగా సాగుతున్న సుధాకర్‌రెడ్డి కాపురంలో రాజేష్ యముడిలా మారిపోయాడు. స్వాతితో ఏర్పడ్డ అక్రమ సంబంధమే అతని ప్రాణాలు తీసింది. అంతేకాకుండా సినిమా తరహాలో సుధాకర్‌రెడ్డి స్థానంలోకి రాజేష్‌ను తీసుకురావాలనే స్వాతి ప్లాన్ బెడిసికొట్టింది. ప్రియుడితో శారీరక సుఖం కోసం భర్త సుధాకర్‌రెడ్డి ప్రాణాలు తీసిన స్వాతి.. 'ఎవడు' సినిమా తరహాలో భర్త స్థానంలోకి రాజేష్‌ను తీసుకువచ్చేందుకు గొప్ప ప్లాన్ వేసింది. పోలీసుల విచారణలో తేలిన ఈ ప్లాన్‌తో అన్ని వర్గాలు నివ్వెరపోయాయి. భర్తను హత్య చేసిన స్వాతి.. హత్యకు సహకరించిన స్వాతి ప్రియుడు రాజేష్ ప్రస్తుతం జైళ్లో ఊచలు లెక్కిస్తున్నారు. కానీ.. స్వాతి పిల్లలు, తల్లిదండ్రులు మాత్రం ఈ లోకానికి తమ ముఖాలు చూపించలేకపోతున్నారు. అమాయకత్వం నిండిన పిల్లలు ఇప్పుడు తల్లిదండ్రులు లేని అనాథలయ్యారు. కనీ పెంచిన తల్లిదండ్రులు.. తమ బిడ్డ అని చెప్పుకునేందుకు కూడా సిగ్గు పడుతున్నారు. కనీసం బెయిల్ పిటీషన్‌కు కూడా ఎవరూ ముందుకు రావడం లేదంటే స్వాతిని ఎంత మేరకు అసహించుకుంటున్నారో అర్థమవుతోంది.

నేడు జ్యోతి..

ఇక తాజాగా జ్యోతి అంశం మళ్లీ చర్చకెక్కింది. గతేడాది అఖరి రోజున ప్రపంచం మొత్తం నిద్రకు దూరంగా ఉండి కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తుంటే.. జ్యోతి మాత్రం తన భర్తను శాశ్వత నిద్రలోకి పంపించింది. పాలమూరు జిల్లా అడ్డాకుల మండలానికి చెందిన నాగరాజు తన భార్య జ్యోతితో కలిసి కర్మాన్ ఘాట్ ప్రాంతానికి వలస వెళ్లాడు. ఐదేండ్ల కిందట వివాహమైన వీరికి ఇద్దరు పిల్లలు. అయితే జ్యోతికి వివాహానికి ముందే నాచారానికి చెందిన కార్తీక్‌తో ప్రేమ వ్యవహారం సాగుతోందని పోలీసుల విచారణలో వెల్లడైంది. ఓ వైపు కార్తీక్‌తో ప్రేమ సాగిస్తూనే.. తల్లిదండ్రుల మందలింపుతో నాగరాజుతో వివాహనం చేసుకున్నది. అయితే వివాహమైన తర్వాత కూడా వీరి ప్రేమ కొనసాగింది. ఫలితంగా అక్రమ సంబంధానికి దారి తీసింది. పాపం.. ఇవేమీ తెలియని నాగరాజు.. ఎప్పటిలాగే గత నెల 30న ప్రియుడు కార్తీక్ కోసం భర్తకు స్పాట్ పెట్టింది. కట్టుకున్నోన్ని కాటికి పంపి ఇష్టపడ్డోడితో ఉండాలనే దుస్సాహసానికి ఒడిగట్టింది. తినే తిండిలో నిద్రమాత్రలు కలిపింది. ఇవేమీ తెలియక తిన్న నాగరాజు నిద్రమత్తులోకి జారుకోగానే.. ప్రియుడికి సమాచారమిచ్చి భర్తను మట్టుబెట్టింది. ఇది డిసెంబర్ 31న వెలుగులోకి వచ్చింది.

అక్రమ సంబంధం కోసమే..

ఇలాంటి కేసులు ఇటీవల ఎక్కువగా నమోదు అవుతున్నాయి. అక్రమ సంబంధాలతో భర్తను భార్య చంపడం.. భార్యను భర్త చంపడం ఇటీవల పెరుగుతున్నాయి. నిండు నూరేండ్లు కలిసి ఉంటామని బాసలు చేసి కట్టిన తాళి బంధం తెగిపోతోంది. జిల్లాలో ఇటీవల సంచలనం సృష్టించిన ఈ రెండు సంఘటనల్లో అక్రమ సంబంధాలే చిచ్చు పెట్టాయి. అర్థికంగా నిలదొక్కుకుని.. కష్టాలు లేకుండా సాగిపోతున్న జీవనం ఒక్కసారిగా జైలు గోడల మధ్యకు పోతోంది. అక్రమ సంబంధాల వ్యవహారంలో పోలీసులు, కోర్టులు ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా.. క్షణిక సుఖం వాటిని లెక్కచేయడం లేదు. మధ్యలో వచ్చిన వారి కోసం జీవితాంతం ఉండే తోడును తెంపేసుకుంటున్నారు.

ప్రియుడు కూడా చంపేస్తే..!

కట్టుకున్నోన్ని కాటికి పంపి ప్రియుడితో కలిసి బతుకుదామనుకునే వారు కూడా హత్యలతో జీవితాన్ని సాగిస్తున్నారు. గతంలో జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీలో ఇలాంటి కేసు నమోదైంది. ఇలాంటి కేసులు చూసినప్పుడైనా.. అక్రమ సంబంధాలతో ఆగమయ్యే వారు మారాలని సూచిస్తున్నారు. ఓ వ్యక్తి వివాహితతో అక్రమ సంబంధం పెట్టుకుని.. ఆమెను హైదరాబాద్ నుంచి జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీకి తీసుకొచ్చి కాపురం పెట్టాడు. అప్పటికే భార్యా పిల్లలున్న సదరు వ్యక్తి.. విజయలక్ష్మి అనే వివాహితతో సహజీవనం చేస్తూ ఇక్కడ కాపురం పెట్టాడు. ఓ చిన్న గొడవతో విజయలక్ష్మిని అతి కిరాతకంగా నరికి చంపాడు. కట్టుకున్నోన్ని వదిలి ప్రియుడ్ని నమ్ముకుని వచ్చిన సదరు వివాహిత ప్రియుడి చేతిలో హత్యకు గురైంది. ఇలాంటి సంఘటనలతోనైనా అక్రమ సంబంధాలకు వెళ్లే పురుషుడైనా.. మహిళకైనా కనివిప్పు కలగాల్సిందే. అగ్నిసాక్షిగా తోడు, నీడగా ఉంటానని బాసలు చేసిన వారు.. అక్రమ సంబంధాలతో జీవితాలను వెళ్లదీయరనే విషయం గ్రహించాల్సిందే. ఎందుకంటే ఇలాంటి వ్యవహారాల్లో కన్నోళ్లు.. బంధువులు కూడా వారిని కనీసం దగ్గరకు తీయరు. అందరినీ.. అన్ని బంధాలను తెంపుకుని పోయిన వారిని చేరదీయాలంటే ఒకింత కష్టమే. లక్షలు ధారపోసి.. వివాహాలు చేసిన తర్వాత అందరినీ వదిలి క్షణిక సుఖం కోసం ప్రియుడ్ని నమ్మి వెళ్లిపోయిన వారు దాదాపుగా మధ్యలోనే తనువు చాలిస్తున్నారు. ఇలాంటి సంఘటనలతో ఇప్పటికైనా కనివిప్పు కలగాలి.

అనాథలను చూస్తున్నాం

రోడ్డుపై అనాథలను చూస్తూ.. ఆయ్యో అంటూ బాధపడుతున్న సంఘటనలు చాలా చూస్తున్నాం. కానీ.. ఇప్పుడు చేజేతులారా వారి పిల్లలను అనాథలను చేస్తున్నారు. అక్రమ సంబంధాల మోజులో కన్న పిల్లలను అనాథలుగా చేయడమే కాకుండా.. కనీపెంచిన తల్లిదండ్రులకు గర్భశోకం మిగుల్చుతున్నారు. కానీ.. ఇప్పుడు వారు కన్నవారే అనాథలుగా మారుతున్నారు. బంధువర్గం మొత్తం వెలివేస్తున్నారు. ఓ స్వాతి, మరో జ్యోతి విషయంలో ఇది తేటతెల్లమైంది. కనీసం కన్నవారు కూడా వారిని కనికరించడం లేదు. తమ పరువు తీశారంటూ వారు బతుకుండగానే.. వారికి పిండాలు పెడుతున్నారు. కానీ.. వారి పిల్లల భవిష్యత్ మాత్రం ఆగమ్యగోచరమే అవుతోంది. హంతకురాలు.. హంతకుడు అనే ముద్ర పడిన తర్వాత పిల్లలు కూడా వారివద్ద ఉండేందుకు ఇష్టపడరు. ఊహ తెలియని వయస్సులో ఏం జరిగినా.. ఊహ తెలిసే సమయానికి తమ తల్లిదండ్రులు చేసిన ఈ ఘనకార్యాలు చరిత్ర పుస్తకాల్లో ఉంటాయి. అవి వారి పిల్లలను వెంటాడుతూనే ఉంటాయి. దారి తప్పిన సంఘటనలు ఇప్పుడు ఊహ తెలియని పిల్లలకు అప్పుడు గుచ్చుకుంటూనే ఉంటాయి.







What is dimensional analysis?

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

P. Sreenivas
Physics Sr.Faculty,
Hyderabad
9700724464



Long Answer Questions

Continue from Dec 24th **Senior inter**

10) State basic postulates of Bohr's model of Hydrogen atom & hence derive an expression for the radius or orbit and the energy of orbital electron in a hydrogen action.

A) **BOHR'S POSTULATES: -**

→ Electron can revolve around the nucleus in certain orbits called stationery orbits. And the coulombs force of attraction between electron and positively charged nucleus provides necessary centripetal force $\frac{K(Ze)(e)}{r^2} = \frac{my^2}{r}$

→ The angular momentum of the electron is equal to integral multiple of $\frac{h}{2\pi}$ i.e., mvr = $\frac{nh}{2\pi}$, where n – 1, 2, 3, ... principle quantum numbers.

→ Electrons in the stationary orbits have a definite amount of energy which equals to the total energy of the electron in that orbit. So, they revolve without radiating energy

→ Energy is radiated or absorbed when an electron jumps from one stationery orbit to another stationery orbit. This energy is equal to the energy difference between these two orbits and emitted or absorbed as one quantum of radiation of frequency (v) given by planck's equation

$E_2 - E_1 = hv \Rightarrow E_2 - E_1 = hv = \frac{hc}{\lambda}$

This frequency is called Bohr's frequency condition or Bohr's frequency

RADIUS OF BOHR'S ORBIT: When mass of the nucleus is large compared to revolving electron then electron revolues around the nucleus in circular orbit. According to first postulate $\frac{K(Ze)(e)}{r^2} = \frac{mY^2}{r}$ ------- ⍰

According to 2nd postulate $mvr = \frac{nh}{2\pi} (OR)\ V = \frac{NH}{2\pi MR}$ ---- ⍰

After solving equations r= $\frac{n^2h^2}{4\pi^2KZe^2m}$

For nth orbit $r_n = \left[\frac{n^2}{4\pi^2Kme^2}\right]\frac{n^2}{z}$ ----------- ⍰

→ For hydrogen atom z = 1, radius of the 1st orbit
$r_1 = 0.529 \times 10^{-10}$ m ≙ $0.53\ A^o$

This value is called Bohr's radius & orbit is called Bohr's orbit

→ In general radius of nth orbit of a hydrogen like atom is given by $r_n = 0.53 \times \frac{n^2}{z}\ A^o$

ENERGY OF ELECTRON IN THE ORBIT: The kinetic energy of electron revolving round the nucleus in nth orbit is given by

$K_n = \frac{1}{2}mv^2 = \frac{2\pi^2K^2e^4m}{n^2} \cdot \frac{z^2}{n^2}$ ---------- ⍰ $\therefore K_n \alpha \frac{z^2}{n^2}$

→ If the reference level is at infinite then electrostatic P.E. is given by $U_n = \frac{-K(Ze)(e)}{r_n} = -Ke^2\left[\frac{4\pi^2KMZe^2}{n^2h^2}\right]$

$\therefore U_n = \frac{-4\pi^2K^2e^2M}{h^2}\left(\frac{Z^2}{n^2}\right)$ ------ ⍰

Total energy of the $E_n = K_n + U_n = \frac{-2\pi^2K^2mz^2e^4}{n^2n^2}$ in the nth orbit En = $\frac{-2\pi^2K^2e^4m}{n^2}\left(\frac{z^2}{n^2}\right)$ ....⍰

Above equation can be simplified as $En = -13.6\ \frac{z^2}{n^2} ev$


→ When -13.6 ev in the T.E. of the e- in the ground state of an Hydrogen atom

∴ P.E . : K.E.: T.E = - 2:1:-1.

11) Explain the principle and working of a nuclear reactor with the help of a diagram

A) **NUCLEAR REACTOR: -** A nuclear reactor is a device in which nuclear fission can be carried out through sustained & a controlled chain reaction. By making use of Uranium as a fuel, the products such as neutrons, Radio isotopes & heat energy are produced.

Construction: A nuclear reactor consists of thick blocks of carbon surrounded by thick absorbing walls of concrete as in fig



→ The other parts of the nuclear reactor are as follows

1) **Nuclear Fuel: -**
The fissionable material used in the reactor is called nuclear fuel. The nuclear fuels used are natural Uranium, enriched uranium platinum U – 233

2) **Moderator:** Moderators are used to slow down the fast moving neutrons those participate in fission process. Heavy water, graphite are used as moderators.

3) **Control Rods: -** Control rods absorb the neutrons and control the chain reaction. Cadmium & boron are used as control rods.

4) **Coolant**: -The heat generated in fuel elements is removed by using suitable coolant to flow around them. The coolants used are water, molten sodium etc.

5) **Protective Shield: -** Nuclear radiations are harmful for human body. To protect from these radiations thick walls of cement, concrete & lead is provided around the reactor. This is called shielding.

Working of Reactor: - Uranium fuel rods are placed in the aluminum cylinders which are separated by some distance. The graphite moderator is placed in between the fuel cylinder. When a few ^{235}U nuclei undergo fission, fast neutrons are liberated. These neutrons pass through graphite moderator, it slows down the fast moving neutrons. These are captured by U^{235} to carry out chain reaction the heat generated is used for heating water & produce steam. This steam is made to rotate turbines and generate electricity

Uses:
i) To generate electric power
ii) To produce nuclear fuel plutonium – 239 & other Radioactive materials

INTER SPECIAL PHYSICS

12) What is radioactivity? State the law of radioactive decay, show that radioactive decay is exponential in nature.

A) **Radio – Activity: -** It is a nuclear phenomenon in which an unstable nucleus disintegrate spontaneously by emitting α, β, γ rays is called Radio – activity.

Law of Radioactivity Decay: -
The no of nuclei decaying per unit time at any instant is directly proportional to the number of nuclei (N) present at that instant & is independent of the external physical conditions like temperature, pressure, chemical composition etc.

Explanation: -

→ Let N be the number of radioactive atoms present at a time t & N_o is the initial no of radioactive nuclei

→ Let d_N atoms disintegrates in time dt according to the law of radioactive decay $\frac{dN}{dt} \alpha\ N \Rightarrow \frac{dN}{dt} = -\lambda N$ ------ ⍰

Where λ - proportionality constant & is called decay constant (or) disintegration constant

→ -ve sign indicates that as time increased N decreases

$\frac{dN}{N} = -\lambda dt$ I.O.B.S

Log_e N = - λt + C, C – constant of integration


At time t = 0, N = N_o

We get $\log_e N_o$ = e

$\log_e$ N = - λt + $\log_e N_o$

$\log_e$ N - $\log_e N_o$ = - λt

$log_e\left(\frac{N}{N_o}\right) = -\lambda t$ ∴N = $N_o\ e^{-\lambda t}$



→ Above equation is known as the decay law. It is an exponential law

Very Short Answers

1. PHYSICAL WORLD **Junior inter**

1) What is Physics?
A) i) Physics deals with the study of the basis laws of nature and their manifestation in different phenomena
ii) The basic laws of physics are universal and apply in widely different context and conditions

2) What is discovery of C.V. Raman?
A) Sir C.V. Raman discovered Raman effect scattering of light by molecules is known as Raman effect

3) Which of the following has symmetry
a) Acceleration due to gravity (b) law of gravitation
A) a) Acceleration due to gravity is symmetry
b) Law of gravitation is symmetry

4) What is contribution of S. Chadra Sekhar to Physics?
A) Chadra Sekhar limit structure and evolution of stars i.e. Chadra sekhar limt = 1.4 times of mass of sun

5) What are the fundamental forces in nature?
A) They are four fundamental forces in nature
1) The Gravitational force
2) The Electromagnetic force
3) The strong nuclear force and
4) The weak nuclear force

2. UNITS AND MEASUREMENTS

1) Distinguish between Accuracy and Precision?
A)

Accuracy	Precision
1) The degree of closeness of a measured value to its true value is accuracy	1) The degree of closeness among several measured value is precision
2) It depends on the errors	2) Precision depends on the least count of the measuring instrument

2) What are the different types of errors that can occur in a measurement?
A) Mainly they are three types of errors
1) Systematic errors
2) Random errors 3) Gross erros

3) Distinguish between fundamental units and derived units?
A) Fundamental units: - The units of the fundamental physical quantities are called "Fundamental units".
Ex: - Meter, Kilogram, Second etc

4) Express unified atomic mass unit in Kg?
A) 1 unified atomic mass unit = 1 amu = $\frac{1}{12}$ of the mass of carbon 12 atom. 1 amu = 1.66×10^{-27} Kg.

5) What is dimensional analysis?
A) The analysis in which a physical quantity is represented as mathematical powers of fundamental physical quantities is called the dimensional analysis
Ex: - [Force] = mLT^{-2}

6) The velocity of a body is given by V = At^2 + Bt + C if V and t are expressed in SI, what are the units of A, B and C ?
A) Here V = At^2 + Bt + C according to principle of Homogeneity
[V] = [At^2] = [Bt] = [C]
[V] = [At^2] ⇒ LT^{-1}
LT^{-1} = [A].T^2 ⇒ [A] = LT^{-3}
So, unit of A is ms^{-3} similarly
And [V] = [C] ⇒ [C] = LT^{-1} so unit of C is ms^{-1}

7) State the number of significant figures in the following
a) 6729 b) 0.024 c) 0.08240 d) 6.032 e) 4.57 x 10^8
A) a) 6729 contains four significant figures
b) 0.024 contains only two significant figures
c) 0.08240 contains four significant figures
d) 6.032 contains four significant figures
e) 4.57 x 10^8 contains three significant figures

8) How can systematic errors be minimized or eliminated?
A) By improving experimental techniques, selecting better instruments

9) The error in measurement of radius of a sphere is 1% What is the error in the measurement of volume?
A) Given
Volume of sphere
(v) = $\frac{4}{3}\pi r^3$ i.e $v\ \propto\ r^3$

$\Rightarrow \frac{\Delta v}{v} = 3\left(\frac{\Delta r}{r}\right)$

$\therefore \frac{\Delta v}{v} \times 100 = 3\left(\frac{\Delta r}{r} \times 100\right)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3(1\%)$

$\Rightarrow \frac{\Delta v}{v} \times 100 = 3\%$

10) The parentage error in the mass and speed are 2% and 3% respectively. What is the maximum error in kinetic energy calculate using these quantities.
A) Given:-
$\frac{\Delta m}{m} \times 100 = 2\%$
$\frac{\Delta v}{v} \times 100 = 3\%$
But K.E = $\frac{1}{2}mv^2$
i.e, K.E $\alpha\ mv^2$
$\Rightarrow \frac{\Delta KE}{KE} \times 100$
$\Rightarrow \frac{\Delta m}{m} \times 100 + 2\frac{\Delta v}{v} \times 100$

3. MOTION IN A STRAIGHT LINE

1) The states of motion are relative explain?
A) Motion is relative a person standing in a moving bus is at rest with respect to bus and is in motion with respect to observer.

2) How is the average velocity different from instantaneous velocity?
A) Average velocity is defined as the ratio of total displacement to the total time.
Velocity of a particle at a particular instant of time is known as instantaneous velocity.
Incase of uniform motion instantaneous velocity = average velocity

3) Give an example where the velocity of an object is zero but the acceleration is not zero?
A) For a body vertically projected, it reaches maximum height velocity v = 0, acceleration due to gravity 'g' acts on it.

4) A vehicle travels half the distance 'L' with speed v_1 and the other half with speed v_2 . what is the average velocity?
A) Average speed = $\frac{Total\ distance}{Total\ time}$

$s_1 = \frac{L}{2}; t_1 = \frac{L}{2v_1}$
$s_2 = \frac{L}{2}; t_2 = \frac{L}{2v_2}$

$(v) = \frac{\frac{L}{2}+\frac{L}{2}}{\frac{L}{2v_1}+\frac{L}{2v_2}} = \frac{\frac{2L}{2}}{\frac{L}{2}\left[\frac{1}{v_1}+\frac{1}{v_2}\right]}$

$[v] = \frac{2}{\left[\frac{v_1+v_2}{v_1v_2}\right]}$

$\boxed{[v] = \frac{2v_1v_2}{v_1+v_2}}$


4. MOTION IN A PLANE

1) The vertical component of a vector is equal to its horizontal component. What is the angle made by the vector with x-axis?
A) Let the vector is $\bar{A}$
Vertical component of $\bar{A}$ = A sinθ
Horizontal component of $\bar{A}$ = A cosθ
When θ is the angle with x -axis
Given A sinθ = A cos θ
$\Rightarrow \frac{\sin\theta}{\cos\theta} = 1 \Rightarrow Tan\theta = 1$
$\therefore \boxed{\theta = 45}$

2) A vector $\bar{v}$ makes an angle with the horizontal the vector is rotated through an angle α. Does this rotation change the vector $\bar{v}$?
A) Magnitude remains constant direction changes for any value of α other than 2Tv, 4Tv, 6Tv......

3) Two forces of magnitude 3 units and 5 units acts at 60° with each other what is the magnitude of their resultant?
A) Given $|P| = 3\ |\bar{Q}| = 5, Q = 60^o$
Magnitude of resultant
R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\ cos\theta}$
R = $\sqrt{3^2 + 5^2 + 2.3.5\ cos60}$
R = ≠ units

4) $\bar{A} = i + j$ what is the angle between the vectors and x - axis
A) $\bar{A} = i + j$
If α is the angle made with x - axis



Tanα = $\frac{AY}{AX}$ = 1 $\boxed{\alpha = 45^o}$

5) If $\bar{P} = 2i + 4j + 14K$ and $\bar{Q} = 4i + 4j + 10K$. Find the magnitude of $\bar{P} + \bar{Q}$?
A) $\bar{P} + \bar{Q} = (Q + 4)i + (4 + 4)j + (10 + 14)K$
$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$
Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$
= $\sqrt{36 + 64 + 576}$
= $\sqrt{676}$
= 26 units

6) Can vector of magnitude zero have non zero components?
A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,
If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is
$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

7) What is the acceleration of a projectile at the top of its trajectory ?
A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g) .

8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?
A) Let $|\bar{P}| = 7\ \ |\bar{Q}| = 24$
Given , angle between $\bar{P}$ and $\bar{Q}$, $\theta = 90^o$
Magnitude of their resultant,
R = $\sqrt{P^2 + Q^2 + 2PQcos\theta}$
R = $\sqrt{7^2 + 24^2 + 2 \cdot 7 \cdot 24cos90^0}$
R = $\sqrt{625}$
R = 25 units

రైల్వేట్రాక్ మరమ్మతు షురూ

- టీటీగుట్ట గేటు వద్ద భూమిలోకి కూరుకుపోయిన రైల్వే ట్రాక్
- మూడు రోజులపాటు టీటీగుట్ట రైల్వే గేటు మూసివేత
- బోయపల్లి గేటు గుండా ట్రాఫిక్ మళ్లింపు



రైల్వే ట్రాక్‌కు మరమ్మతు చేస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ : జిల్లాకేంద్రంలోని టీడీ గుట్ట రైల్వేగేటు వద్ద ట్రాక్ మరమ్మతు పనులను సంబంధిత అధికారులు చేపట్టారు. గేటువద్ద ట్రాక్ కూరుకుపోవడంతో రైల్వే రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రహించిన రైల్వే అధికారులు మరమ్మతులను ప్రారంభించారు. శుక్రవారం నుంచి 3 రోజుల వరకు టీటీగుట్ట రైల్వే గేటును మూసి వేయనున్నారు. ట్రాక్ మరమ్మతు పనులను రైల్వే ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది వేగవంతంగా నిర్వహిస్తున్నారు. కేవలం రాత్రి పూట మాత్రమే మరమ్మతులు చేసి ఉదయం పూట యథావిధిగా రాకపోకలను కొనసాగిస్తున్నారు. కాగా, శుక్రవారం రైల్వేగేట్‌ను బంద్ చేయడంతో వాహనదారులు పట్టణంలోని బోయపల్లి గేటు నుంచి వెళ్తున్నారు. దీంతో కొంత ఇబ్బందికి గురవుతున్నారు. రైల్వే అధికారులు గేటు మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు నాగార్జున తేజ



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ : కర్ణాటక రాష్ట్రం విజయ్‌పూర్‌లో శనివారం నుంచి ఈనెల 12 వరకు జరగనున్న జాతీయ స్థాయి సీనియర్ వాలీబాల్ టోర్నీలో పాల్గొనే రాష్ట్ర బాలుర జట్టుకు మహబూబ్‌నగర్ గ్రామర్ స్కూల్ విద్యార్థి నాగార్జున తేజ ఎంపికయ్యారు. శుక్రవారం స్కూల్ ప్రిన్సిపాల్ శాంత విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు స్కూల్ విద్యార్థి ఎంపిక కావడం ఆనందంగా ఉందని, జాతీయస్థాయి టోర్నీలో ప్రతిభకనబర్చి రాష్ట్ర జట్టు విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పీఈటీలు జీయావుద్దీన్, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీలు ప్రాథమిక వైద్యమే అందించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ వైద్యవిభాగం : గ్రామీణ వైద్యసేవకులు కేవలం ప్రాథమిక వైద్య చికిత్సలే చేయాలని, అనవసరమైన వైద్యం అందించి అక్రమాలకు పాల్పడవద్దని డాక్టర్ రజినీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గ్రామీణ వైద్యసేవకుల సంఘం సర్వసభ్య సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన జరిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడంతోపాటు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు డాక్టర్ అనే పదాన్ని వాడవద్దని, క్లీనిక్ హాస్పిటల్ అనే బోర్డులు పెట్టవద్దని కోరారు. జిల్లా మాస్ మీడియా అధికారి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం అక్రమంగా అబార్షన్లు, కాన్పులు చేసిన ఆర్‌ఎంపీలపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని, పరిధిని మించితే క్రిమినల్ కేసులు నమోదు అవుతాయన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు టి. రమేష్, రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, శ్రీ శ్రావణి దవాఖాన డైరెక్టర్, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, సందీప్, సాయికుమార్ ఉన్నారు.

సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యుల సేవ అభినందనీయం

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తునన్న కార్యక్రమాలు అభినందనీయంగా ఉన్నాయని జిల్లా జైలు సూపరింటెండెంట్ శివకుమార్, ఐసీడీఎస్ పీడీ శంకరాచారి అభిప్రాయపడ్డారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రామకృష్ణ సేవా సమితి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి వారు హాజరై ప్రసంగించారు.ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణికి వచ్చే ప్రజలకు ఉచితంగా భోజన వసతి కల్పించడంతోపాటు వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, అనాథలకు దుస్తులు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటీవల రెడ్‌క్రాస్ ఫోరం ట్రెజరర్‌గా ఎంపికైన సీనియర్ సీటిజన్స్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావుతోపాటు, వారిని ఫోరం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు నాగభూషణం, సురేష్‌బాబు, పాండురంగయ్య, నారాయణరావు, సూర్యనారాయణ, నర్సింహారావు, జయరామ్, సుభాష్, రాజసింహుడు, నర్సింహులు, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలి

- ఎస్సెస్సీ ఫలితాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి
- గణిత ఫోరం టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతి ప్రదానోత్సవంలో డీఆర్వో, డీఈవో



విజేతలకు బహుమతులను అందజేసిన దృశ్యం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : గణితంలో రాణించే విద్యార్థులందరూ మిగతా సబ్జెక్టులలో సులభంగా రాణించగలుగుతారని, ప్రతి విద్యార్థి గణితంపై పట్టు సాధించాలని డీఆర్వో వెంకటేశ్వర్లు , డీఈవో సోమిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఇటీవల గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణితఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఆర్‌వీఎం సమావేశ మందిరంలో బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డీఆర్వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గణితం అంటే తనకు కూడా భయం ఉండేదని, ఒకసారి పరీక్షలో కూడా తప్పానని తెలిపారు. తర్వాత పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి రాగలిగానన్నారు. విద్యార్థులలో గణితం పట్ల భయాందోళనలను తొలగించి సులభంగా అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలన్నారు. గణితంపట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించేందుకు వీలుగా గణితం ఫోరం సభ్యులు విద్యార్థులకు పోటీలను నిర్వహించడంతోపాటు ప్రత్యేక తరగతులను కూడా తీసుకోవాలన్నారు. డీఈవో సోమిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అనేక సబ్జెక్టుల ఫోరాలు ఉండడం అభినందనీయమన్నారు. గణిత ఫోరం సభ్యులు విద్యార్థులకు పోటీ పరీక్షలను నిర్వహించడంతోపాటు గణితం పట్ల ఉన్న భయాందోళనలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే 10వ తరగతి పరీక్షలో గణితంలో అత్యధిక ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం డీసీఈబీ కార్యదర్శి వెంకటేశ్వర్‌గౌడ్, జీహెచ్‌ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, గణితఫోరం జిల్లా అధ్యక్షుడు అప్పారావు, గణిత ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు సూర్యనారాయణ, రామకృష్ణ సేవా సమితి రాజమల్లేష్, సెక్టోరియల్ అధికారులు హేమచంద్రుడు, చంద్రశేఖర్ తదితరులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంలు వెంకట్రాములు, ప్రభాకర్, శంకరయ్య, గణిత ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, కోశాధికారి గోవర్దన్, రవిశంకర్, శోభారాణి, నివేదిత, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్, ఫూలేలను ఆదర్శంగా తీసుకోవాలి



రథయాత్రను ప్రారంభిస్తున్న వీసీ రాజారత్నం

పాలమూరు యూనివర్సిటీ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్, మహాత్మా జ్యోతిభాపూలేలను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని పాలమూరు విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ రాజారత్నం అన్నారు. పీయూ నుంచి చేపట్టిన పూలే, అంబేద్కర్ జాతర రథయాత్రను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ తెలియజేందుకు రథయాత్రను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు ఈ యాత్ర చేరుతుందని తెలిపారు. మహాత్ముల జీవిత ఆశయాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. అంబేద్కర్, జ్యోతిబాపూలేలు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని వివరించారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జాతర అధ్యక్షుడు సుధాకర్, టీఆర్‌ఎస్‌వీ జిల్లా కోకన్వీనర్ కుర్వ పల్లయ్య, నవీన్‌రాజు, ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్షుడు ఆంజనేయులు, ఆయా విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకోవాలి

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : పట్టుదల, స్వయం కృషితో ముందుకు సాగితేనే అనుకున్న లక్ష్యం సాధ్యమవుతుందని జిల్లా బీసీ సంక్షేమాధికారి విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలికల కళాశాల వసతిగృహం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్యాంశంలో ప్రతి విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆర్థమెటిక్‌లో మంచి నైపుణ్యాన్ని కలిగి ఉంటే భవిష్యత్తులో పోటీ పరీక్షలను సునాయసంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థినులకు ప్రత్యేక శిక్షకుల ద్వారా పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సహాయ బీసీ అభివృద్ధి శాఖాధికారి కృష్ణమాచారి, స్టడీ సర్కిల్ సిబ్బంది మహేష్, అధ్యాపకులు ఎం. శివశంకర్, హాస్టల్ అధికారి బందెమ్మ తదితరులు ఉన్నారు.

బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలి


మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ : బీజేపీ ప్రభుత్వం మైనార్టీ సోదరులకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేసి వారిపై ఉన్న ప్రేమను నిరూపించుకోవాలని డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను పాటించాలని, కావాల్సి వస్తే కొన్ని సవరణలు చేయాలని పేర్కొన్నారు. అనవసరంగా కాంగ్రెస్ పార్టీపై బురదజల్లడానికి బీజేపీ ప్రయత్నిస్తుందని తెలిపారు. గతంలో జరిగిన యూపీ ఎన్నికల్లో ముస్లిం సోదరులకు బీజేపీ ఒక్క ఎంపీ టికెట్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. అనవసరంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మను కాల్చడం సరికాదన్నారు. బీజేపీ పార్టీకి చేతనైతే సెలక్షన్ కమిటీతో అన్ని పార్టీలను పిలిచి అఖిలపక్షం సమావేశం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కట్టా రవికిషన్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జహీర్ అక్తర్, డీసీసీ ప్రచార కార్యదర్శి సీజే బెనహర్ ఉన్నారు.

నేడు కేజీబీవీ స్పోర్ట్స్ అకాడమీ చాంపియన్‌షిప్

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ : జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ మైదానంలో కేజీబీవీ స్పోర్ట్స్ అకాడమీ చాంపియన్‌షిప్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు డీవైఎస్‌వో సత్యవాణి తెలిపారు. శుక్రవారం ఆమె 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడుతూ జిల్లాలోని 5 కేజీబీవీ స్పోర్ట్స్ అకాడమీలను జిల్లా కలెక్టర్ సహకారంతో ఏర్పాటు చేసి బాలికలకు క్రీడా పోటీల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. గత నవంబర్ 20న స్పోర్ట్స్ అకాడమీలను ప్రారంభించామని, ప్రస్తుతం ప్రాథమిక శిక్షణ అందజేస్తున్నామన్నారు. ఒక్కో అకాడమీలో 30 మందిని టోర్నీకి ఎంపిక చేశామని, మొత్తం 150 మంది విద్యార్థినులకు అకాడమీలో శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా టోర్నీ అకాడమీ విద్యార్థినులకు నిర్వహించే టోర్నీలో 100, 200, 800 పరుగు పందెం తదితర అంశాల్లో పోటీలు నిర్వహించి మార్కులు కేటాయిస్తామని తెలిపారు. ఓవరాల్ చాంపియన్‌షిప్‌తోపాటు రన్నర్ బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ టోర్నీతో విద్యార్థినుల నైపుణ్యం వెలుగులోకి వస్తుందని తెలిపారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్ | శాంతి 70 ఎంఎం - నారాయణగూడ | SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ - అత్తాపూర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
ASIAN M CUBE - అత్తాపూర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN లక్ష్మీకళ -మూసాపేట్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
Cinetown సినీటౌన్ - మియాపూర్
TIVOLI టివోలి - సికింద్రాబాద్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

స్వచ్ఛభారత్ తెలంగాణ సభలకు తరలిన క్రైస్తవులు



మహాసభలకు బయలుదేరుతున్న క్రైస్తవులు

చిన్నచింతకుంట: స్వచ్ఛభారత్ తెలంగాణ సభలకు దళిత క్రైస్తవులు, పాస్టర్లు, కౌన్సిల్ నాయకులు ఉమ్మడి జిల్లాల నుంచి అధికసంఖ్యలో కదిలినట్లు ఉమ్మడి జిల్లాల దళిత క్రైస్తవుల అధ్యక్షుడు జీజీ పౌలు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంబీ సియోను చర్చి ఆవరణలో ఉమ్మడి జిల్లాలనుంచే వచ్చే వాహనాలు ఆపి రెవ. ఎస్.హైజక్ స్వచ్ఛభారత్ తెలంగాణ సభలకు బయలుదేరుతున్న వారి కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేసి పంపినట్లు తెలిపారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రైస్తవ మహాసభలకు ముఖ్యవక్తగా అమెరికా బిల్లీగ్రాహం కుమార్తె హన గ్రేస్ వస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళితక్రైస్తవులు స్వచ్ఛభారత్ తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యులమౌతమని అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగపాణి, జోషప్, శ్యాంసోన్, మోష, ప్రకాశం, సుదర్శన్, బి. మోష, నెల్సన్, ఆయా గ్రామాల పాస్టర్లు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ

మూసాపేట: మండలంలోని జానంపేట గ్రామంలో గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టె అభివృద్ధి పనులు, వాటిలో తీసుకోవాల్సిన జాగ్రతలు, గ్రామ జ్యోతి కమిటీ సభ్యుల భాగస్వామ్యం, కమిటీ విధి విధానాలను తెలియజేప్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు నక్క శిరీష తదితరులు పాల్గొన్నారు.

కల్యాణకట్ట కార్యవర్గం ఎన్నిక

చిన్నచింతకుంట: మండలంలోని కురుమూర్తి దేవస్థానం ఆవరణలో శుక్రవారం ఉమ్మడి జిల్లాల నాయీ బ్రహ్మణులు నూతన కల్యాణకట్ట కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాంబశివన్న (కురుమూర్తి), ఉపాధ్యాక్షులుగా మన్నెం కొండ, వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర (జమ్మి చేడు), కోశాధికారి వెంకట్‌లతో పాటు సభ్యులుగా సత్యనారాయణ, సింగోటం, నాగరాజు, రాఘవేంద్ర, బాలకృష్ణ, ప్రసాద్, రమేష్‌లను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. అంతకు ముందు ఉమ్మడి జిల్లాల సమావేశం నిర్వహించి కల్యాణ కట్ట నాయకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నేడు ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం

నారాయణపేట టౌన్ : డివిజన్ ఎంప్లాయిస్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, నవోదయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పట్టణంలోని సిటిజన్స్ క్లబ్ ఆవరణలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్రాములు, కార్యదర్శి క్రిష్ణభగవాన్‌లు తెలిపారు. పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వహకులు కోరారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
TIVOLI టివోళి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
ASIAN RADHIKA రాధిక - కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మీ కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్– సూర్యాపేట్
వెంకటేశ్వర – కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల–సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN RADHIKA రాధిక - కాప్రా
TIVOLI టివోళి - సికింద్రాబాద్
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
ASIAN M CUBE - అత్తాపూర్
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
Cinetown MIYAPUR సినీటౌన్ – మియాపూర్
శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

మిడ్జిల్‌లో..
టీడీపీ ఖాళీ

- టీడీపీ,కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లోకి పలువురు
- కారెక్కిన ముఖ్య కార్యకర్తలు,నాయకులు
- టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నింపిన సభ
- పట్టుబిగించే దిశగా టీఆర్ఎస్ నాయకత్వం



మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

జడ్చర్ల, నమస్తేతెలంగాణ/మిడ్జిల్: మిడ్జిల్, ఊర్కొండ మండలాల్లో టీడీపీ ఖాళీ అయ్యింది. శుక్రవారం మిడ్జిల్ కేంద్రంలో జరిగిన టీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో టీడీపీకి చెందిన ముఖ్య నాయకులతో పాటు ప్రతి పక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఇందులో భాగంగానే ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి సుమారు 10 వేల మంది టీఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చారు. మునుపెన్నడు లేనంతగా అధికార టీఆర్ఎస్ పార్టీ సభ విజయవంతం కావడం పట్ల ఆ పార్టీ శ్రేణులు ఆనందోత్సవాల సందడి చేస్తున్నారు. సాయిచంద్ కళా బృందం చేసిన ఆట, పాటకు కార్యకర్తల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. ఇందులో భాగంగానే వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, సీనియర్ నాయకులు సైతం మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. సుమారు వెయ్యికి పైగానే చేరికలు ఉంటాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి గులాబీ గూటికి చేరుకున్న నేతల తరహాలోనే తాజాగా మరికొంత మంది చేరారు. దీంతో పార్టీ భవిష్యత్తుపై ధీమాను వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు పార్టీని అట్టిపెట్టుకుని ఉన్న మండల సీనియర్ నాయకులు, మాజీ అధ్యక్షుడు చల్మారెడ్డితో పాటు అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, వాడ్యాల సర్పంచ్ యాదమ్మ, యాదయ్య, కొత్తూరు మాజీ ఎంపీటీసీ పద్మ, సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, బాలమణితో పాటు అనేక మంది పార్టీ సీనియర్ నాయకులు టీడీపీకి గుడ్‌బై చెప్పారు.

ఆకట్టుకున్న ర్యాలీ

రాణిపేట నుంచి మండల కేంద్రం వరకు సుమారు 10 కిమీ పొడవున చేపట్టిన టీఆర్ఎస్ కార్యకర్తల బైక్‌ర్యాలీ నేతలను ఉత్సాహపరిచింది. అనంతరం మండల కేంద్రంలో కురువ యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ భవనానికి శంకుస్థాపన చేశారు. దీంతో పాటు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ,గాంధీ విగ్రహాలకు మంత్రి లక్ష్మారెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

అభివృద్ధికి చేయూతనివ్వండి

మిడ్జిల్, ఊర్కొండ మండల అభివృద్ధికి కార్యకర్తలతో పాటు నాయకులు, అన్ని రాజకీయ పక్షాల నేతలు తమకు సహకారం అందివ్వాలని మంత్రి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. పార్టీలు వేరైన,అభివృద్ధి ఒక్కటే నినాదంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా టీడీపీ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు టీఆఎస్‌లో చేరడం అభినందనీయమన్నారు. ఈ మేరకు ఆయా పార్టీలకు చెందిన నేతలకు కండువాలు కప్ప సాదరంగా స్వాగతించారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

మరికల్ : సామాజికంగా, ఆర్థికంగా వెనక బడిన అణగారిన వర్గానికి చెందిన రజకులను ప్రభుత్వం ఎస్సీ జాబితాలో చేర్చాలని జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మరికల్‌లో నిర్వహించిన రజక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజకుల సమస్యలు పరిష్కరించి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్‌తో ఈనెల 7న హైదరాబాద్‌లో శ్రీలక్ష్మి నిర్వహిస్తున్న బహిరంగ సభకు రజక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ప్రభుత్వం రజకుల అభివృద్ధికి రూ.250 కోట్లు కేటయించిన వాటి మార్గదర్శకాలు ఇంకా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం రజకులకు మాడ్రన్ వాషింగ్ మిషన్‌లను అందజేసి రజకులకు ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు చాకలి బుచ్చన్న, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు మోహన్, కొండన్న, రాజు, తిమ్మన్న, చిన్నబాలు, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ జానంపేటగా నిలుస్తుంది

- సర్పంచ్ పీ చెన్నమ్మ

మూసాపేట: గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం తుది దశకు చేరుకుందని, మరికొంత మంది ముందుకు వచ్చి మరుగుదొడ్లు నిర్మించుకుంటే స్వచ్ఛ జానంపేటగా నిలుస్తుందని గ్రామ సర్పంచ్ పీ చెన్నమ్మ అన్నారు. మండలంలోని జానంపేట గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం పనులు పూర్తి చేసుకున్న వారికి శుక్రవారం సర్పంచ్, స్థానిక ఎంపీటీసీ నక్క శిరీష, గ్రామ ఉపసర్పంచ్ రంగయ్యశెట్టితో పాటు గ్రామస్తులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తేనే స్వచ్ఛ గ్రామంగా నిలుస్తుందని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎండీ నజీర్, గ్రామస్తులు ప్రతాప్‌రెడ్డి, అచ్చిత్‌రెడ్డి, రాజయ్య, సుధాకర్‌రెడ్డి, కృష్ణయ్య, మల్లయ్య, ఆంజనేయులు, చిన్నమ్మలతో పాటు తాళ్లగడ్డ, అచ్చాయిపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రహదారులకు మహర్దశ

మరికల్ : గ్రామల్లో ఉన్న అంతర్గత రహదారులకు తెలంగాణ ప్రభుత్వం అధిక నిధులు కేటాయించడంతో మహర్దశ ఏర్పడిందని మర్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, అప్పంపల్లి సర్పంచ్ కృష్ణారెడ్డిలు అన్నారు. శుక్రవారం అప్పంపల్లి గ్రామంలో 14వ ఆర్థిక సంఘం నిధులనుంచి రూ. 2 లక్షల వ్యయంతో సీసీ రహదారి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో గ్రామల్లో అంతర్గత రహదారులు అద్వానంగా ఉండేవని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రతి రహదారికి అధిక నిధులు కేటాయించి మహర్ధవ కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామనికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించిన పేట ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, దండు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆల



ప్రత్యేక పూజలు చేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ,ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని ఉపాధి హామీ రాష్ట్ర డైరెక్టర్ కోట్ల కిశోర్‌రెడ్డి స్వగృహంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమ ఇసుక ఫిల్టర్ ధ్వంసం

భూత్పూర్: ఫిల్టర్ల ద్వారా కల్తీ ఇసుకను తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం కెంద్యాల తిమ్మప్ప ఇసుక ఫిల్టర్‌ను జేసీబీతో ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా గ్రామంలో పెద్ద ఎత్తున ఇసుక ఫిల్టర్లు ఉన్నాయని, వీటన్నింటిని తొలగిస్తామని ఎస్ఐ అన్నారు. కృత్రిమ ఇసుకను తయారు చేసే వ్యక్తులపై కేసులు నమోదు చేసి, బైండోవర్ చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

పనులు వేగవంతంగా పూర్తిచేయాలి

నారాయణపేట రూరల్ : మండల పరిధిలోని శాసన్‌పల్లి, పేరపళ్ళ మీదితండాలలో మిషన్ భగీరథ పథకంలో 19లక్షల లీటర్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న సంపు నిర్మాణం పనులను సీఈ కృపాకర్ రెడ్డి, ఎస్ఈ చెన్నారెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల వివరాలను ఏజీఎం వెంకటేష్‌ను అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఆయనే వెంట ఈఈలు వెంకట్ రెడ్డి, డీఈ రాఘువేంద్ర ప్రసాద్, ఏఈలు రాము, అభిలాష్, ప్రాజెక్టు మేనేజర్‌లు భాషా, నాగార్జున రెడ్డి , సంపత్, నవీన్‌లు ఉన్నారు.

బడుగు వర్గాల కోసం టీ మాస్

నారాయణపేట రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల కోసం, వారి అభ్యున్నతి కోసం తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల వేదిక పని చేస్తున్నదని ఆ ఫోరం వేదిక జిల్లా చైర్మెన్ జలజం సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు సాగర్‌లు తెలిపారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను కొనసాగిస్తాం

- శాంతి భద్రతలకు సహకరించండి
- మహబూబ్‌నగర్ డీఎస్పీ భాస్కర్



సమావేశంలో మాట్లడుతున్న డీఎస్పీ భాస్కర్

మహబూబ్‌నగర్ క్రైం: ప్రజలకు ప్రశాంత వాతవారణం నెలకొల్పోందుకు ప్రజలకు పోలీసుల మధ్య ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను కొనసాగిస్తున్నామని మహబూబ్‌నగర్ డీఎస్పీ భాస్కర్ అన్నారు. శుక్రవారం వీరన్నపేట్‌లో పోలీసుల శాంతిభద్రతలపై వన్‌టౌన్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని వర్గాలు ఒక్కటేనని, ప్రజలంతా కలసిమెలసి ఉండాలన్నారు. పోలీసుల నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచుకొవాలన్నారు. ఎవరైన నిబంధనలు అతిక్రమించి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైన అనుమానస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందిచాలని అన్నారు. ట్రాఫిక్ నింబధనలు పాటించాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వాకుండా జాగ్రత్తలు తీసుకొవాలని తెలిపారు. అమ్మాయిలను వేధించవద్దని, ఈవ్‌టీజింగ్‌కు ఎవరైన పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. కానిస్టేబుల్ ఉద్యోగాలకు శిక్షణ పొంది ఉద్యోగాల కోసం సిద్ధం కావాలన్నారు. యువకులు మంచిగా చదువుకుని సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని డీఎస్పీ కోరారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

- రూ. 80వేల గుట్కాలు స్వాధీనం
- కేసు నమోదు

మహబూబ్‌నగర్, నమస్తేతెలంగాణ: జిల్లా కేంద్రంలో అక్రమంగా వాహనంలో తరలిస్తున్న రూ. 80వేలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లను వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబందించి వన్‌టౌన్ సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.. శుక్రవారం సాయంత్రం రాయిచూర్ నుంచి మహ్మద్ ఖాజా మొహినుద్దీన్ అనే వ్యక్తి జిల్లా కేంద్రానికి జీపులో అక్రమంగా గుట్కా ప్యాకెట్లను మూటలలో పెట్టి విక్రయించేందుకు వన్‌టౌన్ ప్రాంతంలోకి వస్తుండగా పోలీసులు తనీఖీ చేయగా గుట్కాప్యాకెట్లు ఉన్నాట్లు గుర్తించారు. వాహనాన్ని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించి, గుట్కాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



స్వాధీనం చేసుకున్న జీపులో ఉన్న గుట్కా ప్యాకెట్లు

శబరిమలై బయలు దేరిన అయ్యప్పలు

నారాయణపేట టౌన్ : అయ్యప్పమాలధారణ తీసుకున్న పట్టణానికి చెందిన 30 మంది అయ్యప్ప స్వాములు శుక్రవారం శబరిమలై యాత్రకు ప్రత్యేక తరలివెళ్లారు. అంతకు ముందుగా ఒడిని నింపుకొని ఆలయంలో ఇరుముడి నెత్తిన పెట్టుకొని పూజలను చేశారు. స్వాముల పాదాలకు కుటుంబ సభ్యులు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

- బంగారు తెలంగాణ సాధనకు పార్టీలకతీతంగా కలిసి రావాలి..
- రాష్ట్రానికి పట్టిన శని కాంగ్రెస్
- సంఘటితమై తుద ముట్టించాలి
- వచ్చే పదేళ్లు రాష్ట్రానికి సీఎం కేసీఆరే..
- అభివృద్ధికి సమష్టి కృషి చేద్దాం
- త్వరలో ఇంటింటికీ ప్రత్యేక ఫలాలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి
- టీఆర్ఎస్‌లోకి వెయ్యి మంది..

అభివృద్ధి నిరోధకులు కాంగ్రెసోళ్లు



మాట్లాడుతున్న మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల, నమస్తే తెలంగాణ/మిడ్జిల్ : రాష్ట్రానికి పట్టిన శని కాంగ్రెస్ పార్టీ అని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి డాక్టర్ సీ.లక్ష్మారెడ్డి అన్నారు. మిడ్జిల్ మండలంలో శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలను చూసి కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక రాజకీయం చేస్తూ అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను నమ్ముకున్న ప్రజల కోసం చిత్తశుద్ధితో పని చేస్తానని, వ్యక్తిగత విమర్శలకు ప్రజలే బద్ధి చెప్తారన్నారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్న కాంగ్రెస్, టీడీపీ పార్టీలు తెలంగాణ ప్రాంత అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాలను విద్య, ఉద్యోగ రంగాలను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. దీన్ని గుర్తించే సీఎం కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించినట్లు ఆయన పేర్కొన్నారు. 1969లో తొలిదశ ఉద్యమం జరిగినప్పుడు ఆంధ్రా నేతలకు తెలంగాణ నేతలు అమ్ముడుపోయారని, మలిదశ ఉద్యమ సమయంలోనే పదవులు అంటపెట్టుకుని మిన్నకుండి పోయారని విమర్శించారు. అంతకుముందు మండలంలోని రాణీపేట గ్రామం నుంచి మిడ్జిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల నాయకులతో కలసి మంత్రి లక్ష్మారెడ్డి బైక్‌పై వచ్చారు. మంత్రికి మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు.

సంఘటితమై తుదముట్టిద్దాం

రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతున్న కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలోనే భూస్థాపితం చేద్దామని మంత్రి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘటితమై ముందుకు సాగాలని, తమిళనాడు తరహాలోనే కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలపై కోర్టుల్లో కేసులు వేస్తూ, అభివృద్ధికి అడ్డుగోడగా మారిని ప్రతి పక్ష కాంగ్రెస్ నేతలను పల్లెలకు వస్తే తరిమికొట్టాలన్నారు.

ఇటీవలనే మిడ్జిల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ సభకు జనాదరణ లేక పోగా, పార్టీలో చేరికల విషయమై నేతలు చేసిన ఫోన్‌లకు ప్రజల నుంచి స్పందన కరువైందని ఎద్దేవ చేశారు. అయినప్పటికి కాంగ్రెస్ నేతలు సిగ్గులేకుండా విమర్శలు చేయడం చూస్తుంటే విడ్డూరంగా ఉందని తెలిపారు.

మరో పదేళ్లు సీఎం.. కేసీఆరే

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే టీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని మరో పదేళ్లు సీఎం కేసీఆర్ అధికారంలో ఉండడం ఖాయమని మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు.

మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, విద్యుత్ సరఫరా, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలతో పాటుగా ఊరూరా సీసీరోడ్ల నిర్మాణాలు, పల్లెపల్లెకు బీటీ రోడ్డు నిర్మాణం వంటి కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని తెలిపారు. దీంతో పాటు దళితులకు మూడెకరాల వ్యవసాయ భూమి, డబుల్‌బెడ్రూం నిర్మాణాలు ప్రత్యేక ఆకర్షణగా మిగిలాయన్నారు. భూముల ప్రక్షాళన, విద్యార్థులకు సన్నబియ్యంతో కూడిన భోజనం, ఆసరా పథకం అమలు వంటి కార్యక్రమాలకు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తుందని తెలిపారు.

బంగారు తెలంగాణకు బాటలు

రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఆంధ్రా పాలకుల కుట్రల ఫలితంగానే తెలంగాణ అభివృద్ధి కుంటుపడిందని, దీనిపై కాంగ్రెస్, టీడీపీ పార్టీల నేతలు కనువిప్పుచేసుకోవాలన్నారు. బంగారు తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఇందులో భాగంగానే కుట్ర రాజకీయాలకు చరమ గీతం పాడాలని అన్నారు. వ్యక్తి గత విమర్శలు, దూషణలు చేసుకోకుండానే అభివృద్ధి వైపు పయనించవలసిన అవసరం ఉందని తెలిపారు.

పల్లెల అభివృద్ధికి సమష్టి కృషి

బంగారు తెలంగాణ సాధనలో భాగంగానే ప్రతి పల్లెకు రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఊరూరా సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రథమ ప్రాధాన్యం కల్పించడం జరుగుతుందని మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. కురుమ యాదవులకు గొర్ల యూనిట్‌లు, ముదిరాజ్‌ల చేప పిల్లలు పంపిణీ చేశామన్నారు. గిరిజన తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించడం జరుగుతుందన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి



మిడ్జిల్‌కు ర్యాలీగా వెళుతున్న టీఆర్ఎస్ కార్యకర్తలు





మిడ్జిల్‌లో యాదవ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి

సాగు, తాగునీటి కోసం కార్యాచరణ

వెనుకబడిన పాలమూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి సీఎం కేసీఆర్ ఆహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పూర్తికి ప్రత్యేక కార్యాచరణ ద్వారానే మిడ్జిల్, కల్వకుర్తి మండలాల పరిధిలోని చెరువులు, కుంటలు కృష్ణాజలాలతో నింపామని గుర్తు చేశారు. త్వరలోనే ఇంటింటికీ తాగునీరు అందిస్తామన్నారు. పాలమూరు రంగా రెడ్డి ఎత్తిపోతల ద్వారా జడ్చర్ల నియోజకవర్గంలోని సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు.

ఆకట్టుకున్న సాయిచంద్ ఆట, పాట

మిడ్జిల్ సభలో ఏర్పాటు చేసిన సాయి చంద్ కళాబృందం పాటలు సభికులను విశేషంగా ఆకట్టుకుంది. సీఎం కేసీఆర్ చేపట్టిన పథకాలు పాట రూపంలో వినిపించగా, కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డిని ఉద్దేశించిన పాడిన పాటలతో పాటు ఆడిన మాటలు సైతం కార్యకర్తలను ఉత్తేజితులను చేసింది. అదే విధంగా అమర వీరుల త్యాగాల ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందని, సీఎం కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని, బంగారు తెలంగాణ భాగస్వాములు కావాలని పాడిన పాటలు సైతం కార్యకర్తలతో పాటు నాయకులను విశేషంగా ఆకట్టుకున్నారు. కార్యకమంలో రాష్ట్ర టీఆర్ఎస్ పార్టీ సహాయ కార్యదర్శి వాల్యానాయక్, జిల్లా అధ్యక్షుడు బాద్మి శివకుమార్, బాదేపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మార్వడగా రమేష్‌రెడ్డి, బాదేపల్లి, నవాబుపేట మార్కెట్ కమిటీ చైర్మన్లు మన్యం శోభాగోవర్ధన్‌రెడ్డి, ముత్యాల రవీంధర్ రెడ్డి, పార్టీల మండల అధ్యక్షుడు గిరినాయక్, నర్సింహులు, గోపాల్‌రెడ్డి, ఎంపీపీలు లక్ష్మిశంకర్ నాయక్, దీపా గోపాల్‌రెడ్డి, శ్రీనయ్య, జడ్పీటీసీలు పట్ల ప్రభాకర్‌రెడ్డి, మన్యం హైమావతి బాల్‌రెడ్డి, ఇందిరా, జయప్రద, జిల్లా నాయకులు నాగిరెడ్డి, మస్సియోద్దీన్, దానియోలు బరిగెల, దేవరాజ్, బుచ్చయ్య బరిగెల, నర్సింహారెడ్డి, శ్రీకాంత్, కోడ్గల్ యాదయ్య, ఆచారి, గంజీ శేఖర్, పాండు యాదవ్, శ్రీనువాసులు గుప్తా, సుదర్శన్, మామిడిమాడ భాస్కర్, బాద్మి రవిశంకర్, హాఫీజ్, శ్రీనివాస్‌రెడ్డి, కాట్రపల్లి లక్ష్మయ్య, సీతారాం, రమేష్, కొండల్, గాయకుడు సాయిచంద్, ఇంతియాజ్, శివకుమార్, శ్యాంసంద్‌రెడ్డి, పాండు, నరసింహులు, సురేందర్‌గౌడ్, చెన్న య్య, వెంకటేశ్, సుకుమార్, ఆంజనేయులు, శ్రీనివాసులు, నవీనాచారి, యాదయ్య, కృష్ణయ్య, నరసింహారెడ్డి, రఫీ, దేవరాజు, ఆచారి, మల్లేష్, శ్రీనివాసులు, వరణ్‌రాజు పాల్గొన్నారు.

భారీగా తరలివచ్చిన కార్యకర్తలు

మిడ్జిల్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ఉమ్మడి మిడ్జిల్ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సమావేశానికి మిడ్జిల్, ఊర్కొండ మండలాల నుంచి సుమారు 10 వేలు పైచిలుకు వచ్చారు. ఇటీవల జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ సభను తలదన్నేలా భారీగా తరలిరావడం కార్యకర్తల్లో నూతనోత్తేజాన్ని నింపింది. ఇందులో భాగంగానే అనేక మంది టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు అధికార టీఆర్ఎస్‌లో చేరడం పట్ల పార్టీ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

శివాజీ విగ్రహావిష్కరణ

బాదేపల్లి పట్టణంలోని శివాజీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వీరశివాజీ విగ్రహాన్ని మంత్రి లక్ష్మారెడ్డి శుక్రవారం ఉదయం ఆవిష్కరించారు. అంతకు ముందు జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షుడు నటరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభించారు. అనంతరం హనుమాన్ దేవాయలంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్, శివాజీ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి



శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి



అలరించిన సాయిచంద్ ఆటా, పాట

టీఆర్ఎస్‌లోకి వెయ్యి మంది..

మిడ్జిల్, ఊర్కొండ మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన దాదాపు వెయ్యి మంది టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు శుక్రవారం మధ్యాహ్నం జరిగిన టీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. మిడ్జిల్ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పద్మ, వాడ్యాల సర్పంచ్ యాదమ్మతోపాటు పలువురు కాంగ్రెస్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు చేరారు. వీరికి మంత్రి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రెండు, మూడు రోజులుగా టీఆర్ఎస్ గూటికి చేరేవారి సంఖ్య తారాస్థాయికి చేరింది.

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి


రైల్వేపట్టాల పై పడి ఉన్న రవి మృతదేహం

ఇందిరానగర్ వాసి రవిగా నిర్ధారణ

జడ్చర్ల రూరల్ : పట్టణంలోని సిగ్నల్‌గడ్డ సమీపంలో రైలు పట్టాల పై గుర్తుతెలియని వ్యక్తిమృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. రైల్వేహెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని రైల్వే బ్రిడ్జి సమీపంలో 93-3నుంచి94-4మైలురాళ్ల మధ్య లో ఉదయం గుర్తు తెలియని వ్యక్తి(32) మృత దేహం ఉన్నట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని పరిశీలించగా యువకుడు మృతి చెందినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయన్నారు. మృతుడి వయస్సు దాదాపుగా 35లోపు ఉంటుందని శరీరం మీద తెల్లటి,నల్లటి డబ్బాల చొక్కా, నల్లటి బనియన్ ఉన్నాయని ముఖం పూర్తిగా దెబ్బ తినడంతో ఎవ్వరనేది తెలియరాలేదన్నారు. సంఘటన స్థలంలో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకి తరలించినట్లు తెలిపారు.

మృతుడి గుర్తింపు..

ఉదయం స్థానిక రైల్వేబ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని మృతుడు సాయంత్రానికి ఎవరనేది తెలిసిందని కానిస్టేబుల్ కృష్ణయ్య తెలిపారు. జడ్చర్ల ఇందిరా కాలనీకి చెందిన రవి(30)గా కుటుంబసభ్యులు గుర్తించినట్లు తెలిపారు. ఉదయం జరిగిన ప్రమాదం గురించి తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు సాయంత్రం జిల్లా కేంద్రంలోని దవాఖాన మార్చురీలోని శవాన్ని పరిశీలించి తమ వాడేనని గుర్తించినట్లు తెలిపారు. కాగా రవి గురువారం సాయంత్రం ఇంట్లో నుంచి వచ్చాడని కానీ ఉదయం రైలు పట్టాల పై ఎలా మృతి చెందాడనే విషయాన్ని కుటుంబ సభ్యులు తెలుప లేకపోయారు. మృతుడు అన్న వెంకటేశ్ మాట్లాడుతూ తన తమ్ముడు జడ్చర్ల ఇందిరా నగర్‌లో రాళ్లు కొట్టేవాడని ఇతని భార్య లత, అమ్ములు(6)జాను(4) ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత


ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన దృశ్యం

మక్తల్ టౌన్ : మండలంలోని సంగంబండ వాగు నుంచి అక్రమంగా ఇసుకను సరఫరా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేయడం జరిగిందని ఎస్సై వెంకటేశ్వర్లు గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఎస్సై అందించిన వివరాల ప్రకారం సంగం బండ వాగు నుంచి మక్తల్ పట్టణానికి గురువారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మక్తల్ కు చెందిన నర్సింహా, మరో వ్యక్తికి చెందిన రెండు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశామని తెలిపారు. తదనంతరం విచారణ కోసం ట్రాక్టర్లను తహసీల్దార్ కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. అనుమతుల్లేకుండా ఇసుకను సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

విద్యా ప్రమాణాలు పెంచాలి

జడ్చర్ల రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెరగాలని ఎక్కడైతే ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారో అక్కడ విద్యాభ్యాసం మెరుగ్గా ఉందని పాఠశాలల రాష్ట్ర పరిశీలకులు కస్తూనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యాభ్యాసం, త్రీ ఆర్సీ, సీ సీ విధానం విద్యార్థుల బ్యాగుల బరువు గురించి పరిశీలించారు. జడ్చర్ల మండలంలోని బాదేపల్లి ప్రభుత్వ పాఠశాల బాలుర, మాచారం ప్రాథమిక పాఠశాలలలోని రికార్డులను, విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల బ్యాగులలో పుస్తకాల మోత 5కిలోలకు మించకూడదని దాదాపు ప్రభుత్వ పాఠశాలలు పాటిస్తున్నాయని కానీ ప్రైవేటు పాఠశాలల తీరు మార్చుకోవాలని అన్నారు. మాచారం గ్రామంలో రికార్డులు బాగున్నాయని కాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాత్రం అంత లేదని, విద్యార్థుల ప్రతిభ అంతంత మాత్రమేనని అన్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ అధికారి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మస్కట్‌లో అమిస్తాపూర్ వాసి మృతి


మహమూద్(ఫైల్)

భూత్పూర్: మండలంలోని అమిస్తాపూర్ గ్రామానికి చెందిన ఎండీ మహమూద్(30) ఓమన్ రాజధాని మస్కట్‌లో ప్రమాదవశాత్తు భవనం పై నుంచి జారిపడి శుక్రవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఇందుకు సంబంధించి గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బతుకు దెరువు కోసం 18నెలల క్రితం మహమూద్ మేస్త్రీ పని కోసం మస్కట్‌కు వెళ్లాడు అక్కడ పనిచేస్తూ ఉండేవాడు. గత బుధవారం పని చేస్తూ జారి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో దవాఖానలో చేర్చారు. చికిత్స పొందుతూ శుక్రవారం మరణించినట్లు తెలిపారు. మృతుడికి భార్య, రెండు సంవత్సరాల కుమారుడు రహమత్ ఉన్నారు. మహమూద్ మృత్యు వార్త తెలిసిన వెంటనే భార్యతో పాటు, తల్లి జాఫర్‌బీ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతదేహాన్ని ఇండియాకు తీసుకు రావడానికి వారం రోజులు పడుతుందని బంధువులు సమాచారం ఇచ్చారు. బతుకుదెరువు కోసం భార్య, పిల్లల్ని, తల్లిదండ్రులను, గ్రామాన్ని వదిలి విదేశాలకు వెళ్లి అక్కడ అనాధగా మృతి చెందాడని వాపోతున్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు శుభాకాంక్షల వెల్లువ

పాలమూరును అభివృద్ధి దిశగా తీసుకెళతానని వెల్లడి

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : ఇటీవల పాలమూరు మున్సిపాలిటీ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాంచందర్ నాయక్‌ను జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో తన చాంబర్‌లో టీఆర్‌ఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ పాలమూరు మున్సిపాల్టిని పూర్తిస్థాయిలో ఉన్నత స్థాయికి తీసుకుపోయేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు సారంగి లక్ష్మీకాంత్, శివకుమార్‌గౌడ్, పటేల్ వెంకటేష్, పురుషోత్తం పాల్గొన్నారు.


మున్సిపల్ కమిషనర్ రాంచందర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

నిరుద్యోగ దివ్యాంగుల కోచింగ్‌కు ఆర్థిక సహాయం


మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : జిల్లాలోని నిరుద్యోగ దివ్యాంగులకు వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి ఆయా కోచింగ్ సెంటర్లలో తీసుకుంటున్న కోచింగ్ సంబంధించి అవసరమైన ఫీజులను ప్రభుత్వం అందజేస్తుందని..అర్హులైన దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోవాలని స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి శంకరాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగులకు సంబంధించి వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకునేందుకు అభ్యర్థులకు అందజేసిన సదరం సర్టిఫికెట్ 40 శాతం వైకల్యంపైన కల్గి ఉన్న వారు మాత్రమే అర్హులని తెలిపారు. కుటుంబ సంవత్సరం ఆదాయం రూ. 2లక్షల లోపు ఉండి వయస్సు 18 నుంచి 54 సంవత్సరాలలోపు ఉండాలని, కోచింగ్ పొందుటకు డిగ్రీ లేదా సంబంధిత విద్యార్హత కల్గి ఉండాలని సూచించారు. అంధులు, బధిరులు, శారీరక దివ్యాంగులకు సమానంగా అవకాశం ఇవ్వనున్నట్లు తెలిపారు. కోచింగ్ కోసం ఆసక్తి ఉన్న వారు www.wdsc.telangana.gov.in, www.tvcc.telangana.gov.in నుంచి దరఖాస్తులు స్వీకరించి ఆ దరఖాస్తులను పూరించి జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ దగ్గర ఉన్న స్త్రీ, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. అకాడమిక్ విద్యార్హత మార్కులను ననుసరించి అత్యధిక మార్కులు పొందిన వారికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థికి 3 నెలల కోచింగ్ కోసం గరిష్టంగా రూ. 15వేలు సంబంధిత కోచింగ్ సెంటర్‌కు, శిక్షణ భృతి కింద 3 నెలలకు గాను రూ. 5వేలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కమిటీచే ఎంపికైన శిక్షణ సంస్థను మాత్రమే అభ్యర్థి ఎంపిక చేసుకోవాలని సూచించారు. గతంలో ఈ సంస్థ ద్వారా కోచింగ్ పొందిన వారు అనర్హులని, ఆసక్తిగల అర్హత గల నిరుద్యోగ దివ్యాంగులు తమ దరఖాస్తులను నిర్ణీత సర్టిఫికెట్లను ఈ నెల 20వతేదీలోపు అందజేయాలని సూచించారు.

ఘనంగా ధనుర్మాస పూజలు


దేవాలయ ఆవరణలో కోలాటం వేస్తున్న మహిళలు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : జిల్లా కేంద్రంలోని న్యూగంజ్ ఆవరణలోని లక్ష్మీనర్సింహ దేవాలయం ఆవరణలో శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ కొత్త చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉదయం ధనుర్మాసం పూజలు , సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పల్లకీ సేవ, కోలాటాలు, బొడ్డెమ్మలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. తోటవీర క్షత్రియ సమాజం గ్రూపునకు చెందిన రంగం రాములమ్మ ఆధ్వర్యంలో చౌడేశ్వరీ అమ్మవారి దేవాలయ కమిటీకి చెందిన మాధవి, సునీత, లలిత, మహేశ్వరి, వరలక్ష్మీ, లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయ కమిటీకి చెందిన పూజారులు శ్రీకాంతాచారి, గోవిందాచారి ,శ్రీనివాసచారి, మోహనాచారి, త్రిపాఠి లు పూజలు నిర్వహించారు. అంజమ్మ, కవిత, రాధ, రేణుక, సువర్ణ తో పాటు పెద్ద ఎత్తున మహిళలు, గుబ్బవిజయ్‌కుమార్, మ్యాడం మల్లేష్, భక్తులు పాల్గొన్నారు.

దాయపంతులపల్లి వాసికి పోలీస్ సేవా పతకం


గండు గోవర్ధన్

నవాబ్‌పేట: మండలంలోని దాయపంతుల పల్లి గ్రామానికి చెందిన ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ గండు గోవర్ధన్ పోలీస్ సేవా పతకానికి ఎంపికయ్యారు. గండు గోవర్ధన్ అంకిత భావంతో విధులు నిర్వహించినందుకు గాను పోలీస్ ఉన్నతాధికారులు ఈ పతకానికి ఎంపిక చేశారు. గండు గోవర్ధన్ 1990 సంవత్సరంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు. పోలీస్ శాఖలో చురుగ్గా పని చేస్తూ ఉత్తమ సేవలందించారు. 2012లో హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో వీఐపీల డాగ్‌స్క్వాడ్ విభాగంలో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. త్వరలోనే సేవాపతకాన్ని గోవర్ధన్ అందుకోనున్నారు. పోలీస్ ఉన్నతాధికారులు ఇటీవల విడుదల చేసిన సేవా పతకానికి గోవర్ధన్ ఎంపిక కావడం పట్ల మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నవాబ్‌పేట ఎంఈవోపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: నవాబ్‌పేట మండల ఎంఈవోపై సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ బీసీ ఉపాధ్యాయ సంఘం నేతలు రాములు, సుదర్శన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అనంతప్పను సస్పెండ్ చేశారని, వెంటనే విధుల్లోకి తీసువాలని వారు డిమాండ్ చేశారు.

షీటీంలపై అవగాహన సదస్సు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో షీటీమ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ సీఐ సీతయ్య కార్యక్రమానికి హాజరై విద్యార్థినులకు షీటీంకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఎదురయ్యే ఇబ్బందులకు షీటీంలకు తెలియజేయడంతోపాటు, జీవితంలో మసలుకొనే విధానాలను గురించి విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హుమేరా సయీద్, మంపల, రాజేశ్వరి, మెర్సీ వసంత, రాజేందర్‌జీ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

దంత వైద్య శిబిరం విజయవంతం

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో రవి హాస్పిటల్స్ రవికుమార్, డాక్టర్ అంబిక, డాక్టర్ అనిల్ కుమార్ తదితరులు విద్యార్థినిలకు శుక్రవారం నిర్వహించిన దంత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులకు దంత సంబంధ పరీక్షలు నిర్వహించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హుమేరా సయీద్, అధ్యాపకులు రజినీ, మెర్సీవసంత, రాజేందర్‌జీ, పుష్పలత, రాజేశ్వరి పాల్గొన్నారు.

సబ్సిడీ గొర్రెల పట్టివేత


పోలీసు స్టేషన్‌లో సబ్సిడీ గొర్రెలు

మద్దూరు: ప్రభుత్వం సబ్సిడీపై అందజేసిన గొర్రెలను కర్ణాటక రాష్ర్టానికి తరలిస్తుండగా పట్టుకున్న సంఘటన శుక్రవారం మద్దూరు మండలంలో చోటుచేసుకుంది. మండల పశువైద్యాధికారి రాఘవేందర్‌గౌడ్ కథనం మేరకు మండలంలోని భూనీడు గ్రామానికి చెందిన వెంకటప్ప, సాయిలు, బాలప్పలకు ప్రభుత్వం 75శాతం సబ్సిడీపై గొర్రెలను అందజేశారు. లబ్దిదారులు గొర్రెల చెవి పోగులను కత్తిరించి కర్ణాటక రాష్ట్రంలోని గుర్మిట్‌కల్‌కు రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ విషయమై విచారించగా అక్రమ రవాణా చేస్తున్న గొర్రెలు సబ్సిడీపై అందజేసిన గొర్రెలని తెలిపారు. గుర్తించి కేసు నమోదు చేశారు. ప్రభుత్వ అందించిన సబ్సిడీ పథకాలను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పశువైద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై ఆంజనేయులు పాల్గొన్నారు.

పునరావాస సమస్యలు.. పరిష్కరిస్తాం

- ప్రభుత్వ నిబంధనల మేరకే చర్యలు తీసుకుంటాం..
- సంగంబండ పనులకు సహకరించాలి
- పునరావాస కమిటీ సభ్యులతో కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- ప్రతి ఒక్కరికీ పరిహారం అందేలా చూస్తాం..
- ఎమ్మెల్యే చిట్టెం రామోహన్‌రెడ్డి



పునరావాస కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్ రోస్

మక్తల్, నమస్తేతెలంగాణ : స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో ముంపుకు గురైన సంగంబండ, పునరావాస గ్రామ సమస్యలన్నింటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిష్కరించి నిర్వాసితులకు న్యాయం చేస్తామని కలెక్టర్ రొనాల్డ్ రోస్ అన్నారు. శుక్రవారం మక్తల్ తహసీల్దార్ కార్యాలయంలో, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్‌రెడ్డితో కలిసి, పునరావాస కమిటీ సభ్యులు గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ రొనాల్డ్‌రోస్ మాట్లాడుతూ రిజర్వాయర్‌లో ముంపునకు గురైన సంగంబండ పునరావాస గ్రామ సమస్యలన్ని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. 2003 సంవత్సరంలో జరిగిన సర్వే ప్రకారంగా భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పరిహారం అందించే విధంగా చర్యలు చేపడతామని కలెక్టర్ పునప్రజలకు సూచించారు. గ్రామంలో 750 పునరావాస సభ్యులు ఉండగా, ఇంక 47 మందికి ప్లాట్లు కేటాయించలేదని, పునరావాస సభ్యులకు కూలీ డబ్బులు చెల్లించలేదని, 46 మంది పట్టా సర్టిఫికెట్లు అందించలేదని పునరావాస కమిటీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఎమ్మెల్యేలు స్పందిస్తూ ప్లాట్లు అందని సభ్యులందరికీ మక్తల్ కస్తూర్బా పాఠశాల వెనక భాగంలో ప్రభుత్వ భూమిలో ప్లాట్లు కేటాయిస్తామన్నారు. పునరావాస గ్రామంలో దేవాలయ నిర్మాణాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి ప్రస్తుతం ఎస్‌ఎస్‌ఆర్ ప్రకారంగా నిధులను కేటాయించి త్వరలోనే అందజేస్తామ న్నారు. ప్లాట్లు రాని వారికి అదే రోజు ప్లాట్ల స్థలాలను పరిశీలించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. 2003 సంవత్సలో జరిగిన ఎకానమిక్ సర్వేలో 28 మంది సభ్యుల పేర్లు లేనందున తిరిగి వాటిపై ఎంక్వైరీ చేయిస్తామన్నారు. పునరావాస గ్రామంలో ప్లాట్లు పొంది చనిపోయిన వారి వారసత్వంగా కుటుంబ సభ్యులు ఎవరికివ్వాలనే అంశంపై అఫ్‌డవిట్ రాసిస్తే వారికి కేటాయిస్తామన్నారు. పునరావాస కేంద్రంలో నూతనంగా ఇండ్లు నిర్మించుకునేందుకు ఇసుక కొరత ఉన్నందున ఇసుకు ఉచితంగా అందించాలని కోరారు. ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరు ట్రిప్పుకు రూ. 200 చాలన్ తీయాలని సూచించారు. పునరావాస కేంద్రంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 3000 ఇస్తుండగా, స్వచ్ఛ భారత్ మిషన్ కింద ప్రతి ఒక్కరికీ రూ.12000 అందించడం జరుగుతుందన్నారు.

పనులకు సహకరించాలి : ఎమ్మెల్యే చిట్టెం

రిజర్వాయర్ లెఫ్ట్ కెనాల్‌లో జరుగుతున్న పనులకు పునరావాస గ్రామ ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే చిట్టెం అన్నారు. శుక్రవారం పునరావాస గ్రామ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పునరావాస గ్రామంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకొని ప్రభుత్వం నుంచి పరిహారం అందిస్తామన్నారు. ప్లాట్లను 3,4 రోజుల్లో సభ్యులకు కేటాయించి పట్టాలను అందజేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో నారాయణపేట సబ్ కలెక్టర్, జిల్లా ఇన్‌చార్జి జేసీ కృష్ణాదిత్య, తహసీల్దార్ ఓంప్రకాష్, మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, పునరావాస కమిటీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, సర్పంచ్ శాంతి వీరప్ప, కమిటీ సభ్యులు గవినోళ్ల గోపాల్‌రెడ్డి, అనంతరెడ్డి, ఎంపీటీసీ రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రజిని



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి రజిని

మహబూబ్‌నగర్ క్రైం : పల్స్ పోలియో కార్యక్రమంప్పు విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్ని అందరూ బాధ్యతగా పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని డాక్టర్ రజిని అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్‌వైజర్ల శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జనవరి 28వ తేదీనుంచి మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమం వైద్య, ఆరోగ్య సిబ్బంది అందరూ కలసి విజయవంతం చేయాలన్నారు. అన్ని పీహెచ్‌సీల నుంచి మైక్రో యాక్షన్ ప్లాన్‌లను నివేదించాలని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. అన్ని పీహెచ్‌సీల సిబ్బందికి, ఆశలకు, శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వెలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాఘవేంద్ర పాటిల్ మాట్లాడుతూ మన దేశానికి పొరుగు దేశాలైన, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ వంటి దేశాలలో ఇంకా పోలియో కేసులు ఉన్నాయని, వలసదారుల వలన మన దేశంలోని పిల్లలకు పోలియో వచ్చే ప్రమాదమున్నందున పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 2014 సంవత్సరంలోనే భారత దేశానికి పోలియో రహిత దేశంగా సర్టిఫికెట్ లభించిందని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంతో పాటు పోలియో నిర్మూలనకు ప్రభుత్వం వారు, ఇన్‌టెన్సిఫైడ్ మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమాన్ని, ఎఫ్‌పీ సర్వేలెన్స్, ఎన్‌కిరావ్‌మెంట్ సర్వలెన్స్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని వివరించారు. పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన అన్ని రిపోర్టింగ్ ఫారాలను ఏవిధంగా వ్రాయలో వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డా. ధనుంజయ, పీఓడీటీటీ డాక్టర్ కృష్ణ, డెమో అధికారి వేణుగోపాల్‌రెడ్డి, యూనిసెఫ్ ప్రతినిధి మొయిన్, హెల్త్ ఎడ్యూకేటర్ రాజగోపాలా చారి పాల్గొన్నారు.

సృజనాత్మకతనే అభివృద్ధికి నాంది

- స్వయం ఉపాధిపై యువత దృష్టిని సారించాలి
- పీయూ రిజిస్ట్రార్ పాండురంగారెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : సృజనాత్మకతపైననే మన అభివృద్ధి ఆధారపడి ఉంటుందని పాలమూరు విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి అన్నారు. గత రెండు రోజులుగా ఎంవీఎస్ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవిష్కరణలు – వ్యవస్థాపకత – భారత దేశ సుస్థిర అభివృద్ధి పథం అనే అంశంపై జాతీయస్థాయి సదస్సు ముగింపు కార్యక్రమానికి శుక్రవారం ఆయన హాజరై ప్రసంగించారు. ఆయా యూనివర్సిటీల ప్రొఫెసర్లు, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు రూపొందించిన పరిశోధన పత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. సుస్థిర అభివృద్ధిని సాధించేందుకు వీలుగా విద్యార్థులు స్వయం కృషితో ఉపాధి అవకాశాలను ఏర్పరచుకునేందుకు వీలుగా ఎదగాలని సూచించారు. స్వయం ఉపాధిని ఏర్పరచుకొని తాము ఉపాధి పొందుతూ మరికొంత మందికి ఉపాధి అవకాశాలను కల్పించేందుకు వీలుగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగ పర్చుకొని పారిశ్రామిక వేత్తలుగా విద్యార్థులు రాణించాలన్నారు. జాతీయస్థాయి సదస్సులను నిర్వహించి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటున్న ఎంవీఎస్ కళాశాల అధ్యాపకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వాణిజ్య విభాగం అధ్యక్షులు, సదస్సు కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులు, వాలంటీర్ల సహాయ సహకారాలతో నిర్వహించిన ఈ సదస్సుకు దేశంలోని వివిధ యూనివర్సిటీలు, కళాశాలలకు చెందిన అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు హాజరకావడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపన కోసం తీసుకుంటున్న చర్యలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయన్నారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌ఆర్ సంస్థ అధినేత అనంతరెడ్డి, గ్రామీణాభివృద్ధి సంస్థ సభ్యులు చంద్రమౌళి, అధ్యాపకులు సురేష్, శంకర్, అనితారాణి, వైష్ణవి, సుజాత్ అలీ, నాగరాజాచారి, ఆరిఫ్, షాజహాన్, వెంకట్‌రెడ్డి, రంగారెడ్డి, గణేష్, రవీందర్ రావు, సత్యనారాయణగౌడ్, హరినాథ్, డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



పరిశోధన పత్రాలను ఆవిష్కరించిన దృశ్యం